
అనుదినం... జనస్వరం
www.navatelangana.com
# నవతెలంగాణ
శనివారం 16-9-2023
సమగ్ర తెలుగు దినపత్రిక
సంపుటి : 9 సంచిక : 209
Published from Karimnagar, Rangareddy, Hyderabad, Khammam
12 పేజీలు వెల : 6.50






# ప్రజలకు ఉజ్వల భవిష్యత్తు అందించేందుకు వారి దశను మార్చేందుకు

# ప్రపంచపు అతి భారీ మోటార్లుతో, దానిని మించిన వజ్రసంకల్పంతో సాధ్యపడిన

# పాలమూరు-రంగారెడ్డి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్



భారతదేశంలో త్రాగునీరు, సాగునీరు కోసం దశాబ్దాలుగా పరితపిస్తున్న ప్రాంతాల్లో మరో మార్గంలేక ప్రజలు నిరంతరం ఇతర ప్రాంతాలకు వలసపోయేవారు. **తెలంగాణ ఆవిర్భావంతో పరిస్థితులు పూర్తిగా మారిపోయినవి.**

గౌరవనీయ తెలంగాణ ముఖ్యమంత్రి, **శ్రీ కె. చంద్రశేఖర్ రావు** గారి అపూర్వ నాయకత్వాన భీమ, కల్వకుర్తి, కోయిల్సాగర్ లాంటి అనేక సాగునీటి ప్రాజెక్ట్‌లు ప్రారంభించబడినవి. క్రమేణా ప్రజల వలసలు ఆగినవి.


ఈ సమయంలో తెలంగాణ యవనికపై ఒక అద్భుత ఘట్టానికి తెరతీయబడింది. తరతరాలుగా నిరాదరణకు గురై, తడారిన గొంతులతో, నెర్రులిచ్చిన భూములతో కళావిహీనంగా మారిన ప్రాంతాల్లో **శ్రీశైలం నుండి కృష్ణా జలాలను ఎత్తిపోసి,** జలసిరి అందించేందుకు, తెలంగాణ ప్రజల భవిష్యత్తును సమూలంగా మార్చేసేందుకు 50,000 కోట్ల రూపాయల వ్యయంతో ప్రతిష్ఠాత్మకమైన **పాలమూరు-రంగారెడ్డి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్** ఆవిష్కరించబడింది.

**మొదటి దశ**

70 మండలాల్లోని 1226 గ్రామాలకు తాగునీటి సౌకర్యం

**రెండవ దశ**

6 జిల్లాల్లోని 19 నియోజకవర్గాలలో 12.30 లక్షల ఎకరాలకు సాగునీరు



## ప్రాజెక్ట్ విశిష్టతలు

- 5 లిఫ్ట్ దశలు
- 6 రిజర్వాయర్లు
- 672 మీటర్ల ఎత్తుగల లిఫ్ట్
- 61.57 కి.మీ. పొడవు సొరంగం
- 915.47 కి.మీ. ప్రాథమిక కాలువ
- ఒక్కొక్కటి 145 మెగావాట్ల సామర్థ్యం కలిగిన 31 బాహుబలి పంపులు మరియు ఒక్కొక్కటి 75 మెగావాట్ల సామర్థ్యం కలిగిన 3 పంపులు

## జల వనరులు

- రోజుకు 1.5 TMC నీరు లిఫ్ట్ చేయబడుతుంది
- 67.52 TMC నిలవ సామర్థ్యాన్ని కలిగివుంది
- పరిశ్రమల వినియోగానికి 0.33 టీఎంసీలు

## లబ్ధిపొందే ప్రాంతాలు

- 1226 గ్రామాలు తాగునీరు పొందుతాయి
- 12.30 లక్షల ఎకరాలకు సాగునీరు
- నాగర్ కర్నూలు, మహబూబ్‌నగర్, నారాయణ్‌పేట్, రంగారెడ్డి, వికారాబాద్ మరియు నల్గొండ జిల్లాలకు సాగునీరు అందుతుంది.
- తాగునీరు: జంట నగరాలకు కలిపి 7.15 టీఎంసీలు




# ఈ సంబరానికి కేంద్ర బిందువు నీరే ఈ మహోత్సవం జరిగేది నేడే

**నీటి పారుదల మరియు ఆయకట్టు అభివృద్ధి శాఖ**
తెలంగాణ ప్రభుత్వం.

అనుదినం... జనస్వరం

www.navatelangana.com

# నవతెలంగాణ

శనివారం 16-9-2023

సమగ్ర తెలుగు దినపత్రిక

సంపుటి : 9 | సంచిక : 209 | Published from Karimnagar, Rangareddy, Hyderabad, Khammam | 12 పేజీలు | వెల : 6.50

## మణిపూర్ హింసాకాండలో 175 మంది మృతి : పోలీసుల నివేదిక

### మార్చురీలో 96 మృతదేహాలు



ఇంఫాల్ : మణిపూర్ హింసాకాండలో ఇప్పటివరకూ 175 మంది మరణించగా, 1,108 మంది గాయపడినట్టు పోలీసులు తెలిపారు. సుమారు 33 మంది అదృశ్యమైనట్టు పేర్కొన్నారు. రాష్ట్రంలో హింసాత్మక ఘటనలపై కొన్ని కీలక గణాంకాలను పోలీసులు విడుదల చేశారు. 175 ...11లో

## వైద్యరంగంలో దేశానికే ఆదర్శం

9 మెడికల్ కాలేజీలను ప్రారంభించిన సీఎం

### ఏటా 10 వేల మంది వైద్యుల తయారీ : సీఎం కేసీఆర్



**ప్రజారోగ్యాన్ని పరిరక్షిస్తూ వైద్యాన్ని పేదలకు అతి చేరువలోకి తెస్తూ, తెలంగాణ రాష్ట్రం ప్రతి యేటా పదివేల మంది వైద్యులను తయారుచేసే స్థాయికి చేరుకుని భారత దేశ వైద్య రంగ చరిత్రలోనే విప్లవాన్ని సృష్టిస్తున్నదనీ, దేశానికే ఆదర్శంగా రాష్ట్ర వైద్యరంగం పురోగమించడం తెలంగాణకు గర్వ కారణమని ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావు తెలిపారు.**

**నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్**

సీఎం కేసీఆర్ చేతుల మీదుగా తొమ్మిది మెడికల్ కాలేజీలు ప్రగతి భవన్ నుంచి వర్చువల్ పద్ధతిలో శుక్రవారం ప్రారంభించారు. కరీంనగర్, కామారెడ్డి, ఖమ్మం, జయశంకర్ భూపాలపల్లి, కుమరంభీం ఆసిఫాబాద్, నిర్మల్, రాజన్న సిరిసిల్ల, వికారాబాద్, జనగాం జిల్లాల్లో ఈ తొమ్మిది మెడికల్ కాలేజీలు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా సీఎం కేసీఆర్ మాట్లాడుతూ గతంలో ఐదు కాలేజీలుంటే.. ఇప్పుడు 26 మెడికల్ కాలేజీలకు చేరుకున్నామని తెలిపారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా మొత్తం 34 ప్రభుత్వ మెడికల్ కాలేజీలు ఉండేటట్టుగా రాష్ట్ర క్యాబినెట్ ఆమోదించిందని గుర్తు చేశారు.

2014లో 2,850 ఎంబీబీఎస్ సీట్లుండగా నేడు అది 8,515 సీట్లకు పెరిగాయని తెలిపారు. నీట్‌కు పోను 85 శాతం సీట్లు తెలంగాణ బిడ్డలకు దక్కాలని విడుదల చేసిన జీవోపై వివాదం చెలరేగినా మంత్రి, వైద్యశాఖ సిబ్బంది పటిష్టమైన న్యాయపోరాటం చేసి హైకోర్టులో కూడా విజయం సాధించటాన్ని అభినందించారు. మనిషి ఆరోగ్యంగా ఉండాలంటే, రోగ నిరోధక శక్తి కలిగి వుండాలంటే తెల్ల కణాలు రక్తంలో ఏ విధంగా పనిచేస్తాయో , తెలంగాణ ఉత్పత్తి చేసే తెల్లకోటు డాక్టర్లు రాష్ట్రానికే కాకుండా దేశ ఆరోగ్య వ్యవస్థకు కూడా అదే పద్ధతిలో పని చేస్తారని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.తెలంగాణను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసుకుంటున్నామని ఆయన తెలిపారు. కరోనా లాంటి వైరస్‌లు భవిష్యత్తులో వస్తే ఎక్కడైతే వైద్యారోగ్య వ్యవస్థ పకడ్బందీగా, పటిష్టంగా ఉంటుందో అక్కడ తక్కువ ప్రాణ నష్టం ఉంటుందనీ, ఎక్కడైతే ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తాయో ...11లో

## పార్లమెంటులో మహిళా, బీసీ బిల్లులు పెట్టాలి

- మోడీకి కేసీఆర్ లేఖ
- బీఆర్ఎస్ పార్లమెంటరీపార్టీ సమావేశంలో నిర్ణయం

**నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో**

చట్ట సభల్లో 33 శాతం బీసీ రిజర్వేషన్ బిల్లు, 33 శాతం మహిళా రిజర్వేషన్ బిల్లుల్ని పార్లమెంటు ప్రత్యేక సమావేశాల్లో ప్రవేశపెట్టాలని బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ సమావేశం డిమాండ్ చేసింది. దీనిపై ప్రధాని నరేంద్రమోడీకి సీఎం కే చంద్రశేఖరరావు లేఖ రాయాలని నిర్ణయించారు. శుక్రవారం ప్రగతిభవన్‌లో బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ సంయుక్త సమావేశం ఆపార్టీ అధ్యక్షులు, ముఖ్యమంత్రి కేసీఆర్ అధ్యక్షతన జరిగింది. పై అంశాలపై సమావేశంలో ఏకగ్రీవ ...11లో



## వీరతెలంగాణ సాయుధ పోరాటం అజరామరం

### చరిత్రను వక్రీకరిస్తున్న బీజేపీ

- సీట్లు, పొత్తుల కోసం కమ్యూనిస్టు పార్టీ పనిచేయదు
- బీజేపీ వ్యతిరేక శక్తులతో కలిసి నడుస్తాం : సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం

**నవ తెలంగాణ-సిద్దిపేట అర్బన్**

తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం చారిత్రాత్మకం. అది ప్రజాపోరాటాలకు నిరంతర స్ఫూర్తి. ఈ దేశ భవిష్యత్తుకు మార్గదర్శి. అలాంటి పోరాటాన్ని బీజేపీ వక్రీకరిస్తున్నదని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం అన్నారు. జిల్లా కేంద్రమైన సిద్దిపేట పట్టణంలోని శివమ్స్ గార్డెన్‌లో శుక్రవారం నిర్వహించిన వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట అమరవీరుల సంస్మరణ సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. సెప్టెంబర్ 10 నుంచి 17 వరకు తెలంగాణ అమరవీరుల సంస్మరణ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్టు తెలిపారు. తెలంగాణలో రైతాంగ సాయుధ పోరాటంలో మొట్టమొదటి అమరుడు దొడ్డి కొమరయ్య అని తెలిపారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటాన్ని పీడిత ప్రజల పోరాటాలను హిందు ముస్లిమ్‌ల మధ్య పోరాటంగా బీజేపీ నాయకులు చెప్పడం సిగ్గుచేటన్నారు. ముస్లిం మైనార్టీలను అణగదొక్కడమే బీజేపీ లక్ష్యంగా పెట్టుకుందన్నారు. మునుగోడు ఎన్నికల్లో బీజేపీని ఓడగొట్టడం కోసమే బీఆర్ఎస్‌తో పొత్తు పెట్టుకున్నామని, కమ్యూనిస్టులతోనే అక్కడ బీజేపీ ఓడిపోయిందని తెలిపారు. తెలంగాణలో బీజేపీని అడ్డుకోవడమే సీపీఐ(ఎం) లక్ష్యమన్నారు. సీట్ల కోసం, పొత్తుల కోసం కమ్యూనిస్టు పార్టీ వెంపర్లాడదని, ప్రజల కోసమే పనిచేస్తుందన్నారు. బీజేపీ, బీఆర్ఎస్ ఒక్కటే అన్న ప్రచారంతో బీఆర్ఎస్‌కు మైనార్టీ వర్గాలు దూరమయ్యే పరిస్థితి ఉంటుందని, ముస్లింల ఓట్లు పడకపోతే బీఆర్ఎస్ పార్టీ ఓడిపోతుందన్నారు. కవితకు మళ్లీ ఈడీ నోటీసులు ...11లో

## నేడు సీడబ్ల్యూసీ సమావేశం

### 18 ఏండ్ల తర్వాత హైదరాబాద్‌లో...



సీడబ్ల్యూసీ ఏర్పాట్లను సమీక్షిస్తున్న కెసి వేణుగోపాల్, రేవంత్‌రెడ్డి తదితరులు

- ప్రధాని అభ్యర్థిగా రాహూల్‌గాంధీ
- ఇండియా కూటమికి ప్రతిపాదన?
- ఐదు రాష్ట్రాల ఎన్నికలు, జమిలి, పార్టీ బలోపేతంపై చర్చ
- విజయభేరి సభలో ఆరు హామీలు విడుదల

**నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్**

కాంగ్రెస్ పార్టీ అత్యున్నత కమిటీ (సీడబ్ల్యుసీ) సమావేశానికి టీపీసీసీ సర్వం సిద్ధంచేసింది.18 ఏండ్ల తర్వాత హైదరాబాద్‌లో జరుగుతున్న కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశానికి భారీ ఏర్పాట్లుచేసింది. 2005లో రాష్ట్రంలో ఏఐసీసీ ప్లీనరీ, సీడబ్ల్యూసీ సమావేశం జరిగింది. అంతకు ముందు 1995లో తిరుపతిలో సీడబ్ల్యూసీ నిర్వహించారు. ఆ తర్వాత ఇన్నేండ్లకు హైదరాబాద్‌లో సమావేశం నిర్వహిస్తున్నది. శుక్ర, శనివారం రెండు రోజులపాటు హైదరాబాద్‌లోని తాజ్ కృష్ణ హోటల్ సీడబ్ల్యూసీ సమావేశానికి వేదిక కానుంది. దేశం నలుమూలల నుంచి 90 మంది ప్రతినిధులు హాజరుకానున్నారు. విస్తృత సమావేశానికి పీసీసీ అధ్యక్షులు, సీఎల్పీ నేతలు, ఐదు రాష్ట్రాల ముఖ్యమంత్రులు హాజరవుతున్నారు. త్వరలో ఎన్నికలు జరిగే తెలంగాణ, రాజస్థాన్, మిజోరాం, ఛత్తీస్‌గఢ్, మధ్యప్రదేశ్ రాష్ట్రాల్లో అనుసరించాల్సిన వ్యూహం, ఇండియా కూటమి బలోపేతం, పెరుగుతున్న మతోన్మాదం, జమిలి ఎన్నికలతోపాటు కాంగ్రెస్ పార్టీ సంస్థాగత అంశాలపై చర్చించి తగిన నిర్ణయాలు తీసుకోనున్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రధాని అభ్యర్థిగా రాహుల్‌గాంధీ పేరుపై ప్రాథమికంగా చర్చించే అవకాశం ఉన్నట్టు తెలిసింది. సీడబ్ల్యూసీ సమావేశంలో ఆ తీర్మానాన్ని చేసి ఇండియా కూటమి సమావేశంలో ప్రతిపాదించనున్నట్టు తెలిసింది. కాగా ఇప్పటికే రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావాలనే ధృడ సంకల్పంతో ఉన్న కాంగ్రెస్ హై కమాండ్.. తెలంగాణపై స్పెషల్ ఫోకస్ పెట్టింది. అందుకు అనుగుణంగా సీడబ్ల్యూసీలో కీలక నిర్ణయాలు చేసే అవకాశంఉంది. అగ్ర నాయకత్వం రెండు రోజుల పాటు హైదరాబాద్‌లోనే ...11లో

## అభిప్రాయాలు చెప్పడమే నేరమా?

### జర్నలిస్టులపై కేసు ఎలా పెడతారు?

- ఎఫ్ఐఆర్‌ను ఎందుకు కొట్టివేయకూడదు?
- ఎడిటర్స్ గిల్డ్ కేసులో చీఫ్ జస్టిస్ కీలక వ్యాఖ్యలు




**న్యూఢిల్లీ :** మణిపూర్‌లో హింసకు సంబంధించి పక్షపాతంగా మీడియా కవరేజి జరిగిందన్న అంశంపై ఎడిటర్స్ గిల్డ్ ఆఫ్ ఇండియా (ఇజిఐ) ఇచ్చిన నివేదిక తప్పు కావచ్చు లేదా నిజం కావచ్చు, కానీ తన అభిప్రాయాలను చెప్పడం భావ ప్రకటనా స్వేచ్ఛ కదా! అని సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి డి.వై.చంద్రచూడ్ వ్యాఖ్యానించారు. నలుగురు జర్నలిస్టులపై మణిపూర్ పోలీసులు దాఖలు చేసిన కేసులో వారిపై బలవంతంపు చర్యలు తీసుకోకుండా సుప్రీం కోర్టు రెండు వారాల పాటు రక్షణ కల్పించింది. ఎడిటర్స్ గిల్డ్ ఆఫ్ ఇండియాకు చెందిన జర్నలిస్టులు నేరానికి పాల్పడ్డారంటూ ఎఫ్ఐఆర్‌లో పేర్కొన్నారని, కానీ అందులో తనకు నేరమనేది కనిపించడం లేదని చీఫ్ జస్టిస్ వ్యాఖ్యానించారు. అసలు ఆ జర్నలిస్టులు చేసిన నేరమేమిటని ఆయన ప్రశ్నించారు. తమ అభిప్రాయాలను చెప్పడాన్నే నేరంగా ఎలా పరిగణిస్తారు? అని ఫిర్యాదుదారులను ప్రశ్నించారు. తొలుత ఎఫ్ఐఆర్‌లను ఢిల్లీకి మార్చాలని సూచించిన కోర్టు, ఆ ...10లో

## విద్యార్థులకు 'దసరా కానుక'

### అక్టోబర్ 24 నుంచి 'ముఖ్యమంత్రి అల్పాహార పథకం'

- సర్కారు బడుల్లో 1 నుంచి 10వ తరగతి పిల్లలకు అమలు
- మరో చారిత్రక నిర్ణయం : సీఎం కేసీఆర్
- ముఖ్యమంత్రికి సబిత కృతజ్ఞతలు



**నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్**

రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు ప్రభుత్వ దసరా కానుక ప్రకటించింది. సంక్షేమంలో దేశానికే ఆదర్శంగా నిలిచిన సీఎం కేసీఆర్ సర్కారు మరో వినూత్న పథకానికి శ్రీకారం చుట్టింది. రాష్ట్రంలో విద్యావ్యవస్థను బలోపేతం చేస్తూ, విద్యార్థుల సంక్షేమానికి పాటుపడుతున్న ముఖ్యమంత్రి కె చంద్రశేఖర్ రావు విద్యార్థుల సంక్షేమం దిశగా మరో చారిత్రక నిర్ణయం తీసుకున్నది. దసరా కానుకగా వచ్చేనెల 24 నుంచి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ ప్రాథమిక, ఉన్నత పాఠశాలల్లో ఒకటి నుంచి పదో తరగతి వరకు చదువుతున్న విద్యార్థినీ, విద్యార్థులకు "ముఖ్యమంత్రి అల్పాహార పథకం" అందించాలని సీఎం కేసీఆర్ నిర్ణయించారు. తద్వారా విద్యార్థులకు చక్కని బోధనతోపాటు మంచి పోషకాహారం అందించే దిశగా ప్రభుత్వం ఈ పథకాన్ని అమలు చేయనుంది. నిరుపేద కుటుంబాలకు చెందిన విద్యార్థులకు పౌష్టికాహారం అందించడంతోపాటు వారికి చదువు పట్ల ఏకాగ్రతను పెంచే దిశగా చర్యలు చేపట్టింది. ఉదయాన్నే వ్యవసాయ పనులు, కూలీపనులు చేసుకోవడానికి వెళ్లే విద్యార్థుల తల్లిదండ్రులు పడే ఇబ్బందులను అర్థం చేసుకున్న సీఎం కేసీఆర్ మానవీయ ఆలోచనకు అద్దంపట్టే దిశగా ఈ అల్పాహారం పథకాన్ని ...10లో



## శరవేగంగా పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పనులు

### ఇంజినీరింగ్ అద్భుతంగా పేర్కొంటున్న నిపుణులు

- ఆసియాలోనే అతిపెద్ద పంపుహౌజ్
- కాళేశ్వరాన్ని మించిన బాహుబలి మోటర్లు
- వెట్‌రన్‌కు నేడు శ్రీకారం
- 80 శాతం ప్రాజెక్టు పూర్తి : ఉన్నతాధికారులు

**నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి-హైదరాబాద్**

పాలమూరు-రంగారెడ్డి సాగునీటి ఎత్తిపోతల ప్రాజెక్టు పనులు శరవేగంగా సాగుతున్నాయి. మూడు జిల్లాల సాగు, తాగునీటి అవసరాలను తీర్చనున్న ఈ ప్రాజెక్టు పనులు, దాదాపు 89 శాతం పూర్తయ్యాయని సాగునీటి శాఖ ఉన్నతాధికారులు చెబుతున్నారు. ఇది ఓ ఇంజినీరింగ్ అద్భుతం అని కూడా పేర్కొంటున్నారు. శ్రీశైలం బ్యాక్‌వాటర్స్ నుంచి రోజుకు రెండు టీఎంసీల నీటిని ఎత్తిపోసేందుకు పాలమూరు-రంగారెడ్డికి రాష్ట్ర ప్రభుత్వం రూపకల్పన చేసింది. తద్వారా ...10లో

## మా సమస్యలు పరిష్కరించండి

- రాష్ట్రవ్యాప్తంగా ఆర్టీసీ కార్మికుల ఆందోళనలు
- నల్లబ్యాడ్జీలు ధరించి నిరసనలు




**నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో**

టీఎస్ఆర్టీసీని ప్రభుత్వంలో విలీన ప్రక్రియ పూర్తికాకముందే కార్మికుల వేతన ఒప్పందాలు, డిఏ బకాయిలు, బాండ్ డబ్బులపై స్పష్టత ఇవ్వాలని ఆర్టీసీ కార్మికులు డిమాండ్ చేశారు. టీఎస్ఆర్టీసీ కార్మిక సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో శుక్రవారం రాష్ట్రవ్యాప్తంగా అన్ని డిపోలు, యూనిట్ల వద్ద కార్మికులు డిమాండ్లతో కూడిన నల్లబ్యాడ్జీలు ధరించి నిరసనలు తెలిపారు. ఈ ఆందోళనల్లో పాల్గొన్న కార్మికులకు జేఏసీ ఛైర్మెన్ కే రాజిరెడ్డి, కన్వీనర్ వీఎస్ రావు, కో కన్వీనర్ యాదయ్య ఉద్యమాభివందనాలు తెలిపారు. ప్రభుత్వంలో ఆర్టీసీ విలీనానికి గవర్నర్ ఆమోదం తెలపడాన్ని స్వాగతిస్తున్నామనీ, అయితే దానికంటేముందు పరిష్కారం కావల్సిన సమస్యలు అనేకం ఉన్నాయని ఈ సందర్భంగా వారు వేర్వేరుగా విడుదల చేసిన ప్రకటనల్లో ప్రస్తావించారు. 2017, 2021 వేతన ఒప్పందాలు వెంటనే ప్రకటించాలనీ, 2013 వేతన ఒప్పందం బకాయిలుకు ఇచ్చిన బాండ్స్ డబ్బులు ఇవ్వాలనీ, సీసీఎస్‌కు యాజమాన్యం చెల్లించాల్సిన రూ.1,078 కోట్లు చెల్లించాలనీ, 2023 జులై డిఏ వెంటనే ప్రకటించి, 170 నెలల బకాయిలు కూడా చెల్లించాలని కోరారు. పీఎఫ్, ఎస్ఆర్‌బీఎస్, ఎస్‌బీటీ ట్రస్టుల బకాయి సొమ్ములు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ సమస్యలు పరిష్కరించకుండా విలీన ప్రక్రియ పూర్తయితే ఆర్టీసీ కార్మికులు ఆర్థికంగా చాలా నష్టపోతారని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ డిమాండ్లపై ప్రభుత్వం వెంటనే స్పందించక పోతే "చలో ఇందిరా పార్క్" ఆందోళన నిర్వహిస్తామనీ, కార్మికులు దాన్ని కూడా జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్రవ్యాప్తంగా జరిగిన ఆందోళనల్లో ఖమ్మం రీజియన్‌లో పాటి అప్పారావు (ఈయూ), సుధాకర్ (ఎస్‌డబ్ల్యూఎఫ్), ప్రధాన కార్యాలయం వద్ద గంగాధర్, సోమన్న, వరంగల్‌లో రాంచందర్, ...11లో

## సైద్ధాంతికవేత్త కామ్రేడ్ కన్నయ్య బెనర్జీ కన్నుమూత

### సీపీఐ(ఎం) పొలిట్‌బ్యూరో సంతాపం • సీఐటీయూ, ఏఐకేఎస్‌ల నివాళి



**న్యూఢిల్లీ :** స్వాతంత్ర్య ఉద్యమ నేత, ప్రముఖ కార్మిక సంఘ నేత, సైద్ధాతికవేత్త, సీపీఐ(ఎం) మాజీ కేంద్ర కమిటీ సభ్యులైన కామ్రేడ్ కన్నయ్య లాల్ బెనర్జీ శుక్రవారం తెల్లవారు జామున కోల్‌కతాలోని తన నివాసంలో కన్నుమూశారు. ఆయన వయస్స 97సంవత్సరాలు. గత కొద్ది కాలంగా వృద్ధాప్య సంబంధిత అనారోగ్యాలకు ఆయన చికిత్స తీసుకుంటున్నారు. విద్యార్థుల పరిశోధన నిమిత్తం ఆయన శరీరాన్ని మెడికల్ కాలేజీకి అందచేశారు.

తూర్పు పాకిస్తాన్‌లోని ఢాకాలో రాణి మండల్‌లోని బిక్రమ్‌పూర్‌లో 1926 అక్టోబరు 10న ఆయన జన్మించారు. అందరూ ఆయన్ని కన్నయ్య దా అని ఆప్యాయంగా పిలుచుకునేవారు. 1939లో ఢాకాలో సుభాష్ చంద్రబోస్ ప్రసంగించిన సమావేశానికి హాజరైన విషయాన్ని ఆయన గుర్తు చేసుకునేవారు. ప్రజా ఉద్యమాల్లో ఆయన చాలా చురుకుగా పాల్గొనేవారు. రాజకీయ కార్యకలాపాల్లో క్రియాశీలంగా పాల్గొంటున్నందుకు ఆయనను ఇంటి నుండి వెళ్ళగొట్టారు. అలాగే కూచ్‌బీహార్‌లోని కాలేజీ నుండి కూడా ఇలాగే బహిష్కరించారు. అయితే ప్రజల నుండి వచ్చిన ఒత్తిడితో తర్వాత ఆయన్ని మళ్లీ కళాశాలలోకి తీసుకున్నారు. దేశ విభజన తర్వాత భారత్‌కు ఆయన కుటుంబం వచ్చేసింది.

**పొలిట్‌బ్యూరో సంతాపం**

విద్యార్థిగా ఉన్నపుడే స్వాతంత్ర్య ఉద్యమంలో చేరిన కన్నయ్య ఆ తర్వాత కమ్యూనిస్టు పార్టీలో చేరారు. రైల్వే ఉద్యోగిగా చేసిన ఆయన తన జీవితాంతం రైల్వేలో కార్మిక ఉద్యమం అభివృద్ధికి కృషి చేశారు. సిఐటియు ...10లో

## గ్రామాధ్యక్షురాలిగా గెలిచి రెండేండ్లు

### జరగని ప్రమాణస్వీకారం : దళితురాలికి బాసటగా సీపీఐ(ఎం), వీసీకే, టీఎన్‌యూఈఎఫ్

**చెన్నై :** తమిళనాడులో ఎన్నికల్లో గెలిచిన ఒక దళిత మహిళ వివక్షను ఎదుర్కొంటున్నది. ఎన్నికల్లో గెలిచి రెండేండ్లు గడుస్తున్నప్పటికీ.. ఇప్పటికీ ఆమె ప్రమాణస్వీకారానికి నోచుకోక అన్యాయానికి గురవుతున్నది. 2021 అక్టోబర్‌లో తిరుపత్తూరు జిల్లాలోని నాయకనేరి పంచాయతీ అధ్యక్షురాలిగాదళిత మహిళ ఎన్నికైంది. ఇందుకు సంబంధించిన ఎన్నికల సర్టిఫికేట్‌ను సైతం ఆమె ఎన్నికల అధికారుల నుంచి అందుకున్నది. ఇది జరిగి దాదాపు రెండేళ్లు దాటినా జిల్లా యంత్రాంగం మాత్రం ఆమెతో ఇంకా ప్రమాణ స్వీకారం చేయించలేదు. ఇది ఎన్నికల ప్రజాస్వామ్యాన్ని అణగదొక్కే చర్యలో భాగమనీ, పెత్తందారీ కులమైన వన్నియార్ సామాజిక వర్గం ప్రాబల్యం ఉన్న పంచాయతీలో ప్రమాణం చేయడానికి ఆమెకు అనుమతి లభించటం లేదని దళిత సంఘాల నాయకులు, సామాజిక కార్యకర్తలు ఆగ్రహం వ్యక్తం ...10లో



# దేశానికి కావాల్సింది... ప్రశ్నలే!

సంపాదకీయం

కేంద్రమంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ రాజస్థాన్‌లోని బర్మర్‌లో నిర్వహించిన ర్యాలీలో చెలరేగిపోయాడు. 'సనాతన ధర్మానికి వ్యతిరేకంగా మాట్లాడే వారి నాలుక కోసేయాలి. కండ్లు పీకేయాలని' అన్నాడు. సనాతనకు వ్యతిరేకంగా మాట్లాడే వారికి దేశాన్ని పాలించే అర్హత లేదని కూడా చెప్పుకొచ్చారు. ఎందుకింత విద్వేషపు అలజడులు రేకెత్తిస్తున్నారు? ఎందుకింత ప్రజల భావోద్వేగాలతో ఆడుకుంటున్నారు? ఎందుకిలా ఉన్మాద చర్యలను ప్రేరేపిస్తున్నారు? తమిళనాడు మంత్రి ఉదయనిధి స్టాలిన్ సనాతనపై చేసిన వ్యాఖ్యలకు సమాధానం చెప్పలేని బీజేపీ-ఆరెస్సెస్ పరివారం 'చంపేస్తాం..నరికేస్తాం' అంటూ ఊగిపోతోంది. హింసను ప్రోత్సహిస్తోంది. దేశాన్ని ఆందోళనకు గురిచేస్తోంది. భిన్నాభిప్రాయాలు చెప్పగలిగేదే ప్రజాస్వామ్యం. దాన్ని అమలు చేయాల్సింది కేంద్రంలో ఉన్న అధికారపక్షం. కానీ మాట్లాడే స్వేచ్ఛే లేదంటే మరి రాజ్యాంగంలో పొందుపరిచిన భావ ప్రకటనా హక్కు ఉన్నట్టా...లేనట్టా? సనాతన ధర్మం చర్చ అలా ఉంచితే ఇక్కడ 'పరివారం' వ్యవహరిస్తున్న తీరు గమనించాల్సిన అంశం. ప్రశ్నించే ప్రతి ఒక్కరినీ ఇలా బెదిరింపులకు గురిచేయడం, హింసను ప్రేరేపించే విధంగా మాట్లాడటం వారు చెప్పే ఆధ్యాత్మికత కూడా అంగీకరించదు కదా..! ఇది రాక్షసత్వమే తప్ప మరోటి కాదు. అయితే ఉదయనిధి స్టాలిన్ తన వ్యాఖ్యలకు కట్టుబడి ఉన్నాడు. ఏ మాత్రం వెనక్కి తగ్గలేదు. ఎక్కడ సదస్సు, సభలు జరిగినా తనదైన శైలిలో బీజేపీపై ప్రశ్నలు సంధిస్తూనే ఉన్నాడు. ఇలాంటి వ్యక్తులే కావాలి నేడు దేశానికి. ఆయన ధైర్యంగా మాట్లాడటమే కాదు నిలబడ్డాడు. ఆయనకు విశాల ప్రజామోదం కూడా లభిస్తోంది. అయితే దీన్ని సహించలేని శక్తులు చేస్తున్న రాద్ధాంతమే విస్మయాన్ని కలిగిస్తోంది.

అయోధ్యకు చెందిన ఓ స్వామీజీ ఉదయనిధి తలపై రూ.10కోట్ల రివార్డు ప్రకటించిన విషయం తెలిసిందే. అతని తలనరికి తన చేతిలో పెట్టాలని, ఆ పని ఎవరూ చేయడానికి ముందుకు రాకపోతే..తానే చేస్తానంటూ బెదిరించాడు. వెంటనే స్పందించిన స్టాలిన్ 'మీ ప్రాంతంలో కులవివక్ష, అంటరానితనం లేకుండా చేస్తే నేనే రూ.20 కోట్లు ఇస్తానని' సవాల్ విసిరాడు. దీన్ని బట్టి దేశంలో కులం స్థానాన్ని అర్థం చేసుకోవచ్చు. అక్రమ మైనింగ్ కోసం ఒక జాతి నిర్మూలనకే పథకం వేసిన నాయకులు సనాతనను నిర్మూలించాలనగానే ఎక్కడలేని విద్వేషాన్ని వెళ్లగక్కుతున్నారు. ఎక్కడపడితే అక్కడ విషాన్ని చిమ్ముతున్నారు. మూడునెలలుగా మతం మంటల్లో కాలిపోతున్న మణిపూర్‌పై ఒక్కరంటే ఒక్కరూ కూడా స్పందించలేదు. అంతెందుకు ప్రధానే నోరువిప్పలేదు. బాధితుల్ని ఓదార్చేందుకు రాష్ట్రాన్ని సందర్శించారా? శాంతి, భద్రతలను పర్యవేక్షించారా? కానీ ఉదయనిధి వ్యాఖ్యలపై ఏకంగా కేంద్ర మంత్రి వర్గ సమావేశంలో ఊటంకించి సనాతన గురించి ఎవరు మాట్లాడినా సహించ కూడదనే సందేశాన్ని ఇచ్చారు. అంటే వీరి అధికారమంతా సనాతన పెంచిపోషించమేనన్నమాట. ప్రజల బాగోగులకంటే కూడా కుల, మతాల్నే రక్షించాలన్న మాట. వీరి విభజనవాదానికి అవి రక్షణ కవచాలన్నమాట.

అయితే సనాతన పేరుతో చేస్తున్న రాద్ధాంతం, విధ్వంసాన్ని ఉదయనిధి ఖండిస్తూనే ఉన్నాడు. ఉదయనిధే కాదు, ప్రతి పౌరుడూ ఖండించాలి. మోడీ పాలనలో దేశం తిరోగమనంలోకి వెళ్తోంది. ధరాభారం జనాన్ని అవస్థలు పెడుతోంది. పెరుగుతున్న ద్రవ్యోల్బణం ఆందోళనకు గురిచేస్తోంది. విభజన రాజకీయం కంటిమీద కునుకే లేకుండా చేస్తోంది. ప్రయివేటీకరణ, ఉత్పాదకత, ప్రభుత్వరంగ సంస్థల నిర్వీర్యం, అభద్రతా భావం ఇలా సమాజాన్ని పట్టిపీడించే సమస్యలు ఇప్పుడు కోకొల్లలు. వీటి నుంచి దృష్టిమరలించడానికి ఎత్తుకున్న రాగం 'భారత్', పాడుతున్న పాట 'జమిలి'. సనాతన అంటేనే ఆధిపత్యమని అర్థమైన తర్వాత దాన్నుంచి ఎలా బయటపడాలన్న అంశంపై నేడు చర్చ అవసరం. అందుకు ఉదయనిధి స్టాలిన్‌లు ఊరికొకరు కావాలి. ధైర్యంగా మాట్లాడాలి. అవసరమైన ప్రతిచోటా పోరాడాలి. పరివారం ప్రేరేపిస్తున్న హిందూత్వను అడ్డుకుని దేశాన్ని లౌకికతత్వంవైపు నడిపించాలి.'ప్రశ్నిస్తే శత్రువుగా మిగిలిపోతావేమో... అయినా పర్వాలేదు కానీ బానిసగా మాత్రం జీవించకు' అన్న స్ఫూర్తే ఇప్పుడు దేశానికి రక్ష.

> భారత స్వాతంత్ర్యోద్యమంతో ఆర్‌ఎస్‌ఎస్‌కు అణువంత సంబంధం కూడా లేదు. స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొని భారత యువత, తమ విలువైన యవ్వన జీవితాన్ని వృధా చేసుకోవద్దని, ఆనాటి ఆర్‌ఎస్‌ఎస్ అధినేత గోల్వాల్కర్, బహిరంగంగానే ప్రకటించారు. వీరి సైద్ధాంతిక గురువు వినాయక్ దామోదర్ సావర్కర్, తనను జైలునుంచి విడుదల చేస్తే, బ్రిటిష్ పాలకులకే ఉపయోగమని వేడుకుని బయటపడ్డారు. స్వాతంత్ర్యోద్యమం ఉవ్వెత్తున సాగుతున్న కాలంలో కాంగ్రెసు నాయకులు ప్రాంతీయ ప్రభుత్వాలకు రాజీనామా చేసి నిరసన తెలిపారు. కానీ సావర్కర్ బ్రిటిష్ పాలకులకు సంఘీభావం తెలిపారు. ఇలాంటి ఆర్‌ఎస్‌ఎస్, వీరి రాజకీయ విభాగమైన బీజేపీలు ఇప్పుడు దేశభక్తి గురించి మాట్లాడుతున్నాయి.

> స్వాతంత్ర్యం వచ్చిన సమయంలో రాజుల పాలనలో ఉన్న రాజ్యాలు ఇండియా లేదా పాకిస్తాన్‌లో విలీనం కావడానికీ, లేదా స్వతంత్ర దేశాలుగా కొనసాగడానికీ స్వేచ్ఛనిచ్చారు. బ్రిటిష్ పాలకులతో జరిగిన ఒప్పందం అది. రైతాంగ పోరాటం ఉధృతమైంది. నిజాం రాజు నిలువలేని పరిస్థితి ఏర్పడింది. ఏమాత్రం ఆలస్యం జరిగినా నిజాం రాచరికం కుప్పగూలి ఎర్రజెండా అధీనంలోకి వచ్చే పరిస్థితి ఏర్పడ్డది. అదే జరిగితే పరిణామాలు ఎట్లా ఉంటాయో నెహ్రూ-పటేల్‌కు తెలుసు. ఇలాంటి పరిస్థితులలోనే 1948 సెప్టెంబరు 13న యూనియన్ సైన్యాలు తెలంగాణలో అడుగుపెట్టాయి. నిజాం రాజు పెద్దగా ప్రతిఘటించలేదు. ఐదవరోజుకల్లా నిజాం రాజు, హైదరాబాద్ రాజ్యాన్ని ఇండియన్ యూనియన్‌లో విలీనం చేయడానికి అంగీకరించాడు. ఇదీ చరిత్ర.

# ఈ కట్టుకథలు ఇంకెన్నాళ్లు?


ఎస్. వీరయ్య

విలీన దినోత్సవం రోజు రాష్ట్రానికి అమిత్ షా వస్తున్నారు. పైగా దీనిని విమోచన దినోత్సవం అంటున్నారు. నిజాం పాలనలో ఉన్న హైదరాబాద్ రాజ్యం స్వతంత్ర భారతదేశంలో విలీనమైన ఘట్టం గురించి వీరికి మాట్లాడే అర్హత ఉన్నదా? వాస్తవంగా ఏం జరిగింది?

1946లో ప్రారంభమైన తెలంగాణ సాయుధరైతాంగ పోరాటం జరుగుతున్న కాలంలోనే భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చింది. తర్వాత సంవత్సరానికి హైదరాబాద్ రాజ్యం కూడా భారతదేశంలో విలీనం అయ్యింది. కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో, పుచ్చలపల్లి సుందరయ్య నాయకత్వంలో సాగిన ఈ పోరాటం ద్వారా పేదలకు పది లక్షల ఎకరాల భూమి పంచారు. ఈ పోరాట ఫలితంగానే హైదరాబాద్ రాజ్యం భారతదేశంలో విలీనం కాక తప్పని పరిస్థితి ఏర్పడింది. అంతిమంగా, ఈ పోరాట ఫలితంగా భూమి సమస్య దేశం ఎజెండా మీదకు వచ్చింది. భూసంస్కరణల ఆవశ్యకత గుర్తించక తప్పని పరిస్థితి ఏర్పడింది. కులమతాలకు, ప్రాంతీయ భేదాలకు అతీతంగా సాగిన మహత్తర పోరాటమిది. వెట్టిచాకిరీని ప్రతిఘటించిన పోరాటం, మూడువేల గ్రామరాజ్యాలు ఏర్పాటు చేసి, మహిళలను నిర్ణయంలో భాగస్వాములను చేసింది. విడాకులతో సహా మహిళల హక్కులు గుర్తించారు. తెలుగు భాష అభివృద్ధి కోసం పోరాడారు. ఆర్థిక, సాంస్కృతిక, సామాజిక రంగాలలో జరిగిన పోరాటమది. తెలంగాణ రైతాంగం పోరుబాటలో ఉండగా, ఆంధ్రప్రాంతంలోని సరిహద్దు జిల్లాల నుంచి ప్రజలు విరాళాలు పంపారు. కమ్యూనిస్టు కార్యకర్తలు స్వయంగా తెలంగాణకు తరలివచ్చి పోరాటంలో పాల్గొన్నారు. నాయకులకు, దళాలకు రక్షణ కల్పించారు. ఈ ప్రయత్నాలలో తీవ్ర నిర్బంధాలకు గురయ్యారు. భూమికోసం, భుక్తి కోసం, దోపిడీ నుంచి విముక్తి కోసం సాగిన ఈ మహోద్యమంలో ఆర్యసమాజ్ వెతికినా కనిపించదు. పైగా భూస్వాముల పంచన జేరింది. ఆర్ఎస్ఎస్ ఛాయలే కనిపించవు. ఎర్రజెండా నాయకత్వంలో సాగిన ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన ఈ పోరాటం గురించి ఇప్పుడు ఆర్ఎస్ఎస్, దాని ముద్దుబిడ్డ బీజేపీ వక్రభాష్యం చెబుతున్నది.

బ్రిటిష్ ఇండియాలో స్వాతంత్ర్యోద్యమం జరుగుతున్న కాలంలోనే కాశ్మీరీ రైతాంగం కూడా రాజు హరిసింగ్ రాజ్యం మీద తిరుగుబాటు చేసారు. భూమికోసం, ప్రజాస్వామ్యం కోసం పోరాడారు. భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిన సమయంలో జమ్ముకాశ్మీర్ రాజు స్వతంత్ర రాజ్యంగానే ఉండాలనుకున్నాడు. కానీ పాకిస్థాన్ దాడి చేసింది. కాశ్మీర్ రైతాంగం ఒకవైపు రాజ్యంమీద పోరాడుతూనే, పాక్ సైన్యాలను కూడా ఎదిరించారు. కశ్మీరీలు ముస్లింలు. అయినా పాకిస్థాన్ లాంటి మతరాజ్యంలో చేరడానికి నిరాకరించారు. ప్రజాస్వామ్యం కోరుకున్నారు. ఇటు ప్రజల తిరుగుబాటు, అటు పాకిస్థాన్ దాడితో ఉక్కిరిబిక్కిరి అయిన రాజు హరిసింగ్, జమ్ము కాశ్మీర్‌ను ఇండియాలో విలీనం చేయడానికి నిర్ణయించుకున్నాడు. ఆమేరకు పాకిస్థాన్‌ను ఎదుర్కొనే బాధ్యత ఇండియా తీసుకున్నది. భారతదేశం సెక్యులర్ దేశంగా ఉంటుందన్న హామీతో ఇండియాలో కలవడానికి సిద్ధపడ్డారు. 1947 అక్టోబర్‌లో ఇండియన్ యూనియన్ ప్రభుత్వానికీ, జమ్ము కాశ్మీర్ రాజుకూ ఒప్పందం కుదిరింది. ఇలాంటి సమయంలో కూడా, ప్రజాపరిషత్, ఆర్ఎస్ఎస్, జమ్ముకాశ్మీర్ స్వతంత్ర రాజ్యంగానే ఉండాలని రాజుకు సూచించింది. అప్పుడు వీరికి అఖండ భారత్ గుర్తుకు రాలేదు. అసలు భారత స్వాతంత్ర్యోద్యమంతో ఆర్ఎస్ఎస్‌కు అణువంత సంబంధం కూడా లేదు. స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొని భారత యువత, తమ విలువైన యవ్వన జీవితాన్ని వృధా చేసుకోవద్దని, ఆనాటి ఆర్ఎస్ఎస్ అధినేత గోల్వాల్కర్, బహిరంగంగానే ప్రకటించారు. వీరి సైద్ధాంతిక గురువు వినాయక్ దామోదర్ సావర్కర్, తనను జైలునుంచి విడుదల చేస్తే, బ్రిటిష్ పాలకులకే ఉపయోగమని వేడుకుని బయటపడ్డారు. స్వాతంత్ర్యోద్యమం ఉవ్వెత్తున సాగుతున్న కాలంలో కాంగ్రెసు నాయకులు ప్రాంతీయ ప్రభుత్వాలకు రాజీనామా చేసి నిరసన తెలిపారు. కానీ సావర్కర్ బ్రిటిష్ పాలకులకు సంఘీభావం తెలిపారు. ఇలాంటి ఆర్ఎస్ఎస్, వీరి రాజకీయ విభాగమైన బీజేపీలు ఇప్పుడు దేశభక్తి గురించి మాట్లాడుతున్నాయి. క్విట్ ఇండియా ఉద్యమ సమయంలో కూడా ఇక్కడ ఆర్ఎస్ఎస్‌తో తమకేమీ ప్రమాదం లేదనీ, స్వాతంత్ర్యం కోసం కమ్యూనిస్టులు ప్రజలను రెచ్చగొడుతున్నారని పోలీసు అధికారులు బ్రిటిష్ పాలకులకు రిపోర్టు పంపారు. బ్రిటిష్ వ్యతిరేక పోరాటంతోగానీ, భూస్వాములు, జమీందార్ల దోపిడీ వ్యతిరేక పోరాటంతో గానీ, రాచరికాల మీద సాగిన తిరుగుబాట్లతోగానీ ఏ సంబంధమూ లేని వీరు ఇప్పుడు భారతదేశం గురించీ, దేశభక్తి గురించీ, తెలంగాణ విలీనం గురించీ మాట్లాడుతున్నారు.




రైతాంగ సాయుధ పోరాటానికి మతం రంగు పులుముతున్నారు. ముస్లింలనుంచి హిందువులకు విమోచనగా ప్రచారం చేస్తున్నారు. ప్రజల మీద ప్రత్యక్షంగా దోపిడీ, దౌర్జన్యాలు సాగించిన జమీందార్లు, జాగీర్దార్లు హిందువులే. వీరికి అండగా నిలిచింది నిజాం ప్రభుత్వం. భూమి కోసం కేసు వేసిన బందగిని భూస్వామి హత్య చేయించాడు. భూస్వామికి అండగా నిలిచిన నిజాం పోలీసులు ముస్లింలు. హత్యకు గురైన రైతు, బందగి ముస్లిం. ఇక్కడ భూమిసమస్య తప్ప హిందూ ముస్లిం సమస్య లేదు. హైదరాబాద్ నగరంలో, నిజాం రాజ్యం మీద



పోరాటం తప్పదని కామ్రేడ్స్ అసోసియేషన్ ప్రారంభించినవారిలో ఆలం ఖుంద్‌మీరీ, మఖ్దుం మొహియుద్దీన్, రాజ్‌బహదూర్ గౌర్ ముఖ్యులు. నిజాం నిరంకుశ పాలనను ఎండగడుతూ వార్తలు రాసిన ఉర్దూ పాత్రికేయుడు షోయబుల్లాఖాన్‌ను నరికి చంపిన దుర్మార్గులు రజాకార్లు. ఐలమ్మ పండించిన పంటను దోచుకుని పోవాలని జమీందార్ రామచంద్రారెడ్డి, తన గూండాలను పంపాడు. ఐలమ్మకు అండగా భీమిరెడ్డి నర్సింహారెడ్డి నాయకత్వంలో ఒక బృందం రంగంలోకి దిగింది. గూండాలను తరిమి, ఐలమ్మ పంట దక్కేట్టు చేసింది. జమీందారు మీద సాధించిన ఈ విజయం వార్త అనేక గ్రామాలకు పాకింది. రైతాంగం ప్రదర్శనలు చేసారు. ఈ స్ఫూర్తితోనే దొడ్డి కొమురయ్య కూడా ప్రదర్శనలో పాల్గొన్నాడు. కానీ జమీందార్లకు మద్దతుగా నిజాం సైనికులు, రజాకార్లు దాడి చేసి దొడ్డి కొమురయ్యను పొట్టనబెట్టుకున్నారు. ఇక్కడ మతసమస్య ఎక్కడున్నది? అసలు రజాకార్ సంస్థకు అధ్యక్షుడు ఖాసిం రజ్వీ కాగా, ఉపాధ్యక్షుడు విసునూరు దేశముఖ్ రామచంద్రారెడ్డి కదా! ఏ గ్రామం పోయినా, రజాకార్ మూకలకు అడ్డాలు ఈ దొరల గడీలే కదా! హైదరాబాద్ నగరంలో కార్మిక పోరాటాలు కూడా జరిగాయి. పోలీసు కాల్పులను ఎదిరిస్తూ నిజాం పోలీసులను తరిమికొట్టారు. మఖ్దుం మొహియుద్దీన్, రాజ్‌బహద్దూర్ గౌర్, కెఎల్ మహేంద్ర, అలీ అఖ్తర్, సత్యనారాయణరెడ్డి తదితర నాయకులే ఆనాటి పోరాటాల సారథులు. భూమికోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరీ నుంచి విముక్తి కోసం సాగిన ఈ మహత్తర రైతాంగ పోరాటానికి మతం రంగు పులమటం దుస్సాహసం.

ఇప్పుడు ఐలమ్మ పేరు చెప్పుకుంటున్న బీఆర్ఎస్ నేతలది కూడా, చెట్టుపేరు చెప్పి, కాయలు అమ్ముకునే ప్రయత్నమే. భూస్వామ్య వ్యతిరేక పోరాట వీరనారి ఐలమ్మ. ఆమె పేరు వాడుకుంటున్న బీఆర్ఎస్ పాలకులకు వ్యవసాయ కార్మికులు, కౌలురైతులంటే గిట్టదు. అసైన్డ్ భూములు నిర్దాక్షిణ్యంగా గుంజుకుంటున్నారు. రెవిన్యూ రికార్డుల నుంచి 'కాస్తు' కాలమ్ తొలగించి, దశాబ్దాలుగా దున్నుకుంటున్న పేదరైతులను భూములనుంచి దూరం చేసారు.

కాంగ్రెసు, సర్దార్ పటేల్ పాత్ర కూడా కొత్త తరాలకు తెలియాలి. 1947 అక్టోబరులో జమ్ముకాశ్మీర్ రాజ్యాన్ని భారతదేశంలో విలీనం చేస్తూ నెహ్రూ-పటేల్ ప్రభుత్వం ఒప్పందం చేసుకున్నది. అప్పుడు సర్దార్ పటేల్ హోం మంత్రి. సరిగ్గా నెలరోజుల తర్వాత, ఇదే ఇండియన్ యూనియన్ ప్రభుత్వం, నవంబరు 1947లో, నిజాం రాజుతో యథాతథ ఒప్పందం చేసుకున్నది. అంటే, నిజాం రాజ్యాన్ని కూడా స్వతంత్రదేశంగా గుర్తించింది. ఒకరి సార్వభౌమాధికారాన్ని మరొకరు గౌరవించాలని సంతకాలు చేసింది. విలీనానికి అంగీకరించిన జమ్ము కాశ్మీర్ రాజ్యాన్ని కలుపుకున్నారు. స్వతంత్ర దేశంగానే ఉంటామని ప్రకటించిన నిజాంతో యథాతథ ఒప్పందం చేసుకున్నారు. స్వాతంత్ర్యం వచ్చిన సమయంలో రాజుల పాలనలో ఉన్న రాజ్యాలు ఇండియా లేదా పాకిస్తాన్‌లో విలీనం కావడానికీ, లేదా స్వతంత్ర దేశాలుగా కొనసాగడానికీ స్వేచ్ఛనిచ్చారు. బ్రిటిష్ పాలకులతో జరిగిన ఒప్పందం అది. రైతాంగ పోరాటం ఉధృతమైంది. నిజాం రాజు నిలువలేని పరిస్థితి ఏర్పడింది. ఏమాత్రం ఆలస్యం జరిగినా నిజాం రాచరికం కుప్పగూలి ఎర్రజెండా అధీనంలోకి వచ్చే పరిస్థితి ఏర్పడ్డది. అదే జరిగితే పరిణామాలు ఎట్లా ఉంటాయో నెహ్రూ-పటేల్‌కు తెలుసు. ఇలాంటి పరిస్థితులలోనే 1948 సెప్టెంబరు 13న యూనియన్ సైన్యాలు తెలంగాణలో అడుగుపెట్టాయి. నిజాం రాజు పెద్దగా ప్రతిఘటించలేదు. ఐదవరోజుకల్లా నిజాం రాజు, హైదరాబాద్ రాజ్యాన్ని ఇండియన్ యూనియన్‌లో విలీనం చేయడానికి అంగీకరించాడు. ఇదీ చరిత్ర. సర్దార్ పటేల్ సాహసంతో, నిజాం ప్రభుత్వాన్ని లొంగదీసుకున్నారని నమ్మబలుకుతున్నారు. అదే నిజమైతే నిరంకుశ నిజాం రాజును ఎందుకు జైలులో పెట్టలేదు? పైగా ఆ నరహంతకుడినే, తెలంగాణ ప్రజలనెత్తిన రాజప్రముఖ్ పేరుతో కూర్చోబెట్టారు. నరహంతకుడు, రజాకార్ నేత ఖాసీం రజ్వీని ఎందుకు ఉరితీయలేదు? సకల సౌకర్యాలతో పాకిస్థాన్‌కు ఎందుకు అప్పగించారు? అంతేనా? రాజు ఆస్తిని జప్తు చేయకపోగా, నిజాం కుటుంబానికి రాజభరణం పేరుతో పరిహారం ముట్టజెప్పారు. యూనియన్ సైన్యాలు రాచరికం నిరంకుశత్వాన్ని అంతం చేసి ప్రజాస్వామ్యాన్ని నెలకొల్పుతాయనీ, రైతాంగం హక్కులను గౌరవిస్తాయనీ నమ్మిన రైతులు మోసపోయారు. సైన్యం రైతాంగం మీద విరుచుకుపడ్డది. నిజాం పాలనలో, రైతాంగ తిరుగుబాటుతో భయపడి హైదరాబాద్ పారిపోయిన జమీందార్లు, యూనియన్ సైన్యాల అండతో ఖద్దరు బట్టలూ, తెల్లటోపీలతో, కాంగ్రెస్ అవతారంలో గ్రామాలలో అడుగుబెట్టారు. యూనియన్ సైన్యాల నిజరూపం రైతులకు అర్థమైంది.

ఈ మహత్తర పోరాట వారసులు కమ్యూనిస్టులు. ఇప్పటికీ ప్రజల కోసం పోరాడుతున్నది కమ్యూనిస్టులే కదా! ఇప్పుడు ప్రజల సమస్యలు పరిష్కరించటంలో మోడీ ప్రభుత్వం విఫలమైంది. అందుకే మతపరమైన విభజనతో, భావోద్వేగాలు రెచ్చగొట్టి, ప్రజల దృష్టి మరలించాలని ప్రయత్నిస్తున్నది. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటానికి మతం రంగు పులిమేది కూడా అందుకే. తెలంగాణ ప్రజలు, ప్రజాస్వామ్యవాదులు అప్రమత్తంగా ఉండాలి. ■

# మతోన్మాద ముప్పు - వివేకానందుని హెచ్చరికలు


ఎస్.ఎన్. సాహూ

సెప్టెంబర్ 11, 2001ని న్యూయార్క్‌లోని ట్విన్ టవర్లను ధ్వంసం చేసి, ఇతర ప్రాంతాల్లో దాడులు చేసిన కొంతమంది మతోన్మాదులు, అమెరికాపై చేసిన తీవ్రవాద దాడిని గుర్తుచేసుకుంటాం. భారతదేశ చరిత్రతో ముడిపడి ఉన్న సెప్టెంబర్ 11రోజు చాలా ఉన్నతమైంది, నిర్మాణాత్మకమైంది. ఇదే 1893 సెప్టెంబర్11న, స్వామీవివేకానంద చికాగోలోని ప్రపంచ మతాల పార్లమెంట్ (వరల్డ్ పార్లమెంట్ ఆఫ్ రెలిజియన్స్)లో ప్రసంగించాడు. ఇదే రోజు 1906లో మహాత్మాగాంధీ దక్షిణాఫ్రికాలో తన మొదటి సత్యాగ్రహాన్ని ప్రారంభించాడు.

### అధిక సంఖ్యాక వాదం (మెజారిటేరియనిజం)లో వ్యక్తమైన మతోన్మాదం

సెప్టెంబర్ 11నాటి స్వామీ వివేకానందుని సంక్షిప్తమైన, లోతైన ప్రసంగం, అమెరికా ప్రజలను మంత్ర ముగ్ధులను చేయడం ద్వారా వారిని కదిలించింది. తరువాత ఆధ్యాత్మికత, వేదాంతంపై అనేక ఉపన్యాసాల ద్వారా ఆయన వారి మనసుల పైన చాలా ప్రభావం చూపించాడు. చారిత్రాత్మకమైన తన చికాగో ప్రసంగంలో, "పాక్షికత్వం (సెక్టేరియనిజం), మతదురభిమానం (బిగాట్రీ), దాని వారసత్వంగా వచ్చిన భయంకరమైన మతోన్మాదం, ఈ నేలను అమాయకుల రక్తంతో తడిపివేసాయని" ఆయన పేర్కొన్నాడు. అదే విధంగా, ప్రపంచ మతాల పార్లమెంట్ ప్రారంభానికి మోగిన గంట, మతోన్మాదానికి మృత్యుఘోష కావాలని ఆయన ఆశించాడు. వాస్తవానికి స్వామీ వివేకానందుని మాటలు చాలా కదిలించాయి. ఆయన ఆ మాటలు మాట్లాడిన 108 సంవత్సరాల తరువాత మతోన్మాదులు కొందరు అమెరికాపై దాడి చేశారు. దురదృష్టవశాత్తు, 2023లో ప్రపంచం, ముఖ్యంగా భారతదేశం ఇప్పుడు, అధికసంఖ్యాకవాదం రూపంలో ఉన్న పాక్షికత్వం, మత దురభిమానం, మతోన్మాదాల సమ్మేళనాన్ని భారతదేశ ప్రభుత్వ యంత్రాంగాన్ని నియంత్రించే వారు ప్రేరేపించే విభజన ప్రక్రియను ఎదుర్కొంటోంది.

### జాతి సంహారం, జాతి ప్రక్షాళన కోసం పిలుపు

ఇప్పుడు, మతం పేరుతో హింస, ద్వేషాన్ని నిర్దాక్షిణ్యంగా వ్యాప్తి చేస్తున్న క్రమాన్ని మనం ఎదుర్కొంటున్నాం. మైనార్టీల్ని, ముఖ్యంగా ముస్లింల్ని అంతమొందించాలని, ధర్మసన్సద్‌లు, మత పార్లమెంట్ల నుండి చాలా కాలంగా ప్రతిరోజూ పిలుపులు జారీ చేస్తున్నారు. వీటికి, ముస్లింల సమగ్ర సామాజిక, ఆర్థిక బహిష్కరణ కోసం కూడా అశుభకరమైన పిలుపులు తోడు అయ్యాయి. ఇటీవల కాలంలో ఇలాంటి పిలుపులు హర్యానా రాష్ట్రంలోని నూహ్‌లో ముస్లింలను హింసాత్మకంగా లక్ష్యంగా చేసుకొని, వారు పని చేస్తున్న ప్రాంతాల్ని వదిలివెళ్ళిపోవాలని ఆదేశిస్తూ, వారి ఇళ్ళను నేలమట్టం చేశారు. పంజాబ్, హర్యానా హైకోర్టు ఈ సమస్యను సుమోటోగా స్వీకరించి, ఇది "జాతి ప్రక్షాళన"లో చేస్తున్న కసరత్తా అని తన ఆర్డర్‌లో ప్రశ్నించింది. జాతి సంహారం, సామాజిక ఆర్థిక బహిష్కరణల కోసం ఇస్తున్న పిలుపుల్ని దృష్టిలో ఉంచుకొని, సుప్రీంకోర్టు రాష్ట్రాలకు జారీ చేసిన ఆజ్ఞల్ని కూడా పరిగణలోకి తీసుకోకుండా తిరస్కరించడం విస్మయం కలిగించే విషయం. ఇటీవలి కాలంలో ద్వేషపూరిత ప్రసంగాలకు అడ్డుకట్టవేయడంలో మహారాష్ట్ర ప్రభుత్వం చేతకానితనాన్ని ప్రదర్శించిందా ఏమిటని సుప్రీంకోర్టు ఆశ్చర్యపోయింది.


గతంలో ఎన్నడూలేని విధంగా, మణిపూర్ రాష్ట్రంలో జాతి ప్రాతిపదికన హింస, రక్తపాతం ఇంకా కొనసాగుతూనే ఉండడం విచారకరం. ఊహించని రీతిలో అక్కడి మహిళలు అనుభవించిన క్రూరత్వం, జాతి ప్రాతిపదికన వారిపై అనాగరికంగా జరిపిన లైంగిక హింస వీడియోలు, పాక్షికత్వం, మతదురభిమాన వ్యక్తీకరణలను బట్టబయలు చేశాయి. ఇలాంటివాటిపై స్వామీ వివేకానంద ధ్వజమెత్తారు, మతోన్మాదం భయంకరమైన వారసత్వం గురించి కూడా ఆయన హెచ్చరించారు. 11 సెప్టెంబర్ 1893న ఆయన మాట్లాడిన మాటలను నేడు భారతదేశంలో పరిగణలోకి తీసుకోకుండా తిరస్కరించబడుతున్న తీరు, ప్రపంచంలోని ఇతర ప్రాంతాల్లో మతం ఆధారంగా వేధింపులకు గురవుతున్న వారికి ఆశ్రయం ఇవ్వడం చూసి ఆయన ఆవేదన చెందేవాడు.

### ద్వేషంతో ప్రమాదంలో దేశం మనుగడ

ఇతరులకు వ్యతిరేకంగా ద్వేషభావాన్ని వ్యాప్తి చేయడం ద్వారా దేశం యొక్క జీవనాధారం ప్రమాదంలో పడుతుందని స్వామీజీ అంతకు పూర్వమే హెచ్చరించాడు. సమాజంలో ఏర్పడిన ద్వేష భావం, తోటి భారతీయులకు వ్యతిరేకంగా ధిక్కారాన్ని ప్రదర్శించి వారితో సంబంధాలు నిలిపివేయడంతో చరిత్రలో భారతదేశ క్షీణతను ఆయన గుర్తించాడు. 27 అక్టోబర్ 1894న అమెరికా నుండి తన శిష్యుడు అలసింగా పెరుమాళ్‌కు రాసిన లేఖలో, "ఏ మనిషి, ఏ దేశం, నా కొడుకు, ఎవ్వరూ ఇతరులను ద్వేషించి, బతుకలేరని" ఆయన సున్నితంగా పేర్కొన్నాడు." వారు, 'మ్లేచ్ఛులు' అనే పదం కనిపెట్టిన రోజు, ఇతరులతో సన్నిహిత సంబంధాలు నిలిచిపోయినప్పుడే భారతదేశ వినాశనం ఖాయం అయిందని" ఆయన అన్నాడు. "కంప్లీట్ వర్క్స్ ఆఫ్ స్వామీ వివేకానంద"లోని ఐదవ అధ్యాయంలో అందు బాటులో ఉంది. విశ్వాసం పేరుతో భారతీయులను విభజిస్తూ, అంతర్ విశ్వాసాలను, సామరస్యాన్ని విషపూరితం చేస్తున్న ద్వేషభావం, 2023 భారతదేశం ఉన్న ప్రస్తుత సందర్భంలో ఆయన రచనలోని విషయాలకు ప్రాధాన్యత ఉంది.

### మతోన్మాదం వల్ల కలిగే ముప్పుపై ధ్వజమెత్తిన సుప్రీంకోర్టు

1893 సెప్టెంబర్ 11న "పాక్షికత్వం, మత దురభిమానం, భయంకర మతోన్మాద వారసత్వాలు, ఈ నేలను అమాయకుల రక్తంతో తడిపివేసాయని" స్వామీ వివేకానంద హెచ్చరిస్తూ మాట్లాడిన మాటలు మన స్వంత ప్రమాదంలో విస్మరించబడవచ్చు. అయిశత్ శిఫా వర్సెస్ కర్నాటక రాష్ట్రం మధ్య ఉన్న కేసులో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పులో (13 అక్టోబర్ 2022) మతోన్మాదం వల్ల కలిగే ప్రమాదం పైన ధ్వజమెత్తింది. ఏ పాఠశాలల్లో, ఏ కళాశాలలో ఎక్కడైనా ముస్లిం బాలికలు హిజాబ్ ధరించడాన్ని అనుమతించే సందర్భంలో కోర్ట్ ఎస్.బీ.చవాన్ కమిటీ నివేదిక 1999పై ఆధార పడింది. ఈ నివేదిక సామాజిక ఐక్యత, సామాజిక, మతసామరస్య సాధనంగా మతాల గురించిన విద్యను చాలా గట్టిగా సిఫార్సు చేసింది. కోర్టు ఆ పేరాను ఈ విధంగా ఉదహరించింది:




"మతోన్మాదం, ద్వేషభావం, హింస, అవినీతి, నిజాయితీలేనితనం, దోపిడీ, మాదకద్రవ్యాల వినియోగం లాంటి వాటికి వ్యతిరేకంగా చేసే పోరాటంలో దేశానికి విలువ ఆధారిత విద్య, సహాయకంగా ఉంటుంది. సూర్యుని వలె, విజ్ఞానం కూడా అందరికీ అందుబాటులో ఉండాలి. సంకుచిత మనస్తత్వం, అంధవిశ్వాసాలకు, పిడివాద సిద్ధాంతాలకు స్థానం ఉండకూడదు. ఈ లక్ష్యం కోసం ఒకవేళ ప్రపంచవ్యాప్తంగా ఉన్న అన్ని మతాల ప్రాథమిక సిద్ధాంతాలను నేర్చుకుంటే, లౌకికవాదానికి మనుగడ ఉండదని చెప్పలేం."

### భారతదేశ సమ్మిళిత దార్శనికత

వంద సంవత్సరాల క్రితం, స్వామీ వివేకానంద ఏ ఒక్క మతం పైనా ఆధారపడకుండా ఒక సమ్మిళిత పద్ధతిలో భారతదేశాన్ని నిర్వచించాడు. భారతదేశానికి ఒక వేదాంతి మెదడు, ఇస్లామిక్ శరీరం అవసరమని అన్నాడు. ఇలాంటి విధానం, ఏకరూపతను ప్రోత్సాహించి, బహుళ సాంస్కృతికవాదానికి అపాయం కలిగించే, సాంస్కృతిక జాతీయవాదానికి భిన్నంగా భారతదేశాన్ని అర్థం చేసుకోవడానికి బహుళ విశ్వాస మార్గాన్ని అనుసరించాలని నొక్కి చెపుతుంది. కానీ ఒకే దేశం, ఒకే సంస్కృతి, ఒకే విశ్వాసంపై ప్రమాణం చేస్తున్నవారు, తమ పవిత్ర పురుషునిగా చెప్పుకుంటున్న స్వామీ వివేకానంద దార్శనికతను నిరాకరిస్తున్నారు.

> వంద సంవత్సరాల క్రితం, స్వామీ వివేకానంద ఏ ఒక్క మతం పైనా ఆధారపడకుండా ఒక సమ్మిళిత పద్ధతిలో భారతదేశాన్ని నిర్వచించాడు. భారతదేశానికి ఒక వేదాంతి మెదడు, ఇస్లామిక్ శరీరం అవసరమని అన్నాడు. ఇలాంటి విధానం, ఏకరూపతను ప్రోత్సాహించి, బహుళ సాంస్కృతికవాదానికి అపాయం కలిగించే, సాంస్కృతిక జాతీయవాదానికి భిన్నంగా భారతదేశాన్ని అర్థం చేసుకోవడానికి బహుళ విశ్వాస మార్గాన్ని అనుసరించాలని నొక్కి చెపుతుంది. కానీ ఒకే దేశం, ఒకే సంస్కృతి, ఒకే విశ్వాసంపై ప్రమాణం చేస్తున్నవారు, తమ పవిత్ర పురుషునిగా చెప్పుకుంటున్న స్వామీ వివేకానంద దార్శనికతను నిరాకరిస్తున్నారు.

### వేదాంతంపై నెహ్రూ, అంబేద్కర్

స్వామీ వివేకానంద వేదాంత మార్గాన్ని ఆసక్తికరంగా మన మాజీ ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ తన సుప్రసిద్ధ రచన "బేసిక్ అప్రోచ్"లో ఉదహరించాడు. మానసిక బలహీనతకు కారణమైన ఆధునిక నాగరికత యొక్క అనేక సవాళ్ళకు, వేదాంత ధోరణి పరిష్కారాలను చూపుతుందని నెహ్రూ తన రచనలో పేర్కొన్నాడు. డాక్టర్ బీ.ఆర్. అంబేద్కర్ హిందూ మతాన్ని తీవ్రంగా విమర్శిస్తూ, సామాజిక అసమానతలపై ఆధారపడి ఏర్పడిన మతం, హిందూ మతం అని, "కుల నిర్మూలన" అనే రచనలో పేర్కొన్నాడు. స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వంపై ఆధారపడి ఏర్పడిన మతం భారత దేశానికి అవసరమని, అలాంటి ఒక మతం, జీవనాధారాన్ని ఉపనిషత్తుల నుండి పొందుతుందని ఆయన అన్నాడు. వాస్తవానికి ఉపనిషత్తులు వేదాంతాన్ని ఏర్పాటు చేస్తాయి. ఆధునిక భారతదేశ నిర్మాతలైన ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ, బీ.ఆర్.అంబేద్కర్ లిరువురూ, స్వామీ వివేకానంద, భారతదేశ దార్శనికతను ఆవిష్కృతం చేసే ఇస్లాం విలువలతో పాటు సూచించిన వేదాంత మార్గాన్ని గురించి నొక్కి చెప్పారు. భారతదేశ భావనను బెదిరించే మతోన్మాదాన్ని ఓడించాలంటే, 1893 సెప్టెంబర్ 11 నాడు స్వామీ వివేకానంద మాట్లాడిన మాటలకు కట్టుబడి ఉండడం అత్యావశ్యకం.

("ద వైర్" సౌజన్యంతో)

అనువాదం: బోడపట్ల రవీందర్,9848412451

## మెయిల్ @నవతెలంగాణ

### వీధికెక్కిన ఉద్యోగ భ్రాంతి నాటకం!

బొంకరా బొంకరా పోలిగా అంటే టంగుటూరి మిరియాలు తాటికాయంత అన్నాడంట వెనకటికి ఎవడో! ఈ మధ్య కేంద్రమంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి హైదరాబాద్‌లో నిరుద్యోగ దీక్ష చేపట్టారు. ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామన్న బీజేపీ ప్రభుత్వం దేశంలో కనీసం పదివేల ఉద్యోగాలు కల్పించకపోగా ఉన్న ఉద్యోగాలకే ఎసరు పెట్టే చర్యలకు పూనుకుంటోంది. మేకిన్ ఇండియా, స్టార్ట్ అఫ్ ఇండియా, స్టాండ్ అఫ్ ఇండియా అని పేర్లు చెప్పడమే తప్ప యువతకు కేంద్రం చేసింది శూన్యం. కేంద్ర ఉద్యోగ, ఉపాధి కల్పన సంస్థలు, శిక్షణ సంస్థలు నిధులు లేక, సరైన జీతాలు లేక వెలవెల పోతున్నాయన్న అన్న సంగతి కిషన్‌రెడ్డికి తెలియదా? మరి నిరుద్యోగ దీక్ష ఎందుకు చేపట్టినట్టు? బీజేపీ పాలనలో యువతకు కేవలం స్విగ్గిస్, జొమాటో, గో డాడీ కొరియర్ అండ్ కార్గో, అవుట్ సోర్సింగ్, సెక్యూరిటీ, టెలికాలర్స్, ఆఫీస్ బాయ్స్, డ్రైవర్, పెట్రోల్ పంపులో ఆపరేటర్ ఉద్యోగాలు తప్ప గవర్నమెంట్‌లో కొలువులు ఎండమావిగానే మిగిలాయి. 2024 లోక్‌సభ ఎన్నికలకు కొద్ది నెలలు మాత్రమే ఉన్న తరుణంలో గరిష్ఠ నిరుద్యోగ రేటు, పెరుగుతున్న ద్రవ్యోల్బణం మోడీ నేతత్వంలోని కేంద్రానికి సవాల్‌గా మారాయి. ద్రవ్యోల్బణాన్ని తగ్గించడం, జాబ్ మార్కెట్‌లోకి వస్తున్న కోట్లాది మంది యువతకు ఉద్యోగాలను కల్పించడం బీజేపీ సర్కార్‌కు ప్రధాన ఛాలెంజ్‌లుగా ఉన్నాయి. మరోవైపు నిరుద్యోగాన్ని ప్రతిపక్ష కాంగ్రెస్ ఎక్కువగా ఎత్తి చూపుతుంది. దీన్ని మోదీ ప్రభుత్వ వైఫల్యంగా ప్రతిపక్షాలు, ప్రజాసంఘాలు విమర్శిస్తున్నాయి. కేంద్రం అనుసరిస్తున్న అస్తవ్యస్త విధానాలు, ప్రయివేటీకరణ లక్ష్యంగా ప్రభుత్వ ఆస్తుల అమ్మకం, కార్పొరేట్ల ప్రయోజనాలకే ప్రాధాన్యతనివ్వడం వెరసి భారత్‌లో నిరుద్యోగం ఏటికేడూ పెరిగిపోతున్నది. కార్పొరేటు ఎగవేతదారులకు లబ్ది చేకూరే విధంగా పన్నెండు లక్షల కోట్లు బ్యాంకు రుణాలు రైటాఫ్ చేసారంటే ప్రభుత్వాలు ఎవరి ప్రయోజనం కోసం పనిచేస్తున్నాయి? వీటన్నింటిని పక్కనపెట్టి కొత్తగా నిరుద్యోగ దీక్ష చేపడితే వచ్చేదేముంది? ఉద్యోగాలు ఇవ్వాల్సిన బాధ్యతను విస్మరించిన పార్టీయే నిరుద్యోగ దీక్ష పేరుతో ముందుకు రావడం ఆశ్చర్యాన్ని కలిగిస్తుంది.

-ముచ్చుకోట సురేష్‌బాబు

### వరద ముప్పునకు శాశ్వత చర్యలు చేపట్టాలి...

హైదరాబాద్ నగరం చిన్నపాటి వర్షానికే జలమయమవుతోంది. రోడ్లపై వరద ప్రవహిస్తుండటంతో ట్రాఫిక్ జామ్ అవుతోంది. గంటల తరబడి వాహనదారులు సతమతమవుతున్నారు. కొన్ని చోట్ల వరద నీటిలో కార్లు, ద్విచక్ర వాహనాలు కొట్టుకుపోతున్నవి చూస్తూనే ఉన్నాం. అన్నిటికంటే ప్రజల ప్రాణాలకు ముప్పు ఉన్నది. నాలాల్లో పడి చిన్నారులు చనిపోవడం అత్యంత బాధాకారం. జనాభా పెరుగు తున్న కొద్దీ సౌకర్యాలు కూడా మెరుగు పర్చాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉన్నది. వర్షం వచ్చిన ప్రతిసారి అడపాదడపా చర్యలు తీసుకుంటున్నారే తప్ప శాశ్వత పరిష్కారం దిశగా పాలకులు ఆలోచించడం లేదు. చిన్నపాటి వర్షాలకే నగరం అతలాకుతలమై ప్రజలు బయటకు వెళ్లాలని పరిస్థితి ఉంటోంది.విద్యుత్ స్తంభాలు విరగడం, చెట్లు కూలడం వంటి ఘటనలతో కాలనీల ప్రజలు చాలా అవస్థలు పడుతున్నారు. ఇండ్లలోకి కూడా వర్షపు నీరు వచ్చి చేరుతోంది. ఇలాంటి వరద పరిస్థితిని దృష్టిలో పెట్టుకుని నాటి నీటిపారుదల రంగ నిపుణులు 1997, 2000 సంవత్సరాలలో చెరువుల పరిస్థితిని అధ్యయనం చేశారు. 30 చెరువులను అభివృద్ధి చేయడంపై ప్రభుత్వానికి నివేదిక అందజేశారు. అందుకను గుణంగా సఫిల్‌గూడ, సరూర్ నగర్, లంగర్ హౌజ్ చెరువులను అభివృద్ధి చేయడంతో వరద వల్ల వాటికి ఎలాంటి ముప్పు ఏర్పడటం లేదు. హైదరాబాద్‌లో దాదాపు 400 చెరువులు పై నుంచి కింది వరకు అనుసంధానించబడి ఉన్నాయి. నీరు ఒక చెరువు నుండి మరొక చెరువుకు ప్రవహించాలి. నీటి ప్రవాహ మార్గంలో అభివృద్ధి చేయబడిన నిర్మాణాలు ఒక చెరువు నుంచి మరొక చెరువుకు చేరకుండా అంతరాయంగా ఉంటున్నవి. ముందు చెరువులను అభివృద్ధి పరచాలి. అలాగే ఆకస్మిక వరదల్ని అరికట్టడానికి ఫీడర్ ఛానెల్‌లు, కాలువల్ని అభివృద్ధి చేయడం పరిష్కార మార్గం. ప్రభుత్వం తగిన చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉంది.

- దండంరాజు రాంచందర్ రావు, 9849592958

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
కరీంనగర్
శనివారం | సెప్టెంబర్ 16, 2023 | www.navatelangana.com





విద్యార్థులతో కలిసి ర్యాలీలో పాల్గొన్న మంత్రి, ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు, అధికారులు, తదితరులు

# దేశానికి వైద్యం అందించే స్థాయికి తెలంగాణ..

- రాష్ట్ర చరిత్రలో అద్భుతమైన రోజు
- రాష్ట్ర బీసీ సంక్షేమ, పౌర సరఫరాల శాఖ మంత్రి
- వర్చువల్‌గా కరీంనగర్ జిల్లా ప్రభుత్వ వైద్య కళాశాలను ప్రారంభించిన సీఎం కేసీఆర్



ప్రారంభిస్తున్న మంత్రి గంగుల కమలాకర్, ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు వినోద్‌కుమార్

నవతెలంగాణ - కరీంనగర్ / కొత్తపల్లి

ప్రభుత్వ వైద్య కళాశాలలను ప్రారంభించుకున్న ఈరోజు తెలంగాణ రాష్ట్ర చరిత్రలో అద్భుతమైన దినంగా సువర్ణ అక్షరాలతో లిఖించదగ్గ రోజు అని రాష్ట్ర బీసీ సంక్షేమం, పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. శుక్రవారం హైదరాబాద్ ప్రగతి భవన్ నుండి రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి హరీశ్‌రావు, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, వైద్య ఆరోగ్యశాఖ ఉన్నత స్థాయి



హైదరాబాద్ నుంచి మాట్లాడుతున్న సీఎం కేసీఆర్

అధికారులతో కలిసి రాష్ట్రంలో 9ప్రభుత్వ వైద్య కళాశాలలో విద్యా బోధన తరగతులను వర్చువల్‌గా రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవంలో మంత్రి గంగుల కమలాకర్, రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్ కుమార్, కలెక్టర్ బి.గోపి, జెడ్పీ చైర్‌పర్సన్ కనుమల్ల విజయ, ఎమ్మెల్సీ, ప్రభుత్వ విప్ పాడి కౌశిక్‌రెడ్డి, ఎమ్మెల్యేలు రసమయి బాలకిషన్, సుంకె రవిశంకర్ కరీంనగర్ ప్రభుత్వ వైద్య కళాశాల నుండి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి గంగుల కమలాకర్ మాట్లాడుతూ గతంలో వైద్య విద్య కోసం చైనా, ఉక్రెయిన్, ఫిలిప్పిన్స్ తదితర దేశాలకు వెళ్లి చదివేవారని అన్నారు. గతంలో 5 వైద్య కళాశాలలు ఉంటే, తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత ప్రతి జిల్లాకు ఒక వైద్య కళాశాలను ఏర్పాటు చేసుకున్నట్టు చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న చర్యల ఫలితంగా ఎంబిబిఎస్, పీజీ, సూపర్ స్పెషాలిటీ సీట్లు గణనీయంగా పెరిగాయని.. తెలంగాణ రాష్ట్రం ఏర్పడే నాటికి 2850 ఎంబీబీఎస్ సీట్లు ఉంటే ప్రస్తుతం4490 సీట్లకు పెరిగాయని తెలిపారు. రాష్ట్రంలోని ప్రతి జిల్లాలో ప్రభుత్వ వైద్య కళాశాల ఏర్పాటు అయ్యే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని ప్రస్తుత సంవత్సరం 9 వైద్య కళాశాలలు ప్రారంభించుకున్నాం, వచ్చే విద్యా సంవత్సరం 8 వైద్య కళాశాలల ఏర్పాటుకు సిద్ధం చేశామని మంత్రి తెలిపారు. వైద్యరంగం పటిష్ట పరిచేందుకు వైద్యులతో పాటు సమాంతరంగా నర్సులు, ల్యాబ్ టెక్నీషియన్, మెడికల్ సిబ్బంది సైతం కీలకమని అన్నారు. దేశానికి వైద్యం అందించే స్థాయికి తెలంగాణ ఎదిగిందని మంత్రి అన్నారు. వైద్య విద్యార్థులు బాగా చదవాలని, ఇబ్బందులు ఉంటే వెంటనే అధికారుల దృష్టికి తేవాలని మంత్రి సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం అన్ని సౌకర్యాలను ఏర్పాటు చేస్తుందన్నారు. అంతకుముందు రేకుర్తి బ్రిడ్జి వద్ద మంత్రి జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ఈ ర్యాలీ రేకుర్తి బ్రిడ్జి నుండి ప్రభుత్వ వైద్య కళాశాల వరకు వేలాదిమంది వైద్య, జూనియర్ కళాశాల విద్యార్థులు, ఎన్సిసి క్యాడెట్స్, ఆర్మీ, స్వయం సహాయక సంఘ బృందాలతో వెళ్లింది. అనంతరం వైద్య కళాశాలలో విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో నగర్ మేయర్ వై.సునీల్‌రావు, పౌరసరఫరాల శాఖ చైర్మెన్ సర్దార్ రవీందర్ సింగ్, ఎమ్మెల్యేలు వొడితల సతీష్ బాబు, సీపీ సుబ్బారాయుడు, అదనపు కలెక్టర్లు ప్రఫుల్ దేశాయ్, లక్ష్మికిరణ్, మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ లక్ష్మీనారాయణ, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ లలితా దేవి, సుడా చైర్మెన్ జీవి.రామకృష్ణరావు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ పొన్నం అనిల్‌గౌడ్, ఏఎంసీ చైర్మెన్ రెడ్డవేణి మధు, కొత్తపల్లి మున్సిపల్ చైర్మన్ రుద్రరాజు, కార్పొరేటర్లు, కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



సీఎం కేసీఆర్ ప్రసంగాన్ని విద్యార్థులతో కలిసి వింటున్న ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు



విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతున్న మంత్రి



విద్యార్థుల నృత్య ప్రదర్శన

# చరిత్రను వక్రీకరిస్తున్న బీజేపీ..

- సెప్టెంబర్ 17పై పలు రాజకీయ పార్టీల హడావుడి
- తెలంగాణ రైతాంగ పోరాట వారసులు కమ్యూనిస్టులే..
- సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎస్.వీరయ్య



సెమినార్‌లో మాట్లాడుతున్న సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎస్.వీరయ్య

నవతెలంగాణ - కరీంనగర్

చరిత్రను చరిత్రగా చూడాలి తప్ప వాస్తవాలను వక్రీకరించిచడం సరికాదని.. బీజేపీ, ఆర్ఎస్ఎస్ చరిత్రను వక్రీకరిస్తున్నాయని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎస్.వీరయ్య అన్నారు. శుక్రవారం తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాల్లో భాగంగా ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఎంప్లాయీస్ యూనియన్ ఆధ్వర్యంలో యూనియన్ డివిజన్ ఉపాధ్యక్షుడు రాంమోహన్‌రావు అధ్యక్షత కరీంనగర్‌లో నిర్వహించిన సదస్సులో ముఖ్య అతిథిగా ఎస్.వీరయ్య హాజరై మాట్లాడారు. కమ్యూనిస్టులే నిజమైన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారసులని తెలిపారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం భూమికోసం.. భుక్తి కోసం.. వెట్టి చాకిరి విముక్తి కోసం కమ్యూనిస్టుల నాయకత్వంలో నాడు పోరాటం సాగిందన్నారు. నాడు భూస్వాములు, దొరలు హయాంలో మరి దారుణంగా వెట్టిచాకిరి, నిర్బంధశ్రమ ఉచితంగా సేవలు చేయించుకునేవారని తెలిపారు. రజాకార్లు వచ్చాక పరిస్థితి మరింత దారుణంగా తయారైందన్నారు. దున్నేవాడికే భూమి అనే నినాదంతో కమ్యూనిస్టుల నేతృత్వంలో భూపోరాటం కొనసాగిందని చెప్పారు. భూమి లేని నిరుపేదలకు లక్షల ఎకరాలు పంచిన ఘనత కమ్యూనిస్టులకే దక్కుతుందన్నారు. సెప్టెంబర్ 17ను తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో ఏమాత్రం సంబంధంలేని బీఆర్ఎస్ జాతీయ సమైక్యతా దినోత్సవంగా జరుపుతామని, బీజేపీ విమోచన దినోత్సవం పేరుతో, కాంగ్రెస్ విలీనం చేశామని రాజకీయపార్టీలు గతంలో ఎన్నడులేని విధంగా ఈ ఏడాది హడావుడి చేయడం విడ్డూరంగా ఉందన్నారు. కమ్యూనిస్టులు, చాకలి ఐలమ్మ స్ఫూర్తితో తెలంగాణ రైతాంగ పోరాటం ఉధృతంగా మారిందన్నారు. దొడ్డి కొమురయ్య తెలంగాణ రైతాంగ పోరాటం కోసం ప్రాణత్యాగం చేశారని తెలిపారు. ఆంధ్ర మహాసభ, కమ్యూనిస్టులు ఆనాడు బ్రిటీషర్లు, నిజాం, దేశ్‌ముఖ్‌లకు వ్యతిరేకంగా తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం చేశారని, దాని ఫలితంగానే హైదరాబాద్ సంస్థానం భారతదేశంలో విలీనం అయ్యిందన్నారు. అనంతరం సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వాసుదేవరెడ్డి మాట్లాడుతూ బీజేపీ దాని అనుబంధ సంఘాలు, ఆ పార్టీ ప్రజాప్రతినిధులు ప్రజల మధ్య విద్వేషాలను రెచ్చగొట్టి, విభజన రాజకీయాలు చేస్తున్నారని తెలిపారు. సంయుక్త కార్యదర్శి బసవేశ్వర్ వందన సమర్పణ చేశారు. ఈ సెమినార్‌లో ప్రధాన కార్యదర్శి వి.వామన్‌రావు, సీఐటీయూ, సీపీఐ(ఎం), బీఎస్ఎన్ఎల్, ఆర్టీసీ, రైతుసంఘాలు, మెడికల్ రిప్రజెంటేటివ్స్, లాయర్స్ యూనియన్, ఎస్ఎఫ్ఐ, డీవైఎఫ్ఐ, ఎల్ఐసీ డివిజన్ రీజినల్ ఆఫీస్ బ్రాంచ్1, బ్రాంచ్2 నాయకులు, సభ్యులు పాల్గొన్నారు.

# అంగన్వాడీల సమ్మె డిమాండ్లు నెరవేర్చాలి

**అధికారుల ఒత్తిడి దారుణం..**
**సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఎడ్ల రమేష్**



మాట్లాడుతున్న సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఎడ్ల రమేష్

నవతెలంగాణ - కరీంనగర్

అంగన్వాడీల సమ్మె డిమాండ్లు నెరవేర్చాలని సీఐటీయూ కరీంనగర్ జిల్లా కార్యదర్శి ఎడ్ల రమేష్ డిమాండ్ చేశారు. సమ్మెలో భాగంగా శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట, గీతా భవన్ చౌరస్తా మానవహారంలో ఆయన మాట్లాడుతూ.. అంగన్వాడీ సమ్మె రాష్ట్ర ప్రభుత్వం మోసపూరిత వాగ్దానాల వల్ల సమ్మె జరుగుతుందని, మంత్రి సత్యవతి రాథోడ్ ఇచ్చిన హామీ నీటిమూటలు కావటం వల్ల సమ్మె జరుగుతుందన్నారు. న్యాయమైన అంగన్వాడీ కార్యకర్తల కనీస వేతనం, పర్మినెంట్, పీఎఫ్, ఈఎస్ఐ తదితర డిమాండ్ల సాధన కోసం 5 రోజులుగా జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట అంగన్వాడీలు సమ్మె చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోకపోవడం దుర్మార్గమని అన్నారు. వెంటనే చర్చలు జరిపి పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు. సమ్మెపై దిగ్బంధాన్ని ప్రయోగించడం, అధికారుల వేధింపులు అంగన్వాడీలను తీవ్ర ఒత్తిడికి గురిచేస్తున్నాయని అన్నారు. ఆదిలాబాద్ జిల్లాలో రంబాబాయ్ అనే హెల్పర్ సమ్మె సందర్భంలో పొద్దున 9 గంటలకు తోటి అంగన్వాడీ టీచర్‌కు ఫోన్ చేసి సమ్మెకు వస్తున్నానని చెప్పింది, గ్రామ పంచాయతీ నుంచి తాళాలు ఇవ్వాలని అధికారులు బెదిరించారు, అధికారుల వేధింపుల వల్ల ఏం చేయాలో తేల్చుకోలేక ఆయమ్మ చనిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఆ కుటుంబానికి 10 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని, జేఏసీతో చర్చలు జరిపి అంగన్వాడీల న్యాయమైన డిమాండ్ల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి టేకుమల్ల సమ్మయ్య, సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు జి.ముకుందరెడ్డి, యూనియన్ జాక్ నాయకులు రజిత, డి.రజిత, తదితరులు పాల్గొన్నారు.

## అల్ఫోర్స్ 'గణేష్ కార్నివల్'



నవతెలంగాణ - కరీంనగర్

గణపతి పూజ చాలా విశిష్టమైందని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్‌రెడ్డి అన్నారు. స్థానిక వావిలాలపల్లిలోని అల్ఫోర్స్ స్కూల్ ఆఫ్ జెన్‌నెక్ట్స్‌లో వేడుకగా మట్టి గణపతే మహా గణపతి, వినాయక చవితి విశిష్టత అవగాహన కార్యక్రమం గణేష్ కార్నివాల్ నిర్వహించారు. పూలతో అలంకరించిన మట్టి గణపతికి పూజలు చేశారు. ఈ సందర్భంగా నరేందర్‌రెడ్డి మాట్లాడుతూ.. ప్రజలందరు పర్యావరణ హితంగా మెదలాలని కోరారు. ప్రతి ఒక్కరు ఉత్సవాలలో మట్టి గణపతిని ప్రతిష్ఠించి పర్యావరణ పరిరక్షకులుగా ఉండాలని పిలుపునిచ్చారు. విద్యార్థులు నృత్యాలు చాలా ఆకర్షింపచేశాయి. పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## బ్లీచింగ్ పౌడర్ చల్లి యువకుల నిరసన



నిరసన తెలుపుతున్న యువకులు

నవతెలంగాణ - కొత్తపల్లి

కొత్తపల్లి పట్టణంలో వివిధ వార్డుల యువకులు, కొంతమంది పెద్దలు పలు వార్డులో పారిశుధ్య నిర్వహణ సరిగ్గాల లేని ప్రాంతాల్లో శుక్రవారం బ్లీచింగ్ పౌడర్ చల్లి, దోమల నివారణ మందు పిచికారి చేసి నిరసన తెలిపారు. నీరు నిలిచిన చోట బురదగా మారి విపరీతంగా దోమలతో ఇబ్బంది పడుతున్నామని తెలిపారు. చింతల శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ కొత్తపల్లిలోని అన్ని వార్డులలో చాలాకాలంగా దోమలు, పందులు, కుక్కల బెడద చాలా ఉందన్నారు. చాలాసార్లు అధికారులు, నాయకుల దృష్టికి తీసుకెళ్లినా వారి నుండి ఎటువంటి స్పందన రాకపోవడంతో, శానిటేషన్ చేసి నిరసన వ్యక్తం చేశామన్నారు. అలాగే కొత్తపల్లి పట్టణంలో గవర్నమెంట్ మెడికల్ కాలేజ్ ఓపెన్ చేయడం చాలా సంతోషంగా ఉందని, కానీ అక్కడ ఓపెనింగ్ కార్యక్రమానికి మహిళా గ్రూప్ వాళ్లను బెదిరించి మీటింగ్‌కు రాకుంటే 200 నుండి 500 రూపాయలు జరిమానా విధిస్తామని తరలించారని ఆరోపించారు. అనుమల్ల చంద్రమౌళి, జేరిపోతుల వాసు, పెంటి రాజమౌళి, చిట్యాల శ్రీనివాస్, మేకల పోచమల్లు, ప్రింట్ శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

# సిరిసిల్లలో 'టెట్' పరేషాన్

- మధ్యాహ్నం రెండోపేపర్ ఒకదానికి బదులు మరొకటి అందజేత
- సుమారు గంట తరువాత తేరుకున్న అధికారులు
- మళ్లీ పేపర్ మార్చి అభ్యర్థులకు అదనపు సమయం ఇచ్చిన వైనం
- గందరగోళం నడుమ నిర్వహించిన టెట్ రద్దు చేయాలని అభ్యర్థుల డిమాండ్
- ఓఎంఆర్ షీట్‌లో వైటనర్ వాడినా ఆందోలన చెందవద్దు : డీఈఓ ప్రకటన
- మిగతా జిల్లాలో ప్రశాంతంగా ముగిసిన టీచర్ ఎలిజిబులిటీ టెస్ట్



ఆందోళన చేస్తున్న అభ్యర్థులకు నచ్చజెబుతున్న అధికారులు, పోలీసులు

నవతెలంగాణ - కరీంనగర్ ప్రాంతీయ ప్రతినిధి/ సిరిసిల్ల క్రైం

తెలంగాణ టీచర్ ఎలిజిబులిటీ టెస్ట్ (టీఎస్ టెట్) పరీక్ష ఒక్క సిరిసిల్లమినహా మిగతా జిల్లాల్లో ప్రశాంతంగా ముగిసింది. సిరిసిల్ల జిల్లా కేంద్రంలో పలు కేంద్రాల్లో మధ్యాహ్నం నిర్వహించిన పరీక్షా సమయంలో ఇవ్వాల్సిన బుక్‌లెట్‌కు బదులు వేరే ప్రశ్నపత్రం ఇచ్చారు. గంట తరువాత విషయం తెలుసుకుని తేరుకున్న అధికారులు హడావిడిగా పేపర్ మార్చారు. అప్పటికే ఓఎంఆర్ షీట్ నింపి, పలు ప్రశ్నలకు జవాబులు రాయగా.. మధ్యలో ప్రశ్నపత్రం మార్చడంతో అభ్యర్థులు గందరగోళానికి, అసహనానికి గురయ్యారు. పరీక్ష సమయం గడువు పెంచినా అధికారులు చేసిన తప్పిదానికి పరీక్షనురద్దు చేయాలని పలు విపక్షపార్టీలు, అభ్యర్థులతో కలిసి ఆందోళనకు దిగారు. పోలీసులు అభ్యర్థులకు నచ్చజెప్పి ఆందోళన చేసిన పలుపార్టీల నాయకులను అరెస్టు చేశారు. మరోవైపు మిగతా కరీంనగర్, పెద్దపల్లి, జగిత్యాల జిల్లాలో టెట్ ప్రశాంతంగా ముగిసింది.

కరీంనగర్ జిల్లాలో 41 పరీక్షా కేంద్రాల్లో నిర్వహించిన పేపర్-1 పరీక్షకు 9646 మంది అభ్యర్థులకుగాను 7811 మంది హాజరయ్యారు. మధ్యాహ్నం నిర్వహించిన పేపర్-2 పరీక్షకు 8836 మందికిగాను 8191 మంది హాజరయ్యారు. ఈ పరీక్షకు 7 మంది ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు, డీఈఓ 8 కేంద్రాలను తనిఖీ చేశారు. రాష్ట్ర పరిశీలకులు విజయలక్ష్మీబాయి 5 కేంద్రాలను సందర్శించారు. సిరిసిల్ల జిల్లాలో 15 కేంద్రాల్లో పేపర్ -1కు 3378 మంది అభ్యర్థులకుగాను 2768 మంది హాజరవగా 610 పరీక్ష రాయలేదు. పేపర్-2 పరీక్షకు 2937 మంది అభ్యర్థులకుగాను 2757 మంది పరీక్ష రాశారు. 180 మంది గైర్హాజరయ్యారు. జగిత్యాల జిల్లాలో పేపర్-1 పరీక్షకు 5973 మందికిగాను 4867 మంది పరీక్ష రాయగా 1106 గైర్హాజరయ్యారు. పేపర్-2 పరీక్షకు 5369 మంది అభ్యర్థులకుగాను 5016 మంది పరీక్షకు హాజరవ్వగా 353 మంది గైర్హాజరయ్యారు.

### ఒకవైపు మెడికల్‌కాలేజీల ప్రారంభం.. మరోవైపు టెట్ నిర్వహణ...

శుక్రవారం కరీంనగర్, రాజన్నసిరిసిల్ల జిల్లాలో మెడికల్‌కాలేజీలను ముఖ్యమంత్రి కేసీఆర్ హైదరాబాద్ నుంచే వర్చువల్‌పద్ధతిలో ప్రారంభించినప్పటికీ ఆయా జిల్లా కేంద్రాల్లో ప్రారంభసభ, ర్యాలీలు, ఇతర కార్యక్రమాలు నిర్వహించారు. పోలీసు బందోబస్తు, నిర్వహణకు పెద్దఎత్తున అటువైపే వెళ్లారు. మిగతా శాఖల అధికారులు మంత్రులు కేటీఆర్, గంగుల కమలాకర్ కార్యక్రమాలకు వెళ్లారు. ఇక విద్యాశాఖనే మూడు రోజుల ముందు నుంచే టెట్ నిర్వహణ కోసం పకడ్బందీ ఏర్పాటు రెండు జిల్లాల్లో చేసింది. మెడికల్‌కాలేజీ ప్రారంభం సందర్భంగా అభ్యర్థులు ట్రాఫిక్‌జామ్‌ను దృష్టిలో ఉంచుకుని పరీక్షా సమయానికి గంట ముందుగానే కేంద్రానికి రావాలని తెలిపారు. ఇంతవరకూ బాగానే ఉన్నా రాజన్నసిరిసిల్ల జిల్లాలో అధికారులు తప్పటడుగులు వేశారు. మధ్యాహ్నానం ఇవ్వాల్సిన ప్రశ్నపత్రానికి బదులు మరొక సెట్ ఇవ్వడం, అది మారిందనే విషయం కొంత ఆలస్యంగా తెలవడం, దాన్ని సరిదిద్దుకునేందుకు మరింత సమయం తీసుకోవడం అక్కడ పరీక్ష రాసిన అభ్యర్థులను గందరగోళానికి గురి చేసింది.

### ఓఎంఆర్ షీట్‌లో వైటనర్ వాడినా ఆందోలన చెందవద్దు

**సిరిసిల్ల జిల్లా విద్యాధికారి రమేష్ కుమార్ ప్రకటన**

'రాజన్న సిరిసిల్ల జిల్లాలో శుక్రవారం టెట్-2023 పరీక్ష 15 కేంద్రాలలో జరిగింది. మధ్యాహ్న జరిగిన పరీక్షలో ప్రశ్నాపత్రం ఆలస్యంగా ఇవ్వడం వల్ల ఎవరైతే జవాబు పత్రం ఓఎంఆర్ షీట్లో వైటనర్ వాడినారో వారు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు.'అని జిల్లా విద్యాధికారి రమేష్‌కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆ ఓఎంఆర్ షీట్‌ను వ్యాలిటీగా పరిగణిస్తారని తెలిపారు. ఎలాంటి ఇబ్బంది లేదని రాష్ట్ర ఉన్నతాధికారులతో మాట్లాడి ఈ నిర్ణయం తీసుకున్నామని స్పష్టం చేశారు.

## రామడుగు బ్రిడ్జికి తాత్కాలిక మరమ్మతులు



నవతెలంగాణ - రామడుగు

ఇటీవల కురిసిన భారీ వర్షాలకు రామడుగు పురాతన బ్రిడ్జిపై పెద్ద గుంతలేర్పడి ప్రమాదకరంగా మారింది. దీంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కుంటున్నారు. సర్పంచ్ పంజాల ప్రమీలజగన్‌గౌడ్ మొరంతో చదునుచేసి గుంతలను పూడ్చివేసి రాకపోకలకు ఇబ్బందులు కలుగకుండా చేశారు.

## ఇంజినీరింగ్ అధికారులకు ఘన సన్మానం



డీఈఈ లచ్చయ్యను సన్మానిస్తున్న సర్పంచులు

నవతెలంగాణ - గంగాధర

గంగాధర మండల కేంద్రంలో శుక్రవారం ఇంజినీరింగ్ డేను ఘనంగా జరుపుకున్నారు. మండలంలో పని చేస్తున్న డీఈఈ లచ్చయ్య, ఏఈ రమేశ్‌తోపాలు పలువురికి సర్పంచ్‌లు శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. సర్పంచ్‌లు మడ్లపల్లి గంగాధర్, కంకణాల విజేందర్‌రెడ్డి, వేముల దామోధర్, ఆకుల శంకర్, ఎంపీటీసీ అట్ల రాజిరెడ్డి, బీఆర్ఎస్ నాయకుడు ఆకుల మధుసూదన్ పాల్గొన్నారు.

### గ్రామాల్లో దోమల నివారణకు ఫాగింగ్

**నవతెలంగాణ - గంగాధర :** గంగాధర మండలంలోని గ్రామ గ్రామాన పెరిగిన దోమల బెడద నివారణకు ఆయా గ్రామాల పారిశుధ్య, జీపీల సిబ్బంది ప్రత్యేక రసాయనంతో ఫాగింగ్ చేశారు. వర్షాల ప్రభావంతో గ్రామాల్లో విష జ్వరాలు, దగ్గు, జలుబు వంటి పలు రకాల వ్యాధుల ప్రబలుతున్నాయని గ్రహించిన సర్పంచ్‌లు దోమల నివారణకు ఫాగింగ్ చేయించారు.

## మార్కెట్‌కు మూడు రోజులు సెలవులు

**నవతెలంగాణ - జమ్మికుంట :** జమ్మికుంట వ్యవసాయ మార్కెట్‌కు వరుసగా మూడు రోజులు సెలవులు ప్రకటించినట్లు వ్యవసాయ మార్కెట్ కార్యదర్శి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. శని, ఆదివారాలు మార్కెట్‌కు సాధారణ సెలవులు కాగా సోమవారం వినాయక చవితి సందర్భంగా సెలవులు ప్రకటించినట్లు తెలిపారు. తిరిగి ఈ నెల 19న మార్కెట్ పునః ప్రారంభం అవుతుందని..రైతులు గమనించి సహకరించాలని మార్కెట్ కార్యదర్శి గుగులోతు రెడ్డి తెలిపారు. శుక్రవారం మార్కెట్‌కు 649 క్వింటాళ్ల 38 వాహనాలలో పత్తి విక్రయానికి రాగా క్వింటాల్‌కు గరిష్ట ధర 7350, మోడల్ ధర 7300, కనిష్ట ధర 7250 పలికింది. అలాగే కాటన్ బ్యాగ్స్ లలో 13 క్వింటాళ్ల పదిమంది రైతులు విక్రయానికి తీసుకురాగా గరిష్ట ధర 7000, మోడల్ ధర 6300, కనిష్ట ధర 5000 పలికినట్లు కార్యదర్శి తెలిపారు.

## గర్రెపల్లి మోడల్ స్కూల్ విద్యార్థినులకు బహుతులు ప్రదానం

**నవతెలంగాణ-సుల్తానాబాద్ రూరల్ :** రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో బ్యాంకింగ్ రంగం పట్ల అవగాహన కల్పించడం కోసం పబ్లిక్ సెక్టార్ బ్యాంకు వారు "ఫైనాన్సియల్ లీటరసీ" అనే అంశంపై హైస్కూల్ విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో మండల స్థాయిలో ద్వితీయ బహుమతి గర్రెపల్లి మోడల్ స్కూల్ విద్యార్థిని దాసరి శరణ్య, ఆవుల సహస్రలకు కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, అడిషనల్ కలెక్టర్ అరుణ చేతుల మీదుగా రూ.2వేల డీడీ రూపంలో ఇద్దరికీ రూ.4వేలు అందజేశారు. ఈ కార్యక్రమంలో గైడ్ మల్లెతుల కుమారస్వామి, గర్రెపల్లి మోడల్ స్కూల్, జూనియర్ కాలేజ్ ప్రిన్సిపాల్ అరువ రఘునాథ్ పాల్గొన్నారు.


విద్యార్థులకు నగదు ప్రోత్సాహాన్ని అందిస్తున్న కలెక్టర్ ముజామిల్ ఖాన్

## జిల్లాకే ఆదర్శం గర్రెపల్లి గ్రామపంచాయతీ

**నవతెలంగాణ- సుల్తానాబాద్ రూరల్ :** మండలంలోని గర్రెపల్లి గ్రామపంచాయతీ రాష్ట్ర స్థాయి అవార్డు సాధించి పెద్దపెల్లి జిల్లాకే ఆదర్శంగా నిలిచిందని ఎంపీపీ బాలాజీ రావు అన్నారు. రాష్ట్ర స్థాయిలో గర్రెపల్లి గ్రామ పంచాయతీ స్వచ్ఛ సర్వేక్షన్ అవార్డు పొందిన సందర్భంగా మండల కార్యాలయంలో ఎంపీపీ బాలాజీ రావు ఆధ్వర్యంలో గర్రెపల్లి గ్రామ పంచాయతి సర్పంచ్ వీరగోని సుజాత రమేష్ గౌడ్ , పంచాయతీ కార్యదర్శిని సన్మానించడం సన్మానించారు.ఈ కార్యక్రమంలో వైఎస్ ఎంపీపీ కోట స్వప్న రామిరెడ్డి,ఎంపీటీసీలు ఎర్రం విజయ రమణారెడ్డి, ఫకీర్ యాదవ్ , ఎంపీడీఓ శశికళ, ఎంపీఓ ఫయాజ్ లతోపాటు తదితరులు పాల్గొన్నారు.


సర్పంచ్ దంపతులను సన్మానిస్తున్న ఎంపీపీ, ఎంపీటీసీలు

## నిరుపేద కుటుంబానికి ఆర్థిక సాయం

**నవతెలంగాణ-ధర్మారం :** మండలంలోని నర్సింగాపూర్ గ్రామానికి చెందిన నిరుపేద వడకాపురం మల్లేశం అనారోగ్యంతో మృతి చెందగా, కొలుముల దామోదర్ యాదవ్ ఫౌండేషన్ ద్వారా రూ.5వేల ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సురకంటి శ్రీనివాస్ రెడ్డి, కొలుముల దామోదర్ యాదవ్ ఫౌండేషన్ సభ్యులు గుండేటి సత్తయ్య, ఇంచార్జ్ వేల్పుల నాగరాజు, సర్పంచ్ సురకంటి శ్రీనివాస్ రెడ్డి, చల్ల కుమార్, తోట కొమురయ్య, బద్దం గంగారెడ్డి, మద్దికుంట అంజయ్య, గుండేటి సత్తయ్య, తదితరులు పాల్గొన్నారు.

## మండల యువజన కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా మారుతీ

**నవతెలంగాణ- మల్యాల :** మండలంలోని కొండగట్టు గ్రామానికి చెందిన కొలకాని మారుతీని మండల యువజన కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నియమితు లయ్యారు. జిల్లా అధ్యక్షుడు గుండ మధు, నియోజకవర్గం యూత్ ఇన్‌చార్జి ముత్యం శంకర్, మండల యూత్ అధ్యక్షుడు నేరెళ్ల సతీష్‌రెడ్డి ఆధ్వర్యంలో నియమించారు. నియామక పత్రాన్ని మేడపల్లి సత్యం మరుతీకి అందజేశారు. తన నియామకానికి సహకరించిన మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి, చొప్పదండి కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి మేడిపల్లి సత్యం, పార్టీ మండల అధ్యక్షుడు దొంగ ఆనందరెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

### మంత్రి ఈశ్వర్ కుమార్తె నందిని

**నవతెలంగాణ-పెగడపల్లి :** ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని, బీఆర్ఎస్ గెలుపునకు కృషి చేయాలని మంత్రి కొప్పుల ఈశ్వర్ కుమార్తె నందిని అన్నారు. పెగడపల్లి మండల కేంద్రంలోని వెల్మ సంక్షేమ సంఘం ఆవరణలో బీఆర్ఎస్ పార్టీ యువజన విభాగం మండల అధ్యక్షుడు సొల్లేటి సంతోష్‌కుమార్ అధ్యక్షతన యువజన సంఘాల ఆత్మీయ సమ్మేళనం శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆమె మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత ఉద్యోగాలు నియమకాల్లో యువతకు ఎల్ఎం కొప్పుల ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత శిక్షణ ఇచ్చినట్టు చెప్పారు. ప్రజల కోసమే ఎల్లప్పుడు తపించే నాయకుడు కొప్పుల ఈశ్వర్ అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ యూత్ అధ్యక్షుడు సొల్లేటి సంతోష్‌కుమార్, ప్రధాన కార్యదర్శి రాజశేఖర్‌గౌడ్, ఉపాధ్యక్షులు మనోహర్, శ్రీనివాస్, తొట్లకుమార్, శేనల్ల అరుణ్, ఏఎంసీ వైస్ చైర్మన్ రాజు ఆంజనేయులు, తోట మహేందర్, తిరుపతి, షకీల్, శేఖర్ నాయక్, విజయ్ యాదవ్, 23 గ్రామాల అధ్యక్షుడు తదితరులు పాల్గొన్నారు.


యువత ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న నందిని

## అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ఆర్ల నాగరాజు

**నవతెలంగాణ-మంథని :** అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా మంథని మండలం సూరయ్యపల్లి గ్రామానికి చెందిన ప్రముఖ న్యాయవాది, అంబేద్కర్ వాది ఆర్ల నాగరాజును ఆ సంఘం నాయకులు ఏక గ్రీవంగా ఎన్నుకున్నారు. జే.బీ.రాజు చేతుల మీదుగా నియామక పత్రం శుక్రవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి నాగరాజు, కార్య నిర్వాహక కార్యదర్శులు మహేందర్, రాకేష్, కోశాధికారి ప్రవీణ్, పాల్గొన్నారు.

## మంథని డిపో ఎదుట ఉద్యోగుల ధర్నా

**నవతెలంగాణ-మంథని :** రాష్ట్ర జేఏసీ పిలుపులో భాగంగా మంథని డిపో ఎదుట ఉద్యోగులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ డిపో కార్యదర్శి రాపెల్లి రాజయ్య మాట్లాడుతూ.. ప్రభుత్వంలో విలీనానికి ముందే 2017,2021 పేస్కేల్స్ అమలు చేయాలని, అదే విధంగా 2013 పిఆర్సికి సంబంధించి బాండ్ డబ్బులు ఇప్పించాలని ఆయన కోరారు. అదే విధంగా సిసిఎస్ డబ్బులు వడ్డీతో సహా చెల్లించాలని, ఎస్ఆర్బిఎస్,ఎస్బిటి,పిఎఫ్ బకాయి డబ్బులు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మంథని ఆర్టీసీ జేఏసీ నాయకులు పల్లెర్ల ఆంజనేయులు, రాజయ్య,ప్రవీణ్ పాల్గొన్నారు.


ఆర్టీసీ డిపో గేటు ముందు ధర్నా నిర్వహిస్తున్న ఆర్టీసీ ఉద్యోగులు

## పలు పార్టీల అగ్రకుల నేతల దిష్టి బొమ్మలు దహనం

**నవతెలంగాణ-మంథని :** మంథని ప్రధాన చౌరస్తాలో బీఆర్ఎస్, బిజెపి, కాంగ్రెస్ ,పలు అగ్రకుల నేతల దిష్టి బొమ్మలను ధర్మ సమాజ్ పార్టీ ప్రతిపాదిత ఎమ్మెల్యే అభ్యర్థి చిట్యాల శ్రీనివాస్‌దహనం చేశారు. ఏడు శాతం లేని అగ్రకులాలకు నాయకత్వం వహించే అర్హత లేదని, తక్షణమే అగ్రకుల నేతలు తమ పార్టీల అధ్యక్ష పదవులకు రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ డీఎస్పీ పార్టీ నాయకులు కోరాళ్ల శ్యామ్, పేట మహేష్, రవీందర్, శ్రీకాంత్, రమేష్, పులిరాజు, శ్రీధర్, ప్రణీత్ సుశాంత్, నవీన్, మహేష్ తదితరులు ఉన్నారు.


దిష్టిబొమ్మ దగ్ధం చేస్తున్న ధర్మ సమాజ్ పార్టీ నాయకులు

## సైబర్ నేరాలపై బుర్రకథతో అవగాహన

**నవతెలంగాణ-బుగ్గారం :** తెలంగాణ గ్రామీణ బ్యాంక్ బుగ్గారం శాఖ మేనేజర్ బందిల గిరిబాబు అధ్వర్యంలో గ్రామ పంచాయతీ ఆవరణలో బుర్ర కథ ద్వారా సైబర్ నేరాల ప్రజలకు అవగాహన కల్పించారు. సైబర్ నేరాలపై, బ్యాంక్ పథకాలు,నాబార్డ్ పథకాలు,పొదుపు సంఘాలు, రుణాలు, బీమా, పావలా వడ్డీ రుణాలు,సకాలంలో ఋణాల చెల్లింపులతో కలిగే లాభాలు,తదితర అంశాలపై నాటక రూపకంలో మాజిక్ రూపకంలో విభూతి బ్రదర్ కల్చరల్ సొసైటీ ప్రతినిధులు చిరంజీవి జయశంకర్ వివరించారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ మేనేజర్ బందిల గిరిబాబు, బ్యాంక్ క్యాషియర్ శ్రీనివాస్,మహిళా సంఘాల కో ఆర్డినేటర్ శ్రీనివాస్, రమేష్,గ్రామ సర్పంచ్ మూల సుమలత- శ్రీనివాస్ గౌడ్,మహిళా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.



# 5వ రోజుకు చేరుకున్న అంగన్‌వాడీల సమ్మె

**నవతెలంగాణ-పెగడపల్లి :** అంగన్‌వాడీ ఉద్యోగులను క్రమబద్ధకరించి సమస్యలు పరిష్క రించాలని పెగడపల్లి మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాల యం ఎదుట అంగన్‌వాడీ సిబ్బంది చేస్తున్న సమ్మె 5వ రోజుకు చేరుకుంది. అంగన్‌వాడీ ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు జయప్రద, సత్యమ్మ, మనెమ్మ, సరోజ తదితరులు పాల్గొన్నారు.


పెగడపల్లి సమ్మెలో కూర్చొన్న అంగన్ వాడీలు,

**నవతెలంగాణ-బుగ్గారం :** మండల కేంద్రంలో సమ్మె చేస్తున్న అంగన్‌వాడీలకు శుక్రవారం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ సంఘీ భావం తెలిపారు. నిరుపేద గర్భిణుల, బాలింతలు, చిన్నారులకు పౌష్టికాహారం అందిస్తున్న అంగన్‌వాడీల న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సీగిరి అంజిత్‌కుమార్, కొడిమ్యాల రాజన్న, నగునూరి వెంకన్న, అంగన్వాడీ టీచర్లు, ఆయాలు,తదితరులు పాల్గొన్నారు.

**నవతెలంగాణ-మెట్‌పల్లి :** అంగన్‌వాడీ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని, వారిని ప్రభుత్వ ఉద్యోగులుగా పరిగనించాలని పలువురు పార్టీల నాయకులు ప్రభుత్వానికి సూచించారు.శుక్రవారం మెట్ పల్లిలో అంగన్వాడీ ఉద్యోగుల సమ్మెకు బిజేపీ నాయకురాలు ఇబ్రహీంపట్నం మండలం మాజీ జడ్పీటీసీ జె.ఎస్ సునీతదేవి, తెలంగాణ జన సమితి నాయకుడు కంతి మోహన్ రెడ్డిలు సంఘీభావం ప్రకటించారు.


బుగ్గారంలో...


మెట్‌పల్లిలో...

## జడ్పీ చైర్మన్, ఎమ్మెల్యే పేదల వైద్యం గాలికొదిలేశారు

### బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చంద్రుపట్ల సునీల్ రెడ్డి

**నవతెలంగాణ-మంథని :** పెద్దపల్లి జెడ్పీ చైర్మన్ పుట్ట మధు, ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు పేదల వైద్యాన్ని గాలికొదిలేశారని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చంద్రుపట్ల సునీల్‌రెడ్డి ఆరోపించారు. శుక్రవారం మంథని పట్టణంలోని సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని స్థానిక నాయకులతో కలిసి పరిశీలించారు. పలువురు రోగులను పరామర్శించి, అందుతున్న సేవలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. మంథని ప్రాంతం నుంచి ప్రధానిగా, స్పీకర్‌గా, మంత్రిగా, జడ్పీ చైర్మెన్‌గా పదవులు అనుభావించిన వారు ఉన్నారని, కానీ ప్రజల కోసం అన్ని వసతులతో కూడిన ఆస్పత్రిని కట్టించలేకపోయ్యారని ఆరోపించారు. గత ఎన్నికల్లో నియోజకవర్గ కేంద్రాల్లో వంద పడకల సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ కట్టిస్తామని చెప్పిన సీఎం కేసీఆర్, ఆహామీని అమలు చేయలేదని విమర్శించారు. ప్రస్తుతం ఉన్న ఆస్పత్రి భవన శిథిలావస్థకు చేరిన పాలకులు పట్టించుకోవడం లేదని ఆరోపించారు. ఆయన వెంట జిల్లా అధికార ప్రతినిధి పోతారవేణి క్రాంతి కుమార్,అసెంబ్లీ కో కన్వీనర్ నాంపల్లిరమేష్,పట్టణ అధ్యక్షులు బూడిద తిరుపతి,పట్టణ ఇంచార్జ్ సబ్బని సంతోష్, రామగిరి ఇంచార్జ్ ఎడ్ల సదశివ్,ప్రధాన కార్యదర్శి ఎడ్ల సాగర్ పాల్గొన్నారు.


ప్రభుత్వ ఆసుపత్రిని పరిశీలించిన సునీల్ రెడ్డి

## కాంగ్రెస్ పాలనలో మహిళలకు రక్షణ

### జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తాటిపర్తి విజయ లక్ష్మీ దేవేందర్ రెడ్డి

**నవతెలంగాణ-జగిత్యాలటౌన్ :** జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరా భవన్‌లో మహిళా కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవాన్ని జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తాటి పర్తి విజయ లక్ష్మి దేవేందర్ రెడ్డి అధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ జెండా ఎగురేశారు అనంతరం కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా మహిళా కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి తాటిపర్తి శోభారాణి మాట్లాడుతూ.. తెలంగాణ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా సోనియాగాంధీ తెలంగాణ ఏర్పాటు చేశారన్నారు. ప్రజలకు మంచి పాలన కావాలంటే కాంగ్రెస్ గెలిస్తేనే సాధ్యం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు శోగ్రాభీ, కోడిమ్యాల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు రాజేశ్వరి, పులి సునీత, తోపారపు లావణ్య, మౌనిక, సాగరిక తదితరులు పాల్గొన్నారు.



## బడుగులకు రాజ్యాధికారం మీ భిక్ష కాదు

### అంబేద్కర్ రాజ్యాంగం కల్పించిన మా హక్కు

### బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ భోగ శ్రావణి

**నవతెలంగాణ-జగిత్యాలటౌన్ :** బడుగులకు రాజ్యాధికారం బీఆర్ఎస్, కాంగ్రెస్‌ల భిక్ష కాదని, అంబేద్కర్ కల్పించిన హక్కు అని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు భోగ శ్రావణి స్పష్టం చేశారు. జగిత్యాల రూరల్ మండలం కండ్లపెల్లికి చెందిన 25 మంది యువకులు శుక్రవారం బీజేపీలో చేరగా వారికి కుండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం శ్రావణి మాట్లాడుతూ..కవిత వెనుక గోతులు తవ్వుతూ ఆమె ఓటమికి ఎమ్మెల్యే కారణమయ్యారని ఆరోపించారు. ఢిల్లీ లిక్కర్ స్కామ్‌లో కవిత నిర్వాకంతో రాష్ట్రంలో మహిళలు తలెత్తుకోలేని పరిస్థితి ఉందన్నారు. ఎన్నికల నేపథ్యంలో బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల నాయకులు బడుగులపై ముసలి కన్నీరు కారుస్తూ మరోసారి తమ పబ్బం గడుపుకునే కుట్రలకు తెరలేపారని ఆరోపించారు. జగిత్యాల పట్టణ బిజెపి అధ్యక్షులు వీరబతిని అనిల్, జగిత్యాల రూరల్ మండలం అధ్యక్షులు నలువాల తిరుపతి, జగిత్యాల పట్టణ బిజెపి జనరల్ సెక్రెటరీ ఆముద రాజు, జగిత్యాల జిల్లా మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శి సాంబారి కళావతి, జిల్లా కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న భోగ శ్రావణి

## సీసీ రోడ్డు నిర్మాణానికి భూమి పూజ

**నవతెలంగాణ-ఇబ్రహీంపట్నం :** ఇబ్రహీంపట్నం మండలంలోని వేముల కుర్తి గ్రామంలో మల్లన్న స్వామి ఆలయం వద్ద సీసీ రోడ్డు నిర్మాణానికి గ్రామ సర్పంచ్ సున్నం నవ్యశ్రీ భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఆసతి పెద్దరాజం, గ్రామాభివృద్ధి శాఖ కమిటీ చైర్మన్ అందుగుల నాగేష్, నాయకులు సున్నం సత్యం, దేశెట్టి రాజరెడ్డి, చాట్ల రమేష్, నలిమేల రాజం,వార్డు సభ్యులు బస మల్లేశ్,బుర్రి ముత్యం,రాదరపు ప్రభాకర్,చాట్ల అరుణ,పంచాయతీ కార్యదర్శి గుడురు శ్రీకాంత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


భూమి పూజ చేస్తున్న సర్పంచ్

## వైద్యాధికారికి సన్మానం

**నవతెలంగాణ-ఇబ్రహీంపట్నం :** ఇబ్రహీంపట్నం ఆరోగ్య ప్రాథమిక కేంద్రంలో వైద్యాధికారిగా బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ ఉదయ్ ప్రసాద్‌ను ఆరోగ్య సిబ్బంది ఘనంగా మర్యాదపూర్వకంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ విజయభాస్కర్, ఫార్మసిస్ట్ ఉదయ్ ప్రసాద్, పీహెచ్ఎస్ హేమ, ఎంపీహెచ్ ఈ ఓ కృపాకర్, ఆల్ ఎమ్మెల్‌హెచ్‌పీలు సీనియర్ అసిస్టెంట్ విజయరాణి పాల్గొన్నారు.


డాక్టరును సన్మానిస్తున్న సిబ్బంది

## సౌచాలయాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

**నవతెలంగాణ-జగిత్యాలటౌన్ :** జగిత్యాల పట్టణ పురానిపేట్ హైస్కూల్‌లో పట్టణ ప్రగతి నిధులు రూ.5 లక్షలతో నిర్మించిన సౌచాలయాన్ని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఇంఛార్జి మున్సిపల్ చైర్మన్ గోలి శ్రీనివాస్, కౌన్సిలర్లు పులి రమ, కుసరి అనిల్, కూతురు రాజేష్, ప్రిన్సిపల్స్ లు రాజయ్యా, అనిల్, పట్టణ యూత్ అధ్యక్షులు గిరి, పట్టణ పార్టీ ఉపాధ్యక్షులు దుమల రాజకుమార్, ఎస్టి సెల్ అధ్యక్షులు శ్రీరామ్ బిక్షపతి, నాయకులు కొలగాని సత్యం, మహేందర్ రావు, యూత్ నాయకులు కూతురు శేఖర్, వంశి బాబు, పాఠశాల సిబ్బంది శేకర్, జమున, విద్యార్థులు, పేరెంట్స్, తదితరులు పాల్గొన్నారు.

## అన్ని కుల సంఘాల అభివృద్ధికి కృషి

**నవతెలంగాణ-మెట్‌పల్లి :** తెలంగాణలోని అన్ని కులసంఘాల అభివృద్ధికి కృషి చేస్తోందని ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు అన్నారు. శుక్రవారం పట్టణంలోని ముదిరాజ్ సంఘ భవనంలో కుల పెద్దలతో సమావేశం నిర్వహించారు. సీఎం కేసీఆర్ తెలంగాణ అభివృద్ధికి ఎంతో కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. కోరుట్ల ఎమ్మెల్యేగా కల్వ కుంట్ల సంజయ్‌కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మెన్ చంద్రశేఖర్‌రావు, డాక్టర్ సత్యనారాయణ. ముదిరాజ్ సంఘ సభ్యులు పాల్గొన్నారు.


సమావేశంలో ఎమ్మెల్యే విద్యాసాగర్ రావు

## ఉత్తమ ఉపాధ్యాయుడికి సన్మానం

**నవతెలంగాణ-ఓదెల :** ఓదెల మండలం పిట్టల ఎల్లయ్యపల్లి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయుడిగా పని చేస్తున్న మాధవచారి ఉత్తమ ఉపాధ్యాయుడిగా అవార్డు పొందాడు. ఈ సందర్భంగా ఉపాధ్యాయుడిని గ్రామస్తులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పిట్టల సరిత రవికుమార్, ఉపసర్పంచ్ సరోజన ఐలయ్య, గ్రామ కార్యదర్శి చంద్రశేఖర్,వార్డు సభ్యులు, దాతలు యాదగిరి సమ్మయ్య, రమేష్, తోటి ఉపాధ్యాయురాలు సుమలత, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.


మాధవాచారి ని సన్మానిస్తున్న గ్రామ ప్రజలు

## సర్పంచ్ దంపతులకు సన్మానం

**నవతెలంగాణ-ఇబ్రహీంపట్నం :** జగిత్యాల జిల్లా స్థాయిలో ఇబ్రహీంపట్నం గ్రామ పంచాయతీ స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ్ 2023 అవార్డు అందుకున్న సందర్భంగా గ్రామ సర్పంచ్ నేమురి లత సత్యనారాయణ ఉప సర్పంచ్ గూడ రాంరెడి గ్రామస్తులు సన్మానించారు. ప్రజల సహకారంతో గ్రామాన్ని మరింత అభివృద్ధి చేస్తామని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ బద్దం గోపి, రైతు జిల్లా అధ్యక్షులు నల్ల రమేష్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు రెబ్బటి రాజేందర్ యాదవ్, ఉత్సవ కమిటీ అధ్యక్షులు కల్లెడ రాజశేఖర్ పాల్గొన్నారు.


సర్పంచ్ దంపతులకు సన్మానం

## అర్యవైశ్య సంఘ అధ్యక్షుడికి సన్మానం

**నవతెలంగాణ-ఇబ్రహీంపట్నం :** మెట్‌పల్లి పట్టణ అర్యవైశ్య సంఘ అధ్యక్షుడిగా ఎన్నికైన మైలరపు రాంబాబును మాజీ ఎంపీపీ నెరెళ్ళ దేవేందర్, బర్దిపుర్ సర్పంచ్ సంఘం సాగర్, నాయకులు పెంట లింబద్రి, అరె రమేష్ సన్మానించారు.



## ప్రశాంతంగా ముగిసిన టెట్

**నవతెలంగాణ-పెద్దపల్లి :** పెద్దపల్లి జిల్లాలో టెట్ పరీక్ష ప్రశాంతంగా ముగిసిందని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించారు. జిల్లాలో 4 వేల 909 మంది అభ్యర్థులు టెట్ పరీక్ష రాసేందుకు జిల్లాలో 11 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. జిల్లా వ్యాప్తంగా ఉదయం టెట్ పరీక్షకు 2 వేల 553 మంది అభ్యర్థులకు గాను 2 వేల 15 మంది అభ్యర్థులు హాజరు కాగా, 538 మంది గైర్హాజరు అయ్యారని, ఉదయం మొత్తం 78.93 శాతం హాజరు నమోదు జరిగిందని తెలిపారు. టెట్ పరీక్ష మధ్యాహ్నం పేపర్‌కు జిల్లాలో 2 వేల 356 మంది అభ్యర్థులకు గాను 2 వేల 139 మంది అభ్యర్థులు హాజరు కాగా, 217 మంది గైర్హాజరు అయ్యారని, మధ్యాహ్నం మొత్తం 90.78 శాతం హాజరు నమోదు జరిగిందని తెలిపారు.

## పార్లమెంట్‌లో ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశ పెట్టాలి

**నవతెలంగాణ-మంథని :** ఈ నెల 18 నుంచి జరిగే పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశ పెట్టాలని తెలంగాణ లేబర్ పార్టీ మంథని నియోజకవర్గ ఇన్‌చార్జి ఇరుగురాల సంతోష్ న్యాయవాది డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ కోసం నిరాహార దీక్ష చేస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులకు శుక్రవారం ఆయన సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు మంథని చందు, ఎంఆర్పీఎస్ నాయకులు, కల్వల లక్ష్మయ్య పాల్గొన్నారు.


దీక్ష చేపట్టిన ఎమ్మార్పీఎస్ నాయకులు

## భూ నిర్వాసితులతో అధికారుల సమావేశం

**నవతెలంగాణ- మంథని :** కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో భాగంగా అన్నారం బ్యారేజ్ వాటర్ లెవెల్‌తో ముంపునకు గురయ్యే 33.35 గుంటల భూమికి సంబంధించి ముంపు గ్రామాల రైతులు, భూ నిర్వాసితులతో మంథని ఆర్డీవో హనుమాన్ నాయక్ విచారణ చేపట్టారు. ఈ విచారణలో రైతులకు, భూ నిర్వాసితులకు భూసేకరణలో పోవు భూమికి సంబంధించిన వివరాలను తెలిపారు. రైతుల సందేహాలను నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో మంథని తహసీల్దార్ రాజయ్య, ఇరిగేషన్ ఏఈఈ, రైతులు పాల్గొన్నారు.


భూ నిర్వాసితులతో సమావేశమైన అధికారులు

## గీత కార్మిక సంఘం యువజన అధ్యక్షుడిగా గట్టు అనిల్‌కుమార్

**నవతెలంగాణ-మంథని :** సర్దార్ సర్వాయి పాపన్న గీత కార్మిక సంఘం యువజన విభాగం అధ్యక్షుడిగా గట్టు అనిల్‌కుమార్ నియమితులయ్యారు. హైదరాబాద్‌లోని సోమాజిగూడలోని ఓ హోటల్‌లో జరిగిన కార్య క్రమంలో సంఘం జాతీయ అధ్యక్షులు జైహింద్ గౌడ్, వ్యవస్థాపక అధ్యక్షులు పెంటయ్య గౌడ్ నియామక పత్రాన్ని అందజేశారు.



## కుల సంఘం పేరుతో అవినీతి, కబ్జాలకు పాల్పడితే సహించేది లేదు..

**నవతెలంగాణ-మంథని :** ఏకలవ్య ఎరుకల సంఘం పేరుతో అవినీతి భూకబ్జాలకు పాల్పడితే సహించేది లేదని జల్లారం సర్పంచ్ జగన్నాథం హరీష్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సర్వే నెంబర్ 314 ప్రభుత్వ భూమిలో ఏకలవ్య ఎరుకల సంఘంకు 11 గుంటల భూమిని 2007లో కేటాయించినట్టు తెలిపారు. నియోజకవర్గంలోని ప్రతి ఎరుకల కుటుంబ సభ్యులకు ఈ సంఘం భూమిలో పూర్తి హక్కుదారులై ఉంటారని తెలిపారు. ఆ సంఘం భూమిపై ఏనాడు తప్పుడు ఆరోపణలు చేయలేదని, మంథని మున్సిపాలిటీ నాలుగో వార్డ్ కౌన్సిలర్ కుర్ర లింగయ్య సంఘాన్ని అడ్డం పెట్టుకొని సంఘం పక్కన ఉన్న ప్రభుత్వ నిషేధిత భూమిని అక్రమంగా కబ్జా చేసి దాన్ని కాపాడుకోవడానికి తప్పుడు పత్రాలు సృష్టించి రెవెన్యూ రికార్డ్స్ లో టాంపరింగ్ పాల్పడ్డారని ఆరోపించారు. విషయంపై ప్రశ్నించిన తనపై తప్పుడు ఆరోపణలు చేశారని, అవినీతి భూ కబ్జాను సాక్షాదారాలతో బహిరంగ చర్చకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు.

## అల్ఫోర్స్ పాఠశాలలో ముందస్తు గణేశ్ ఉత్సవాలు

**నవతెలంగాణ-సుల్తానాబాద్ :** మండలంలోని అల్ఫోర్స్ విద్యాసంస్థల్లో ముందస్తుగా గణేశ్ ఉత్సవాలు శుక్రవారం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా విద్యాసంస్థల చైర్మెన్ నరేందర్‌రెడ్డి పాల్గొని మాట్లాడారు. పండుగలో వినాయక చవితికి ప్రత్యేకమైనదని విద్యార్థులకు వివరించారు. తొమ్మిది రోజులపాటు ఈ పండుగతో ఆధ్యాత్మిక వాతావరణం ఏర్పడు తుందన్నారు. విగ్రహాలను పూజించడం శ్రేయస్కారమన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ విజయభేరి సభను విజయవంతం చేయాలి

### టీపీసీసీ డెలిగేట్ సభ్యుడు కల్వకుంట్ల సుజిత్‌రావు

**నవతెలంగాణ -మెట్‌పల్లి :** సోనియాగాంధీ పాల్గొనే కాంగ్రెస్ విజయభేరి సభను పార్టీ నాయకులు,కార్యకర్తలు విజయవంతం చేయాలని టీపీసీసీ డెలికేట్ సభ్యుడు కల్వకుంట్ల సుజిత్‌రావు పిలుపునిచ్చారు. శుక్రవారం పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈనెల 17 తుక్కుగూడలో జరిగే కాంగ్రెస్ విజయభేరి సభను, కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున తరలి రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో మేట్‌పల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఖుతుబుద్దీన్ పాష,టీపీసీసీ ఫీషేర్మాన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రుత్త నారాయణ,మల్లాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొమ్ముల చిన్న రెడ్డి,టీపీసీసీ మైనార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏఆర్ అక్బర్, కోరుట్ల పట్టణ మైనార్టీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎండీ రాజీ, ఎన్ ఎస్ యు ఐ వర్కింగ్ ప్రెసిడెంట్ గద్దల భరత్ పాల్గొన్నారు.


పోస్టర్ ఆవిష్కరిస్తున్న కల్వకుంట్ల సుజిత్ రావు

**SUMMONS**
**IN THE COURT OF THE HON'BLE II ADDITIONAL JUNIOR CIVIL JUDGE AT GODAVARIKHANI**
**O.S. No. 165 of 2023**

Between: -
**Poila Laxmi** ....Plaintiff
And
**1) The Colliery Manager, Adryal Long wall Project,**
**2) The Regional Commissioner Coal Mines Provident Fund,**
**3) To whom so ever it may concern** .....Defendants

To
**(D-3) To whom so ever it may concern**
Please take notice that, whereas the above a named plaintiffs has filed the suit for declaration, declaring the Plaintiff is the legal heir of deceased Poila Srinivas against you in O.S. No. 165 of 2023 pending before the Hon'ble II Junior Civil Judge, at Godavarikhani. If you or anybody having any objection regarding said declaration they may directed to appear and file written statement, if any? You are directed to appear in person or though pleader before the aforementioned Court **on 03-11-2023 10-30 A.M.** In default of your appearance on the day above mentioned suit will be heard and determined in your absence.

//BY ORDER OF THE COURT//
Date:13-09-2023
Sd/-
**NADIPALLI KISHAN RAO**
**Advocate**
**Godavarikhani,**
**Cell No.6301797966**

**IN THE COURT OF THE HON'BLE SENIOR CIVIL JUDGE AT: GODHAVARIKHANI**
**O.S. No. 78 of 2022**

Between:-
**Eppalapally Satyanarayana & Others** ...Plaintiffs
AND
**Bolgam Vijaya Bhasker Goud & Others** ..Defendants

To
**D1) Bolgam Vijaya Bhasker Goud, S/o. Narsaiah, Aged: 53 Years, Occ: Docter, R/o., H.No.21-1-65/1/1, Padmavathi Colony, Godavarikhani, Ramagundam Mandal of Peddapally District.**
Whereas the above-named Plaintiff filed a suit for declaration of title recovery of possession suit property against you and another. Further the Plaintiffs sent several notices through court and register post, but it is report that you are not available Hence the Hon'ble Court issued notice to you through paper publication Therefore the above case is posted **on 04-10-2023 at 10-30 a.m.** for your appearance before this Hon'ble Court Hence you may present on the above said date, by in person or along with your counsel and admit the claim of the Plaintiff or oppose the same. In case of default the Petition will be heard and determined in your absence.

"By the order of the court"
Sd/-
**KUDIDI VENKATESH &**
**J. SATYANARAYANA RAO**
**ADVOCATES**
H-NO: 2-34, CHANDANAPUR,
RAMAGIRI (MANDAL).
PEDDAPALLY (DIST),
CELL: 9848072852.

**IN THE COURT OF THE HON BLE SENIOR CIVIL JUDGE AT: GODHAVARIKHANI**
**I.A. No. 31 of 2022**
**in**
**O.S. No. 78 of 2022**

Between:-
**Eppalapally Satyanarayana & Others** ..Petitioners/Plaintiffs
AND
**Bolgam Vijaya Bhasker Goud & Others** ...Respondents/ Defendants

To
**R1) Bolgam Vijaya Bhasker Goud, Sic. Narsaiah, Aged: 53 Years, Occ: Doctor, R/o., H.No.21-1-65/1/1, Padmavathi Colony, Godavarikhani, Ramagundam Mandal of Peddapalli District.**
Please take notice. where 'as the above-named Petitioners/Plaintiff filed a petition under order 39 rule I and 2 CPC against you grant exparte ad-interim injunction order against you and others not raise any constructions over the suit land Further the Petitioners/Plaintiff sent several notices through court and register post. but it is report that you are not available. Hence the Hon'ble Court issued notice to, you through paper publication. Therefore, the above case is posted **on 4.10-2023 at 10.30 a.m.** for your appearance. before this Hon'ble Court Hence you may present on the above said date. Hence you may present on the above said date, by in person or along with your counsel and admit the claim of the petitioner or oppose the same in case of default the petition will be heard and determined in your absence.

"By the order of the court"
Sd/-
**KUDIDI VENKATESH &**
**J. SATYANARAYANA RAO**
**ADVOCATES**
H-NO: 2-34, CHANDANAPUR,
RAMAGIRI (MANDAL).
PEDDAPALLY (DIST),
CELL: 9848072852.

**IN THE COURT OF THE HON'BLE ADDL DISTRICT JUDGE**
**AT: GODAVARIKHANI**
**O.S.NO.4 OF 2020**

**Between:**
Sana Ramakrishna Reddy .....Plaintiff
AND
Muthyam Radhika and another .....Defendants

To,
1.Muthyam Radhika,
W/o.Muthyam Ravinder Goud,
Age:36 years,
2.Muthyam Harshitha Goud,
D/o, Muthyam Ravinder Goud,
Age:18 years, Both are
R/o.H.No.4-54, Kammariwada,
Julapally,V/o.Kamanpur Mandal

Whereas the above named plaintiffs have instituted a suit against you for specific performance of contract, you are hereby summoned to appear in this court in person or by pleader duly instructed, and able to answer all material questions relating to the suit on **25-09-2023 at 10:30 A.M.** to answer the claim Take notice that in default of your appearance on the above said day the suit will be heard and determined in your absence.

**//BY ORDER OF THE COURT//**
**C.SATYANARAYANA REDDY**
**ADVOCATE**
H.No.3-7-43, Seetharama
Temple Street,
Peddapalli-505172, Email:
csnreddyadvocate@gmail.com
Counsel for the Plaintiffs

నవతెలంగాణ
రాజన్న సిరిసిల్ల
శనివారం సెప్టెంబర్ 16, 2023 www.navatelangana.com

# జనం లేని కేటీఆర్ సభ



**నవతెలంగాణ-సిరిసిల్ల రూరల్**

కేటీఆర్ సభకు ప్రజాదరణ కనిపించలేదని ప్రజలంతా చర్చించుకుంటున్నారు రాష్ట్ర ముఖ్యమంత్రి కే చంద్రశేఖర రావు సిరిసిల్లలోని మెడికల్ కళాశాలను వర్చువల్‌లో శుక్ర వారం ప్రారంభించారు ఈ సందర్భంగా ప్రారంభోత్సవ కార్యక్రమానికి సిరిసిల్లలో రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి కే తారక రామారావు పాల్గొన్నారు. పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో ఏర్పాటుచేసిన కృతజ్ఞత సభకు 20వేల మంది హాజరవుతారని వేసుకున్న అంచనాలు తారుమారైనాయి. కేవలం 4వేల మంది కూడా సభకు జనం రాక వెలవెలబోయింది. ఈ సభకు విద్యార్థుల సందడి మాత్రమే కనిపించింది వారు కూడా రాక పోతే కేటీఆర్ సభ మరింత పలుచగా కనిపించేదని ఆ పార్టీ నేతలే గుసగుసలాడుతున్నారు. దీంతో ఇక్కడ నాయకత్వ లోపం స్పష్టంగా కనిపిస్తుంది. మంత్రి కేటీఆర్ రాజన్న సిరిసిల్ల జిల్లాలోని నాయకులను నమ్ముకోగా, వారంతా నట్టేట ముంచినట్లు కనిపిస్తుందని పార్టీ కార్యకర్తల్లో ఆనోటా, ఈ నోటా వినిపించాయి. ఇదాఇ ఇలానే ఉంటే రాబోయే ఎన్నికల్లో కేటీఆర్ గడ్డు పరిస్థితి ఏర్పడనుంది.

## మెడిసిన్ సీటు రాలేదు..
## రాజకీయ నాయకుడిని అయ్యాను: మంత్రి కేటీఆర్



సిరిసిల్లలోని బహిరంగ సభలో మాట్లాడుతున్న మంత్రి కేటీఆర్

**నవతెలంగాణ- సిరిసిల్ల రూరల్**

1993లో నేను బయాలజీ స్టూడెంట్‌గా ఉన్నప్పుడు ఎంసెట్ రాస్తే 1600 ర్యాంకు వచ్చింది. అయినా మెడిసిన్ సీట్ రాలేదని మంత్రి కేటీఆర్ అన్నారు. సభ వేదిక నుండి మాట్లాడుతూ .మా అమ్మకు డాక్టర్ కావాలని, నాన్నకు ఐఏఎస్ కావాలని కోరిక ఉండేదన్నారు. ఆ రెండూ కాకుండా రాజకీయ నాయకుడిని అయ్యాయనన్నారు. వైద్య రంగంపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యే క దృష్టి సారించిందని, ప్రజారోగ్యమే లక్ష్యం ముందుకు పోతోందన్నారు. అందులో బాగంగానే జిల్లాలో మెడికల్ కాలేజీ ఏర్పాటు చేసినట్లు మంత్రి కే తారక రామారావు పేర్కొన్నారు. మెడికల్ కాలేజీ ప్రారంభోత్సవ కార్యక్రమానికి హాజరైనారు. ప్రభుత్వ, ప్రైవేట్ మెడికల్ కళాశాలలో ఏటా 10 వేల మంది విద్యార్థులు వైద్య విద్య పూర్తి చేసుకుని డాక్టర్ లుగా బయటకు వస్తు న్నారన్నారు.వైద్యులు ప్రజల ప్రాణాలు కాపాడే రక్షకులు అని. వైద్యం కోసం ఆసుపత్రులకు వచ్చే ప్రజలు వైద్యులనే దేవుళ్ళని మొక్కుతారన్నారు. అంతటి పవిత్రమైన వత్తి వైద్యులదన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఛైర్ పర్సన్ న్యాలకొండ అరుణ రాఘవ రెడ్డి , సెస్‌ఛైర్మన్ చిక్కాల రామారావు, రాష్ట్ర పవర్ లూం, టెక్స్ టైల్ డెవలప్ మెంట్ కార్పోరేషన్ ఛైర్మన్ గూడూరి ప్రవీణ్, టేస్కాబ్ ఛైర్మన్ కొండూరి రవీందర్, రైతు బంధు సమితి అధ్యక్షులు గడ్డం నర్సయ్య, మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళా చక్రపాణి, జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి, ఎస్పీ అఖిల్ మహాజన్, అదనపు కలెక్టర్‌లు ఎన్ ఖీమ్యా నాయక్, గౌతమ్ రెడ్డి, మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చంద్ర శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా వైద్యాధికారికి నో ఎంట్రీ

**నవతెలంగాణ, సిరిసిల్ల క్రైం:**

వైద్య కళాశాల ప్రారంభోత్సవ కార్యక్రమానికి జిల్లా వైద్యాధికారికే అనుమతి లేకుండా పోయింది. లోపలకు అనుమతి లేదని పోలీసులు చెప్పడంతో ఆయన, సిబ్బందిని తీసుకుని వెనక్కి వెళ్లిపోవాల్సి వచ్చింది. సీఎం కేసీఆర్ మెడికల్ కాలేజీ ప్రారంభోత్సవం ఈ నేపథ్యంలో పాల్గొనేందుకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి సుమన్ రావుతో పాటు సుమారు 200 మంది వైద్య సిబ్బంది కూడా మెడికల్ కాలేజీ వద్దకు చేరుకున్నారు. అనూహ్యంగా పోలీసులు డీఎంహెచ్‌ఓను అనుమతించకపోవడంతో ఆయన వెనక్కి వెళ్లిపోయాడు.

## కేటీఆర్ పర్యటనతో టెట్ అభ్యర్థుల ఇక్కట్లు
### ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్లారపు ప్రశాంత్



మాట్లాడుతున్న ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ప్రశాంత్

**నవతెలంగాణ-సిరిసిల్ల రూరల్:**

మెడికల్ కళాశాల ప్రారంభోత్సవం టెట్ పరీక్షలు రాసిన విద్యార్థుల పాలిట శాపంగా మారిందని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్లారపు ప్రశాంత్ అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లాలో టెట్ పరీక్ష రాస్తున్న అభ్యర్థులకు ట్రాఫిక్ జామ్‌తో సకాలంలో పరీక్ష సెంటర్ల వద్దకు చేరలేకపోయాలని, ఇబ్బందులు పడ్డారని అన్నారు. ఎంతోమంది నిరుద్యోగ యువత ఉద్యోగ ఉపాధి అవకాశాల కోసం ఎదురు చూస్తున్నారని ఖాళీలను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణలో ఖాళీగా ఉన్న 20 వేల ఉపాధ్యాయ పోసులను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు మంద అనీల్ కుమార్ , ఉపాధ్యక్షులు కుర్ర రాకేష్, కళ్యాణ్, మనోజ్ , రామ్ చరణ్, సాయి చరణ్ విజయ్, తదితరులు పాల్గొన్నారు.

## డిపో ఎదుట ఆర్టీసీ ఉద్యోగుల ఆందోళన



డిపో ముందు నిరసన వ్యక్తం చేస్తున్న కార్మికులు

**నవతెలంగాణ-సిరిసిల్ల రూరల్**

ఆర్టీసీ కార్మికులకు రావలసిన బకాయిలు వెంటనే చెల్లించాలని ఆర్టీసీ జేఏసీ ఆధ్వర్యంలో సిరిసిల్ల డిపో ముందు శుక్రవారం నిరసన తెలిపారు. 2017, 2021 పెండింగ్ పీఆర్‌సీలను వడ్డీతో చెల్లించాలని. సీసీఎస్, ఎస్ ఆర్బీఎస్, ఎస్బీటీ, పీఎఫ్ బకా యిలను వెంటెనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో నాయకులు దేవయ్య, గణపతి,. రామచంద్రం, చంద్రం, చక్రపాణి, మహేష్, నర్సయ్య, గంగయ్య, సుజాత, జ్యోతిలతో సహా 30మంది కార్మికులు పాల్గొన్నారు

## పడకలకు అనుగుణంగా సిబ్బందిని నియమించాలి
### సీఐటీయూ జిల్లా కార్యదర్శి కోడం రమణ డిమాండ్

**నవతెలంగాణ- సిరిసిల్ల రూరల్:**



సీఐటీయూ ఆధ్వర్యంలో అందోళన చేస్తున్న సిబ్బంది

జిల్లాలో మెడికల్ కాలేజీ ప్రారంభోత్సవానికి వచ్చిన మంత్రి కేటీఆర్‌కు సిరిసిల్ల జిల్లా ప్రభుత్వ ప్రధాన వైద్య శాలలో పనిచేస్తున్న సాని టేషన్, పేషెంట్ కేర్ , సెక్యూరిటీ గార్డ్ సిబ్బందిని పడకలకు అనుగుణంగా నియమించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతూ సీఐటీయూ ఆధ్వర్యంలో అం బేద్కర్ చౌక్ వద్ద విన తిపత్రం అందజేశారు, ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి కోడం రమణ మాట్లాడుతూ రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రభుత్వ ప్రధాన వైద్యశాలలో దాదాపు 250 పడుకలకు వైద్య సేవలు అందించడం జరుగుతుంది కానీ 100 పడకలకు మాత్రమే సిబ్బందిని నియమించరోడం జరిగిందన్నారు ఇప్పటికైనా మంత్రి కేటీఆర్ ఆసుపత్రిలో పడకలకు అనుగుణంగా సిబ్బందిని నియమించే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేకుంటే పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని, అవసరమైతే పనులు బంద్ చేసి సమ్మె కూడా చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో పద్మ, నాగమని, దేవరాజు, తిరుపతి, లత, అంజయ్య, మునీర్,

# కేసీఆర్ కాలనీ.. సమస్యల లోగిలి

## గెస్ట్‌హౌజ్‌లుగా..డబుల్ బెడ్రూమ్ ఇండ్లు



కేసీఆర్ కాలనీలో వసతుతు కల్పించాలని ఆందోళన చేస్తున్న మహిళలు



విశ్రాంతి నిలయాలు మారిన డబుల్ బెడ్రూమ్ ఇండ్ల సముదాయం

- మమ్మల్ని గాలికి వదిలేశారు
- మా సమస్యలు పట్టించుకునేవారెవరూ
- డబుల్ బెడ్రూమ్ ఇండ్ల

**లబ్దిదారుల ఆందోళన**

**నవతెలంగాణ- తంగళ్ళపల్లి:**

రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజలకు డబుల్ బెడ్రూమ్ ఇండ్లు ఇచ్చారు. కానీ ఆ కాలనీలో మౌళిక సదుపాయాలు చేపట్టలేదు. జిల్లా కేంద్రానికి ఐదు కిలోమీటర్ల దూరంలో ఉన్న డబులు బెడ్రూమ్ ఇండ్లను పంపిణీ చేశారు. 1360 కుటుంబాలకు గాను ప్రస్తుతం కేవలం 400 కుటుంబాలు మాత్రమే ఈ కాలనీలో నివాసం ఉంటున్నాయి. మిగతా వెయ్యి కుటుంబాలు ఈ కాలనీకీ రావాలంటేనే జంకు తున్నారు. బస్సు సౌకర్యం లేదు. రోడ్లు వేయలేదు. కనీస వసతులు లేవు. కరెంట్ లేదు. ఉన్నా వీధి దీపాలు వెలుగవు. నిత్యం సిరిసిల్లకు వెళ్లాలంటే బస్సు సౌకర్యం లేదు. ఆటోలో వెళ్లాల్సిన పరిస్థితి ఉంది. సిరిసిల్లకు ఆటోలో వెళ్లి రావాలంటే ఒక్కరికి రూ.60లు ఖర్చు అవుతోంది. కాలనీలో మంచినీటి సౌకర్యం అంతంత మాత్రంగానే ఉంది. కాలనీ మొత్తానికి ఒక్కే బోరు ఉంది. నిత్యవసర వస్తువులకు, కూరగాయలకు ఇలా ఒకటి కాదు రెండు కాదు ప్రతీపనికి సిరిసిల్లకే వెళ్లాల్సి వస్తుంది.స్మశాన వాటిక లేక కాలనీ ప్రహరీ గోడ పక్కనే దాహన సంస్కారాలు నిర్వహిస్తున్నారు. శవా చితిమంటల నుండి వచ్చే పోగ, దుర్వాసన పీల్చడం ద్వారా ప్రాణాంతకంగా మారి ప్రజారోగ్యం దెబ్బతింటుందని వాపోతున్నారు. రాత్రుల్లో దొంగల భయంతో బిక్కుమంటూ భయాందోళనకు గురవుతూ వెల్లదీస్తున్నామని కాలనీవాసులు వాపోతున్నారు.

**వీధిలైట్లు లేక ఇబ్బందులు**

డబుల్ బెడ్రూమ్ ఇండ్లు నిర్మించారు కానీ మౌలిక సదుపాయాలు, వసతులను పూర్తిస్థాయిలో ఏర్పాటు చేయలేదు. నిత్యం వందల మంది నివసించుచున్న ఈ కాలనీలో రాత్రి అయితే చాలు ఏ ఒక్క వీధిలైటు కూడా వెలగవు. అంధకారంలో గడవాల్సి వస్తుంది.

**నిత్యం ప్రమాదాలే.**

కేసీఆర్ కాలనీ నుండి సిరిసిల్లకు వెళ్లాలన్నా, సిరిసిల్ల నుండి కేసీఆర్ కాలనీకి రావాలన్న బస్సు సౌకర్యలేక ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు. సరిగా వీధిలైట్లు లేకపోవడంతో రోడ్లపై ప్రమాదాలు జరుగుతున్నాయి. వీధి కుక్కలు దాడి చేస్తున్నాయి. ఇప్పటివరకు ప్రభుత్వం విద్యార్థుల కోసం పాఠశాలను కూడా ఏర్పాటు చేయలేదు. అంగన్వాడీ సెంటర్ ను ఏర్పాటు చేయలేదు. అద్దె భవనంలో చదువులు కొనసాగిస్తున్నారు. ఆరోగ్య కేంద్రం ఏర్పాటు చేయలేదు. ఒక్కో బ్లాక్ లో 12 కుటుంబాలు ఉండాల్సి ఉండగా 3,4 కుటుంబాలు కూడా ఉండడం లేదు. ఇరుగుపొరుగు పకలకరించే వారులేక ఆయా కుటుంబాలు భయాందోళనకు గురవుతున్నారు.ఉపాధిలేక అలమటించిపోతున్నారు. ఇటీవల ఈ ఇండ్లలో ఆత్మహత్యలకు పాల్పడ్డ సంఘటనలు కూడా ఉన్నాయి. అధికార పార్టీ నాయకుల పేరిట, బీనామీల పేరిట ఉన్న ఇండ్లకు తాళాలు పడి ఉన్నాయి. అనర్హులకు కెటాయించిన ఇండ్లను పేదలకు అందజేయాలని డిమాండ్ చేస్తున్నారు. అవసరముంటే తాళాలను పగలగొట్టి చొరబడు తామని పేదలు హెచ్చరి స్తున్నారు. వారానికోసారి చుట్టపు చూపుగా వచ్చిపోతున్నారు. వారానికో, నెలకో ఒకసారీ వచ్చి గెస్ట్ హౌస్‌లు వాడుకుంటున్నారు. అసాంఘీక కార్యకలాపాలకు ఉపయోగిస్తున్నారు.

**పాఠశాల ఏర్పాటు చేయాలి**

**ముదిగొండ సంగీత, కేసీఆర్ కాలనీ నివాసురాలు**



కేసీఆర్ కాలనీలో చదువుకునే విద్యార్థులు దూర ప్రాంతాలకు వెళ్లి చదువుకుంటున్నారు. ప్రభుత్వం విద్యార్థుల కోసం వెంటనే పాఠశాలను ఏర్పాటు చేయాలి. చిన్న పిల్లల కోసం అంగన్వాడీ సెంటర్ ను ఏర్పాటు చేయాలి. చిన్నారులకు, బాలింతలకు పౌష్టిక ఆహారాన్ని అందించాలి.

**ఆరోగ్య కేంద్రం ఏర్పాటు చేయాలి**

**చెన్న రోజా,**



ఆరోగ్య సమస్యలు వస్తే సిరిసిల్లకు వెళ్లాల్సి వస్తుంది. 400 కుటుంబాల ప్రజలం నివాసముంటున్నాం. మాకు ఆరోగ్య సమస్యలు వస్తే ఆరోగ్య కేంద్రం లేదు. ఎక్కడికి వెళ్లాలో తెలియడం లేదు. మాకు వెంటనే కేసీఆర్ కాలనీలో ఆరోగ్య కేంద్రాన్ని ఏర్పాటు చేయాలి. నిత్యం వైద్య సిబ్బంది అందుబాటులో ఉండి మా ఆరోగ్య సమస్యలను పరిష్కరించాలి.

**ఉపాధి అవకాశాలు చూపాలి**

**గాజుల వైష్ణవి,**



సిరిసిల్లలో ఏదో ఒక పని చేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకునేవాళ్లం. ఇక్కడకు వచ్చిన ఆరు నెలల నుండి ఆడవాళ్ళమైన మాకు ఉపాధి లేదు, మా భర్తలకు పనులు లేవు. ఇక్కడ నివాసం ఉండే వారిక కోసం ప్రభుత్వం ఏదైనా ఉపాధి అవకాశాలను కల్పించాలి.

**మహ్మమ్మద్ అయాజోద్దీన్**

**మున్సిపల్ కమిషనర్**

కేసీఆర్ కాలనీలో సమస్యలను ఎప్పటికప్పుడే పరిష్కరిస్తున్నాం. వీధిలైట్లు, మౌలిక వసతులను పూర్తిస్థాయిలో ఏర్పాటు చేశాం. మిషన్ భగీరథ నీరు ప్రతి ఇంటింటికి వస్తున్నాయి. ఇళ్లకు తాళాలు వేసి వెళతున్న వారి వివరాలు సేకరిస్తాం.స్థానింగా అక్కడ ఏండే ఏర్పాట్లు చేస్తాం.

# వరుస చోరీలు.. భయాందోళనల్లో ప్రజలు

## ఉదయం రెక్కీ.. మధ్యాహ్నం దొంగతనాలు

**నవ తెలంగాణ చందుర్తి:**



చందుర్తి సర్కిల్ పరిధిలో దొంగతనాలకు పాల్పడువున్నారు. యువత మద్యానికి బానిసై తొందరగా డబ్బులు సంపాదించాలని దొంగ తనాలను ఎంచు కుంటున్నారు. ఒంటరి మహిళలే లక్ష్యంగా గ్రామంలోని చివరి ఇండ్లలో తరుచుగా దొంగతనాలు జరుగుతున్నాయి. గత మూడు రోజుల కిందట గోస్కుల పల్లిలో మర్రి పెల్లి హన్మండ్లు, మర్రి పెల్లి సత్తయ్య ఇంట్లో చొర బడి ఎనిమిది తులాల బంగారం నగదు ఎత్తుకెళ్లారు. నెల కిందట బోడిగే శంకరయ్య ఇంట్లో దొంగలు పడి నగదు బంగారం దోచుకెళ్లారు. సంవత్సరం కిందట చందుర్తిలో తోట నరేందర్‌కు చెందిన పల్సర్ ను ఎత్తుకెళ్లారు. మర్రిగడ్డలో రాజా శేఖర్ రెడ్డి అనే రైతుకు చెందిన ట్రాకర్ కల్టీ వేటర్ దొంగిలించారు. గత నెల కిందట ఇదే చందుర్తిలో ఐదుగురు వ్యక్తులు కారు దొంగతనం చేశారు. గత నెల ఇరవై ఐదున వేములవాడ రూరల్ మండలం అగ్రహారంకు చెందిన పల్లపు రాజు,పల్లపు పర్శరాం మామిడి పల్లి వద్ద ఓ వద్దు రాలి మెడలో నుంచి పుస్తెల తాడు దొంగ తనం చేశారు. కొనరావుపేట, మర్రిమాడ్ల , అజ్మీరా తండా లో రుద్రంగి మండల కేంద్రానికి చెందిన సుంచు శంకర్ అనే వ్యకి ద్వి చక్ర వాహనం దొంగిలించారు. వరుసగా దొంగతనాలు జరగడంతో పల్లెలో వణుకు మొదలైంది

**ప్రజలు అప్రమత్తంగా ఉండాలి**

**సీఐ కిరణ్ కుమార్ చందుర్తి**



ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సీఐ కిరణ్ కూమార్ సూచించారు. ప్రజలు వ్యవసాయ పనులకు వెళ్ళేటప్పుడు జాగ్రత్తలు పాటించాని, విలువైన వస్తువులు ఇంటిలో ఉన్నప్పుడు పలు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. సీసీ కెమెరాలు ఇంటి పరిసరాలలో అవహార్చుకోవాన్నారు. అనుమానితులు పట్ల జాగ్రత వహించి పోలీసులకు సమాచారం ఇవ్వాని కోరారు.

## కాంగ్రెస్ పార్టీ విజయభేరి
### సభను విజయవంతం చేయండి

**నవ తెలంగాణ-గంభీరావుపేట**




సమావేశంలో మాట్లాడుతున్న హమీద్

గంభీరావుపేట కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు హమీద్ ఆధ్యర్వంలో పత్రిక సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా హమీద్ మాట్లాడుతూ సెప్టెంబర్ 17న హైదరాబాద్లోని తుక్కుగూడలో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ నిర్వహించ తలపెట్టిన విజయ భేరి సభను విజయవంతం చేయవలసిందిగా పిలుపునిచ్చారు. 60 ఏళ్ల తెలంగాణ ప్రజల ఆకాంక్షను నెరవేర్చిన తెలంగాణ తల్లి సోనియా గాంధీ సభకు ముఖ్యఅతిథిగా ఎఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున్ ఖార్గే, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీలు రానున్నారని తెలిపారు. గంభీరావుపేట మండలం నుంచి అధిక సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు పాపా గారి రాజు గౌడ్, కొత్తపల్లి గ్రామ అధ్యక్షుడు మేడా భాస్కర్, బీసీ సెల్ మండల అధ్యక్షుడు గుర్రం రాజా గౌడ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు రాజా బోయిన లచ్చయ్య, మొహమ్మద్ యాదుల్లా, గుడి కాడి కుమార్, మహమ్మద్ రావు, యూత్ కాంగ్రెస్ నాయకులు మహేందర్, వంశీ, అప్సర్, తదితరులు పాల్గొన్నారు

## డ్రైవింగ్ లైసెన్స్ కోసం యువకుల ఉత్సహం

**నవతెలంగాణ-ఇల్లంతకుంట:**



పేర్లు నమోదు చేసుకుంటున్న యువకులు

జిల్లా పోలీసు శాఖ పిలుపు మేరకు ఉచిత డ్రైవింగ్ లైసెన్స్ పొందడానికి శుక్ర వారం స్థానిక స్టేషన్ లో యు వకులు క్యూ కట్టారు . పోలీస్ శాఖ పిలుపు మేరకు దాదాపు 240 మంది యువకులు పేర్లు నమోదు చేసుకున్నారని స్థానిక ఎస్సై మోతీరాం పేర్కొన్నారు . ఈ సందర్భంగా ఎస్సై మాట్లా డుతూ డ్రైవింగ్ లైసెన్స్ లేని వారు ఎట్టి పరిస్థితుల్లో వాహనాలు నడుపరాదని సూచించారు . మైనర్లకు వాహనాలు ఇవ్వకూడదని తెలిపారు . అంతేకాకుండా సరైన పత్రాలు లేకుండా వాహనాలను రోడ్లపై నడిపితే చట్ట రీత్యా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## తహసీల్దార్‌కు డబుల్ బెడ్ రూమ్ లబ్ధిదారుల వినతి



వినతిపత్రం అందజేస్తున్న లబ్ధిదారులు మహిళలు

**నవతెలంగాణ-ఇల్లంతకుంట:**

మండలములో ని వల్లంపట్ల గ్రామ డబుల్ బెడ్ రూమ్ లబ్దిదారులు శు క్రవారం స్థానిక తహసీల్దార్ జావేద్ అహ్మద్ కు వినతిపత్రం సమర్పించారు . అనర్హులకు ఇండ్లు కేటాయించారని గ్రామస్తులు గురువారం చేసిన ఆరోపణల్లో నిజం లేదన్నారు. గ్రామ పంచాయితీ పాలక వర్గ తీర్మానం మేరకే 20 మంది అర్హులను ఎంపిక చేశారన్నారు . ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అనసూర్య నర్సింహారెడ్డి , వార్డు సభ్యులు ,లబ్ధిదారులు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీ కార్మికుడి
## ఇల్లు నిర్మాణానికి సర్పంచ్ చేయూత

**నవతెలంగాణ-ఇల్లంతకుంట:**



భూమి పూజ చేస్తున్న సర్పంచ్

మండలం పెద్దలింగాపూర్ గ్రామంలో గ్రామపంచాయితీ కార్యా లయంలో సపాయి కార్మికునిగా పని చేస్తున్న పసుల కనుకయ్యకు నూతన గహ నిర్మాణం కోసం స్థానిక సర్పంచ్ జితేందర్ గౌడ్ చేయూత అందించారు .గూడు లేని కనకయ్య కు సర్పంచ్ స్వంత ఖర్చులతో ఇల్లు నిర్మాణానికి గురువారం భూమి పూజ చేశారు . కొన్ని సంవత్సారాల నుండి పూరి గుడిసెలో నివసిస్తున్న కనకయ్య దీన పరిస్థితిలో ఉండడం తట్టుకోలేక సర్పంచ్ ముందుకు వచ్చినట్లు గ్రామస్తులు పేర్కొన్నారు . ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ కరివెద స్వప్న కర్ణాకర్ రెడ్డి, ఉప సర్పంచ్ కుమార్ , నాయకులు గన్నేరపు నర్సయ్య , పసుల వెంకట్ , బొప్ప శ్రీనావాస్, గన్నేరపు మల్లయ్య , అమ్ముల అశోక్ , బైండ్ల మల్లేశం, బట్టు అనిల్, గన్నేరపు లచ్చయ్య శనిగరపు అనిల్, చిట్యాల సంజీత్, జ న్ సుందర్ తదితరులు పాల్గొన్నారు.

## అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి
### డాగ్ స్క్వాడ్‌తో పోలీసుల ఆరా

**నవతెలంగాణ-వేములవాడ రూరల్:**



ఘటన స్థలంలో మతదేహం.

వేములవాడ మున్సిపల్ పరిధిలోని తిప్పాపూర్ గ్రామంలో ఎల్లమ్మ ఆలయం సమీపంలో ఓ వ్యక్తి మృతదేహం కలకలం సృష్టించింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం వేములవాడ మండలం చింతల్ ఠాణా ఆర్‌అండ్‌ఆర్ కాలనీకి చెందిన చందనం శ్రీనివాస్ (35) అనే వ్యక్తి మృతదేహం అను మానాస్పదంగా లభ్యమయింది. మృతదేహాన్ని గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించడంతో సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు ఆరా తీసున్నారు. డాగ్ స్క్వాడ్‌తో వివరాలు సేకరించారు. దర్యాప్తును వేగవంతం చేశామని టౌన్ సీఐ కరుణాకర్ తెలిపారు.

## దేశానికే తెలంగాణ రాష్ట్రం ఆదర్శం :జడ్పీటీసీ



అగ్రహారం ప్రధాన కూడలిలో కేటీఆర్ కు స్వాగతం నాయకులు

**నవతెలంగాణ వేములవాడ రూరల్:**

వేములవాడ అర్బన్ మండలం అన్ని గ్రామాల నుండి బీఆర్ఎస్ శ్రేణులు బైక్ ర్యాలీ నిర్వహించి, అగ్రహారం చేరుకున్నారు. అగ్రహారం ప్రధాన కూడలిలో కేటీఆర్ కు స్వాగతం పలికేందుకు సిరిసిల్ల కు బయలుదేరారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు కొండపల్లి వెంకటరమణారావు, రేగులపాటి రాణి. రంగు సత్తమ్మ రాములు జింక, సునీత వేణు అన్ని గ్రామాల గ్రామ శాఖ అధ్యక్షులు బీఆర్ఎస్ నాయకులు, తదితరులు ఉన్నారు.

## మంత్రి కేటీఆర్ పర్యటనలో ముందస్తు అరెస్టులు

**నవ తెలంగాణ-గంభీరావుపేట:**

సిరిసిల్లలో మంత్రి కేటీర్ పర్యటన సందర్భంగా బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి ఎక్కల దేవి మహేష్ యాదవ్‌ను ముందస్తుగా అక్రమ అరెస్ట్ చేయడం తీవ్రంగా ఖండించారు. రైతులకు రుణ మాఫీ చేయడానికి తొమ్మిది ఏండ్లు పట్టిందన్నారు. ఎన్నికలు వచ్చేలోపు మీరు ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీ నెరవేర్చాలని బీజేపీ నాయకులు డిమాండ్ చేశారు.

## తెలంగాణ ఉద్యమకారుడు కొమురయ్య గౌడ్ మృతి

**నవతెలంగాణ- రుద్రంగి**



భౌతిక కాయునికి నివాళులర్పిస్తున్న మీనయ్య

తెలంగాణ ఉద్యమకారుడు వెంగల కొమురయ్య గౌడ్ శుక్రవారం ఉదయం గుండె పోటుతో రుద్రంగిలో తన ఇంటి వద్దే మృతి చెందాడు. ఉద్యమ సమయంలో వినూత్నంగా 128 వేషధారణలతో నిరసన కార్యక్రమాలు చేసి రాష్ట్ర సాధనకు ఎనలేని కషి చేసాడు. కరీంనగర్ జిల్లా మాజీ జడ్పీ చైర్మన్ తుల ఉమా, రుద్రంగి జడ్పీటీసీ గట్ల మీనయ్య, చందుర్తి జెడ్పీటీసీ నాగం కుమార్, చందుర్తి మాజీ ఎంపీపీ చిలుక పెంటయ్య నివాళులర్పిస్తున్నారు.

## వ్యవసాయ మార్కెట్ కమిటీ విజ్ఞాన యాత్ర

**నవతెలంగాణ- రుద్రంగి**



తమిళనాడు వ్యవసాయ మార్కెట్లో పరిశీలన

రుద్రంగి వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో చైర్మన్ ఏనుగుల శ్రీనివాస్, వైస్ చైర్మన్ కంటే రెడ్డి పాలకవర్గ సభ్యులందరితో కలిసి స్టడీ టూర్ విజ్ఞాన యాత్రలో భాగంగా శు క్రవారం తమిళనాడు రాష్ట్రంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ కీల్ పెన్నతుర్ ను సందర్శించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్లు గుగులోతు సుందర్, పోతరాజు నగేష్,కొమ్ము రమేష్,కత్తి శ్రీనివాస్, నగరం శంకర్,తర్రే ప్రభలత, ఎండి బాబా,కొండ లక్ష్మన్, సిరికొండ మల్లయ్య, కార్యదర్శి జే.సత్యనారాయణ పాల్గొన్నారు.

## డీటీఎఫ్ యూనియన్ సభ్యత్వ నమోదు

**నవతెలంగాణ- రుద్రంగి**



డిటీఎఫ్ సభ్యత్వ నమోదులో ఉపాధ్యాయులు

రుద్రంగి మండలంలో డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ (డిటీఎఫ్) సభ్యత్వ నమోదు కార్యక్రమం మండల అధ్యక్షులు,రాష్ట్ర కౌన్సిలర్ అంబటి శంకర్ ఆధ్వర్యంలో చేపట్టడం జరిగింది ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యులు బూర సదానందం, జిల్లా ఉపాధ్యక్షులు వంగ తిరుపతి రాష్ట్ర విద్య మహాసభల కరపత్రాన్ని ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో చందుర్తి మండల అధ్యక్షులు ములుకుంట్ల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి గుండబోయిన శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ సెంటర్ తాళం పగలగొట్టేందుకు అధికారుల యత్నం

**నవతెలంగాణ- వేములవాడ రూరల్:**



తాళాలు తెరుస్తుండగా అడ్డుకున్న సర్పంచ్

రూరల్ మండలం ఎదురుగట్ల గ్రామంలో అంగన్వాడీ సెంటర్ తాళాలు పగలగొడుతుండగా గ్రామ సర్పంచ్ కరుణాకర్ గ్రామస్తులు అధికారులను అడ్డుకున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ కరుణాకర్ మాట్లాడుతూ అంగన్వాడీ కార్యకర్తల సమస్యలు పరిష్కరించిన తర్వాతనే సెంటర్‌ను తెరుస్తామని తేల్చిచెప్పారు. దీంతో అధికారులు వెళ్లిపోయారు.

## ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం
### ప్రణాళిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు వినోద్ కుమార్

**నవతెలంగాణ -ఇల్లంతకుంట:**

రాష్ట్ర ప్రజల సుభీక్షం కోసమే తెలంగాణ ప్రభుత్వం పని చేస్తుందని రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు బి. వినోద్‌కుమార్ పేర్కొన్నారు .మండలములోని పొత్తూర్ గ్రామంలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల ప్రారంభ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 9 ఏండ్ల బీఆర్ ఎస్ పాలనలో రాష్ట్రం గణనీయమైన అభివద్ధి ని సాధించిందన్నారు. వేసవిలో కూడా రైతన్నకు సాగు నీటి కొరత లేకుండా డ్యామ్ లు, కాలువలు నిర్మించి పంటలు ఎండి పోకుండా నీటిని అందిస్తున్న కేసీఆర్‌కు ప్రజల అండ ఎల్లప్పుడూ ఉంటుందని తెలిపారు . 24 గంటల నాణ్యమైన విద్యుత్తు ను అందిస్తూ ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అన్నారు . ఈ కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ వేణు , ఎంపీపీ రమణారెడ్డి , స్థానిక సర్పంచ్ శ్రీనివాస్, అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు.



డబుల్ బెడ్ రూమ్ లు ప్రారంభిస్తున్న వినోద్ కుమార్, ఎమ్మెల్యే రసమయి


నవతెలంగాణ దినపత్రిక వార్షికోత్సవ సభలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
పెద్దపల్లి-జగిత్యాల
శనివారం | సెప్టెంబర్ 16, 2023 | www.navatelangana.com

# వ్యవస్థ మార్పులో మీడియా పాత్ర కీలకం

- అందులో నవతెలంగాణ దిన పత్రిక ముందుంటుంది..
- జర్నలిస్టులు సమస్యలను వెలుగులోకి తేవాలి
- విద్యార్థులు ఉన్నత లక్ష్యాలతో ముందుకెళ్లాలి
- పెద్దపల్లి కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- జిల్లా కేంద్రంలో నవతెలంగాణ ఎనిమిదో వార్షికోత్సవ సభ
- 'నవతెలంగాణ' ప్రజా సమస్యలే ఎజెండగా వార్తలు రాస్తుంది
- నవతెలంగాణ స్టేట్ బ్యూరో చీఫ్ పద్మరాజు
- విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికి తీసేందుకే వ్యాసరచన పోటీలు
- ప్రముఖ పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ యం. ప్రణీత్


పాల్గొన్న విద్యార్థులు ఉపాధ్యాయులు, పత్రిక సిబ్బంది


మాట్లాడుతున్న బ్యూరో చీఫ్ పద్మరాజు,


డా॥ యం.ప్రణీత్

**నవతెలంగాణ -పెద్దపల్లి :** వ్యవస్థలో మార్పు కోసం వారధిగా మీడియా కీలక పాత్ర పోషిస్తుందని పెద్దపల్లి కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ పేర్కొన్నారు. శుక్రవారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలో అకేషన్ రెస్టారెంట్ హాల్‌లో నవతెలంగాణ దినపత్రిక ఎనిమిదో వార్షికోత్సవ సభ కరీంనగర్ రీజియన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ హాజరై మాట్లాడారు. సమాజంలో మీడియా నాలుగో స్తంభంగా పని చేస్తోందన్నారు. చీకటిలో ఉన్న సమస్యలను బయటకు వెలుగులోకి తీసు కొచ్చేందుకు మీడియా కీలక పాత్ర పోషించాలన్నారు. చాలా పత్రికలు తమ స్వార్థ ప్రయోజనాల కోసం పని చేస్తున్నాయని, కానీ నవతెలంగాణ దినపత్రిక సమాజంలో మార్పు కోసం పని చేస్తుందని పేర్కొన్నారు. ప్రభుత్వ పథకాలను ప్రజలోకి తీసుకెళ్లాలని చూడాలని తెలిపారు. అనంతరం నవతెలంగాణ స్టేట్ బ్యూరో చీఫ్ పద్మారాజు మాట్లాడుతూ... నవతెలంగాణ మిగతా పత్రిక లాగే వార్తలు రాయడం, బిజినెస్ పెంచుకోవడమే కాకుండా సమాజ మార్పు కోసం పని చేస్తోందని తెలిపారు. అందులో ప్రధానంగా రాజకీయాలకు అతీతంగా రంగాలకు, సంస్థలకు, శక్తులకు అతీతంగా ప్రజా సమస్యలే ఎజెండా పని చేస్తున్నామని పేర్కొన్నారు. అలాగే ప్రముఖ పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ ప్రణీత్ మాట్లాడుతూ.. నవతెలంగాణ దినపత్రిక వార్తలు రాయడంతో పాటు సామాజిక కార్యక్రమాలు నిర్వహించడంలో కూడా మంచి పాత్ర పోషిస్తుందన్నారు. నవతెలంగాణ దినపత్రికతో పాటు వారికి సహకారంగా ఆస్పత్రి సౌజన్యంతో విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికి తీసేందుకు, వారి ప్రతిభను గుర్తించేందుకు వ్యాసరచన పోటీలను నిర్వహించినట్టు చెప్పారు. నవతెలంగాణ యాజమాన్యం భవిష్యత్తులో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడంలో తమ వంతు సహకారం అందిస్తానని పేర్కొన్నారు. వార్షికోత్సవం సందర్భంగా పెద్దపల్లి పట్టణానికి చెందిన ప్రణీత్ పిల్లల ఆస్పత్రి సౌజన్యంతో విద్యార్థులకు టాలెంట్ టెస్ట్ వ్యాసరచన పోటీలు నిర్వహించారు. 56 మంది విద్యార్థులు వ్యాసరచన పోటీల్లో పాల్గొనగా వారిలో ప్రథమ స్థానంలో ప్రతిభ కనబరిచిన 10 మందికి మొదటి బహుమతిగా జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా బహుమతులు అందజేయగా, మిగతా వారికి డాక్టర్ ప్రణీత్ చేతుల మీదుగా ప్రశంస పత్రాలను అందజేశారు. పెద్దపల్లి జిల్లా విలేకరి బందెల రాజశేఖర్ అధ్యక్ష వహించిన సభలో కరీంనగర్ రీజియన్ మేనేజర్ యాదగిరి, కరీంనగర్ రీజియన్ డెస్క్ ఇన్‌చార్జి అనిల్ కుమార్, కరీంనగర్ రీజియన్ స్టాఫ్ రిపోర్టర్ శ్రీకాంత్, నవతెలంగాణ పెద్దపల్లి ఏడివిడి ఇంచార్జ్ శోభన్ బాబు, నవతెలంగాణ పెద్దపల్లిటౌన్ రిపోర్టర్ విజయ్‌తో పాటు జిల్లాలోని ఆయా మండలాల విలేకరులు, సిబ్బంది, వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


విద్యార్థులకు ప్రశంసా పత్రాలు అందజేస్తున్న జిల్లా కలెక్టర్

## వినాయక మండపాల వివరాలను పోలీసు పోర్టల్‌లో నమోదు చేయాలి


మాట్లాడుతున్న సీఐ

**నవతెలంగాణ- మల్యాల :** ఈనెల 18న జరిగే వినాయక చవితి పండుగ సందర్భంగా నెలకొల్పే వినాయక ప్రతిమల మండపాల వివరాలను పోలీసు శాఖ రూపొందించిన పోర్టల్ ద్వారా నిర్వాహకులు నమోదు చేసుకోవాలని మల్యాల సిఐ బిల్లా కోటేశ్వర్, ఎస్ఐ తీగల అశోక్ తెలిపారు. మండపాల వివరాలు నిర్వాహకుల వివరాలను కేవలం సమాచారం నిమిత్తమే ప్రత్యేక పోర్టల్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కంప్యూటర్ లేదా మీ మొబైల్ ద్వారా http//police.tspolice.gov.in లో నమోదు చేసుకోవాలని సూచించారు. సోషల్ మీడియాలో వచ్చే వదంతులను నమ్మకూడదని, ఎలాంటి సందేహాలు ఉన్న 100కు లేదా మల్యాల సీఐ సెల్ నెంబర్ 8712656818, మల్యాల ఎస్ఐ సెల్ నెంబర్ 8712656830కు సమాచారం ఇవ్వాలని సూచించారు.

## వ్యవసాయేతర జీవనోపాధిపై అవగాహన


ప్రాజెక్టు మేనేజర్ శ్రవణ్ కుమార్ కి స్వాగతం పలుకుతున్న మహిళలు

**నవతెలంగాణ -మెట్‌పల్లి :** మెట్‌పల్లి మండలం బండలింగాపూర్ గ్రామంలో మహిళా సంఘ సభ్యులకు వ్యవసాయేతర జీవనోపాధిపై శుక్రవారం సెర్ప్ జీవనోపాధి ప్రాజెక్టు మేనేజర్ శ్రవణ్‌కుమార్ అవగాహన కల్పించారు. గ్రామంలో పండుతున్న ముఖ్య పంటలను,మహిళలు నిర్వహిస్తున్న జీవనోపాదులను మహిళా సంఘ సభ్యులను అడిగి తెలుసుకొన్నారు.ఈ కార్యక్రమంలో డీపీఎం మల్లేశం, పేసిలిటెటర్ అరుణ్, ఎంపీఎం విమోచన, సీసీలు వెంకటరమణ, పురుషోత్తం, సూరయ్య, అశోక్, వీవోఏలు, మహిళ సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## బీజేపీ కోరుట్ల నియోజకవర్గ నాయకుల సమావేశం

**నవతెలంగాణ - మెట్‌పల్లి :** మెట్‌పల్లి పట్టణంలోని వాసవి గార్డెన్‌లో శుక్రవారం బీజేపీ కోరుట్ల నియోజకవర్గ నాయకుల సమావేశాన్ని కోరుట్ల అసెంబ్లీ కన్వీనర్ చర్ల పల్లి సుఖేందర్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి తలపెట్టబోయే బస్సు యాత్రను కోరుట్ల నియోజకవర్గంలో విజయవంతం చేయలని కోరారు. కార్యక్రమంలో మెట్‌పల్లి పట్టణ అధ్యక్షులు బోడ్ల రమేష్ , జిల్లా ప్రధాన కార్యదర్శి యాదగిరి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ప్రభాకర్, సురభి నవీన్‌కుమార్, కోరుట్ల నియోజకవర్గ నాయకురాలు సునీత, కోరుట్ల నియోజకవర్గ నాయకుడు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీలకు స్వచ్ఛ సర్వేక్షన్ అభినందనీయం


సర్పంచ్‌ను అభినందిస్తున్న ఎమ్మెల్యే

**నవతెలంగాణ- సుల్తానాబాద్ రూరల్ :** గ్రామ పంచాయతీలకు స్వచ్ఛ సర్వేక్షన్ అవార్డులు రావడం అభినందనీయమని పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని గర్రెపల్లి సర్పంచ్ వీరగోని సుజాత రమేష్‌గౌడ్ ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిశారు. వారిని ఆయన అభినందించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గ్రామాలను పట్టణాలకు దీటుగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ అనవేణి మధు, పంచాయితీ సెక్రటరీ తదితరులు పాల్గొన్నారు.

## ఆయుష్మాన్ భవ కార్యక్రమంపై ఆశాలకు శిక్షణ

**నవతెలంగాణ -పెద్దపల్లి :** ఆయుష్మాన్ భవ కార్యక్రమంపై జిల్లాలోని 495 మంది ఆశాలకు శిక్షణ అందిస్తున్నామని జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ప్రమోద్‌కుమార్ తెలిపారు.శుక్రవారం పెద్దపల్లి ట్రినిటీ డిగ్రీ కళాశాలలో నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం గర్రెపల్లిలో రెండు వేదికలలో 242 మంది ఆశాలకు శిక్షణ ఇస్తున్నామని తెలిపారు. శనివారం 253 మంది ఆశాలకు శిక్షణ ఇవ్వనున్నట్టు తెలిపారు. ఆయుష్మాన్ భవ కార్యక్రమం పై శిక్షణ పొందిన ఆశలు ఈనెల 17 నుంచి అక్టోబర్ 2 వరకు గ్రామాల్లో సేవా పక్షోత్సవాలు నిర్వహించి అవగాహన కల్పిస్తారని తెలిపారు.

## నాన్ ఆపరేషన్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

**నవతెలంగాణ-యైటింక్లయిన్ కాలనీ:** నాన్ ఆపరేషన్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని టీబీజీకెఎస్ వైస్ ప్రెసిడెంట్ ఐలి శ్రీనివాస్ అన్నారు. సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని ఓసీపీ.3 పీఓ కి ఆయన అందజేశారు. ఈ కార్యక్రమంలో గని మేనేజర్ రమేష్, ప్రాజెక్ట్ కార్యదర్శి కొంగర రవీందర్,ఎస్అండ్‌డీ కార్యదర్శి రవీందర్‌రెడ్డి, రాజేశం పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణపై బీజేపీ అలసత్వాన్ని వీడాలి

**నవతెలంగాణ-జగిత్యాలటౌన్ :** పండిట్ దీన్ దయాల్ స్ఫూర్తితోనే బిజెపి నడుస్తోందని చెప్పే పార్టీ ఆయన స్ఫూర్తికి విరుద్ధంగా వర్గీకరణపై అలసత్వాన్ని ప్రదర్శించడ మెందుకని తెలంగాణ రైతు జనసమితి రాష్ట్ర అధ్యక్షులు కంటి మోహన్ రెడ్డి అన్నారు. ఎస్సీ వర్గీకరణ సాధనే లక్ష్యంగా జగిత్యాల లో ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ ఆధ్వర్యంలో చేపట్టిన నిరసన దీక్షలు ఐదవ రోజుకు చేరాయి. శుక్రవారం తెలంగాణ రైతు జనసమితి రాష్ట్ర అధ్యక్షులు కంటి మోహన్ రెడ్డి మద్దతు పలికారు.

## అంబేద్కర్ విగ్రహానికి వినతి



**నవతెలంగాణ -పెద్దపల్లి :** తమ న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని ఐదు రోజులుగా సమ్మె చేస్తున్న అంగన్‌వాడీలు శుక్రవారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా తెలంగాణ అంగన్‌వడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సీఐటీయూ పెద్దపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి జి..జ్యోతి మాట్లాడుతూ.. చట్టబద్ధంగా సమ్మె చేస్తున్న అంగన్వాడీలపై రాష్ట్ర ప్రభుత్వం నిరంకుశంగా వ్యవహరిస్తున్నదని, సమ్మెను అణిచివేయాలని చూస్తున్నదని మండిపడ్డారు. సమస్యలు పరిష్కరించకుంటే సమ్మె ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షురాలు కమలేష, నాయకులు రామలక్ష్మి,శారద, భాగ్యశ్రీ ,మహేశ్వరి, లక్ష్మి, ఉమా, శోభ, రేష్మ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం స్పందించే వరకూ పోరాటం చేస్తాం

### సీఐటీయూ జిల్లా నాయకులు ఎస్ రవిందర్

**నవతెలంగాణ -పెద్దపల్లి :** ప్రభుత్వం స్పందించి సమస్యలు పరిష్కరించే దాకా పోరాటాలు కొనసాగిస్తామని సీఐటీయూ జిల్లా నాయకులు సిబెల్లి రవీందర్ పేర్కొన్నారు. 60 రోజులుగా నిరవధిక సమ్మె చేస్తున్న పార్ట్ టైం స్కూల్ స్వీపర్లకు మద్దతు తెలిపి మాట్లాడారు. రాష్ట్ర వ్యాప్తంగా సమ్మె చేస్తున్న స్కూల్ స్వీపర్ల సమ్మె పట్ల రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా ఉందని, ప్రభుత్వం స్పందించే దాకా సమ్మె ఆగదని ఐక్యంగా పోరాటాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు జిల్లాల ప్రశాంత్ .స్కూల్ స్వీపర్ల సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు లక్ష్మయ్య .రాయలింగు, స్వామి చిన్న రాజయ్య , పెద్ద రాజయ్య , ఎండి అఫ్జల్ ,రాజమ్మ ,అనసూయ పి రాజయ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్మికుల సమస్యలపై మంత్రికి వినతి



**నవతెలంగాణ-గోదావరిఖని:** తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర కమిటీ ఇచ్చిన దశల వారి ఆందోళన లో భాగంగా శుక్రవారం సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ రామగుండం వచ్చిన సందర్భంగా సీఐటీయూ ఆధ్వర్యంలో శుక్రవారం వినతి పత్రాన్ని అందజేశారు. వినతి అందించిన వారిలో మున్సిపల్ జిల్లా ప్రధాన కార్యదర్శి సావనపల్లి వెంకటస్వామి, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు బిక్షపతి, జిల్లా నాయకులు సిహెచ్.చందు, ఎస్.గట్టయ్య, ఇంకా జిల్లా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్‌లో చేరికలు

**నవతెలంగాణ-గోదావరిఖని:** శుక్రవారం గోదావరిఖని పట్టణంలోని విశ్వం కమ్యూనిటీ హాల్‌లో మాజీ కార్పొరేటర్ కత్తెర మల్ల రమేష్ తో పాటు రమేష్ నగర్ యూత్ కు చెందిన సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మీసాల రమేష్, మీసాల సతీష్, రవికిరణ్, నీలం రాజు, బండారి శ్యాం, ప్రవీణ్, చెలమల స్వరూప రాణి, తాడబోయిన శ్యామల, మాదేసి స్వప్నతోపాటు 100 మంది బిఆర్ఎస్‌లో చేరారు. వారికి రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్, రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

## ఇండియన్‌రెడ్ క్రాస్ సొసైటీ సేవలు అభినందనీయం

**నవతెలంగాణ-జగిత్యాల :** ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ-తెలంగాణ ప్రభుత్వం సంయుక్తంగా వృద్ధుల, దివ్యాంగుల, ట్రాన్స్ జెండర్ ఆరోగ్య సంరక్షణ కోసం మొబైల్ మెడికేర్ యూనిట్ పేరిట ఉచిత వైద్య చికిత్స సంచార వాహనం ద్వారా ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. జగిత్యాల రూరల్ మండలం తాటిపల్లి గ్రామంలో ఉచిత వైద్య చికిత్స శిబిరాన్ని ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ శుక్రవారం ప్రారంభించారు. ఈ వాహనంలో ఏసీ సౌకర్యంతో కూడిన 3 చికిత్స అందించే బెడ్ చేర్స్, ఆక్సిజన్ కిట్, రక్త నిధి ఫ్రీజర్ తో కూడిన ఆధునిక వైద్య సౌకర్యాలతో వాహనాన్ని రూపొందించారు. రెడ్ క్రాస్ జిల్లా కార్యదర్శి మంచాల కృష్ణ, రెడ్ క్రాస్ సభ్యులు సిరిసిల్ల శ్రీనివాస్, జిల్లా సంక్షేమ శాఖ అధికారి డా నరేష్, సర్పంచ్ నడెం రత్నమాల శంకర్ పాల్గొన్నారు.

## జిల్లా పోలీసులకు రేయిన్ కోట్స్ పంపిణీ



**నవతెలంగాణ-జగిత్యాల :** జిల్లా పోలీసులకు మంజూరు అయిన నూతన రెయిన్ కోట్స్‌ను జిల్లా ఎస్పీ ఎగ్గడి భాస్కర్ పోలీస్ ప్రధాన కార్యాలయం పంపిణీ చేశారు. విధి నిర్వహణలో పోలీసు సిబ్బందికి ఎలాంటి ఇబ్బంది కలుగకుండా ఉండేందుకు హైదరాబాదులోని డీజీపీ కార్యాలయం నుంచి తెప్పించి సిబ్బందికి అందజేస్తున్నట్టు ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ వెంకటస్వామి, ఆర్ఐలు జానీమియా, రామక్రిష్ణ, ఆర్ఎస్ఐ వినోద్ రెడ్డి పాల్గొన్నారు.

## నవరాత్రులను ప్రశాంతంగా నిర్వహించుకోవాలి

### ఎస్సై నవీన్ కుమార్



మాట్లాడుతున్న ఎస్సై నవీన్

**నవతెలంగాణ-మల్లాపూర్ :** ఆయా గ్రామాలలో వినాయక నవరాత్రులను యువకులు ప్రశాంతంగా నిర్వహించుకోవాలని మల్లాపూర్ మండల ఎస్సై నవీన్ కుమార్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో స్థానిక పోలీస్ స్టేషన్‌లో యువజన సంఘాల నాయకులతో సమావేశం ఏర్పాటు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. వినాయక మండపాలను స్థానిక పోలీస్ స్టేషన్లో వివరాలు నమోదు చేసుకోవాలన్నారు. మండపాల వద్ద విద్యుత్ తీగలు తగలకుండా, ఏర్పాటు చేసుకోవాలన్నారు. ప్రతిరోజు మండపాల వద్ద ఒకరు ఉండాలని సూచించారు.

## బీజెవైఎం పట్టణ అధ్యక్షుడిగా రవితేజ

**నవతెలంగాణ - పెద్దపల్లి టౌన్ :** బీజెవైఎం పెద్దపల్లి పట్టణ అధ్యక్షుడిగా తూముల రవితేజను నియమించారు. ఈమేరకు బీజేపీ పట్టణ అధ్యక్షులు రాజం మహంతకృష్ణ పెద్దపల్లి పార్టీ కార్యాలయంలో నియామక పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో రావుల రాజేందర్, శిలారపు పర్వతాలు, దాడి సంతోష్, మేకల శ్రీనివాస్, ఒల్లె తిరుపతి పాల్గొన్నారు.

## ప్రత్యేక సమావేశాల దృష్టి మళ్లించేందుకే కవితకు ఈడీ నోటిసులు

### పెద్దపల్లి ఎంపీపీ బండారి స్రవంతి శ్రీనివాస్ గౌడ్


మాట్లాడుతున్న ఎంపిపి బండారి స్రవంతి

**నవతెలంగాణ - పెద్దపల్లి టౌన్ :** పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల సందర్భంగా మరో మారు మహిళా రిజర్వేషన్ బిల్లుపై పట్టు పడుతారని భావించిన కేంద్రం మరో సారి నిజామాబాద్ ఎమ్మెల్సీ కవితకు ఈడీ నోటీసులు ఇచ్చారని పెద్దపల్లి ఎంపీపీ బండారి స్రవంతి శ్రీనివాస్‌గౌడ్ తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎంపీపీ మాట్లాడుతూ కోడి గుడ్డు మీద ఈకలు పీకినట్లు అనవసరమైన విషయంలో కవితను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని విమర్శించారు.

## వివాదాస్పద భూమిలో అడుగు పెడితే చర్యలు


మాట్లాడుతున్న తాసిల్దార్

**నవతెలంగాణ-మల్లాపూర్ :** మల్లాపూర్ శివారులోని 1040 సర్వే నెంబర్లు గల వివదాస్పద భూమిలోకి ఎవరు వెళ్లిన కఠిన చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ వీర్‌సింగ్ హెచ్చరించారు. మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. మల్లాపూర్, మొగిలిపేట, ఓబులాపూర్, సరిహద్దులోని 1040 సర్వే నెంబర్‌లో ఉన్న రెవెన్యూ, అటవీశాఖ భూమిని మల్లాపూర్‌కు చెందిన కనక సోమేశ్వర బంజారా తండావాసులు కబ్జాకు పాల్పడుతున్నారన్నారు. ఇదే విషయంపై మెట్‌పల్లి ఆర్డీవో, డీఎస్పీ ఆ భూమి రెవెన్యూ ఫారెస్ట్ మధ్య వివాదం ఉందని వారికి తెలియజేసినట్టు చెప్పారు. జాయింట్ సర్వే చేసేంత వరకూ ఆ భూమిలో ఎవరు వెళ్లొద్దని చెప్పినా, ఈనెల 13న మళ్లీ కనక సోమేశ్వర బంజర తండా వాసులు వివాదాస్పద భూములకు వెళ్లడంతో ఎస్ఐ ఆరుగురుపై కేసు నమోదు చేసినట్టు తెలిపారు. స్థానిక గిరిధర్ పోలీసు సహాయంతో వివాదాస్పద భూమిలో ప్రభుత్వ భూమిగా ఫ్లెక్సీలను ఏర్పాటు చేశామని ఎవరైనా ఆ ఫ్లెక్సీలను తొలగిస్తే చట్ట ప్రకారం చర్యలు తీసు కుంటామన్నారు.

## గ్రామాల అభివృద్ధికి ప్రణాళికలు తయారు చేసుకోవాలి

- ప్లాస్టిక్ వాడకం నియంత్రణకు చర్యలు తీసుకోవాలి
- పెద్దపల్లి జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- రాష్ట్ర స్థాయి ఉత్తమ జీపీల సర్పంచ్‌లు, కార్యదర్శులకు అభినందనలు

**నవతెలంగాణ-పెద్దపల్లి :** గ్రామాల అభివృద్ధికి ప్రణాళికలు తయారు చేసుకోవాలని పెద్దపల్లి కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. జిల్లా నుంచి రాష్ట్ర స్థాయిలో ఉత్తమ గ్రామ పంచాయతీలుగా ఎంపికైన గ్రామాల సర్పంచులను, పంచాయతీ కార్యదర్శులను కలెక్టర్ అభినందించారు. శుక్రవారం జిల్లా కలెక్టరేట్‌లోని తన చాంబర్‌లో స్థానిక సంస్థలు అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీతో కలిసి సర్పంచ్‌లు, కార్యదర్శులను కలెక్టర్ సన్మానించారు. స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ-2023 క్రింద జిల్లాలోని మంథని మండలంలోని నాగారం, ఎలిగేడు మండలంలోని సుల్తాన్‌పూర్, సుల్తానాబాద్ మండలంలోని గర్రెపల్లి గ్రామాలు రాష్ట్ర స్థాయి ఉత్తమ గ్రామ పంచాయతీలుగా అవార్డులను పొందాయి. అందుబాటులో ఉన్న వనరులను సద్వినియోగం చేసుకుంటూ ఉత్తమ గ్రామాలుగా తీర్చిదిద్దడంలో సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు అధికారులు, ప్రజలు చేసిన కృషిని కలెక్టర్ కొనియడారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీరాజ్ అధికారి చంద్రమౌళి, స్వచ్ఛ భారత్ మిషన్ మేనేజర్ రాఘవులు, సర్పంచ్‌లు పాల్గొన్నారు. ఆర్థిక అక్షరాస్యతపై ఆర్‌బీఐ నిర్వహించిన క్విజ్ పోటీలలో విజేతలుగా నిలిచిన విద్యార్థులను జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అభినందించారు. కలెక్టరేట్‌లో 60 విద్యార్థులకు నగదు బహు మతిగా అందజేశారు. ఈ పాస్ యంత్రాల ద్వారా ఎరువుల అమ్మకాలు జరగాలని జిల్లా కలెక్టర్ సూచించారు. పంట రుణమాఫీ సహాయ కేంద్రాన్ని, పెద్దపల్లిలోని మహేష్ ఫర్టిలైజర్ దుకాణాన్ని కలెక్టర్ తనిఖీ చేశారు. పంట రుణమాఫీ సహాయ కేంద్రానికి వస్తున్న వినతుల వివరాలను జిల్లా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. పంట రుణమాఫీ సహాయ కేంద్రాల సమయంలో సహాయ కేంద్రానికి వచ్చిన రైతుల సందేహాలను ఆయన నివృత్తి చేశారు. రుణమాఫీ సందేహాలను నివృత్తి కోసం కలెక్టరేట్‌కు రావాల్సిన అవసరం లేదని, పంట రుణమాఫీ హెల్ప్ లైన్ నెంబర్ 7569942652కు ఫోన్ చేసి రైతులు తమ సందేహాలను నివృత్తి చేసుకోవాలని తెలిపారు.

## అనతి కాలంలో తెలంగాణ అభివృద్ధి

- రామగుండంలో కోరుకంటి చందర్ గెలుపే లక్ష్యంగా గులాబీ సైనికులు పని చేయాలి
- రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్


మాట్లాడుతున్న మంత్రి కొప్పుల ఈశ్వర్

**నవతెలంగాణ-గోదావరిఖని:** సీఎం కేసీఆర్ నాయకత్వంలో అనతి కాలంలో తెలంగాణ అభివృద్ధి చెందిందని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు. రామగుండం నియోజకవర్గం ఉద్యమ సమయం నుంచి బిఆర్ఎస్‌కు అండగా ఒక శక్తిలాగా నిలిచిందని, ఎమ్మెల్యే కోరుకంటి చందర్‌ను తిరిగి రెండవసారి భారీ మెజారిటీతో గులాబి సైనికులు గెలిపించాలని పిలుపునిచ్చారు. శుక్రవారం ఎన్టీపీసీ లక్ష్మీ నరసింహ గార్డెన్‌లో రామగుండం నియోజకవర్గ బీఆర్ఎస్ సమావేశం నిర్వహించారు. అదే విధంగా గోదావరిఖని తిలక్ నగర్ విశ్వం ఫంక్షన్ హాల్‌లో రామగుండం ఆల్ టూ వీలర్ మెకానిక్ వెల్ఫేర్ అసోసియేషన్‌తో ఆత్మీయ సమ్మేళనం జరిగింది. ఈ కార్యక్రమాల్లో మంత్రి కొప్పుల ఈశ్వర్, ఎమ్మెల్యే కోరుకంటి చందర్, రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ కోలేటి దామోదర్ పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలో సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ నాయకత్వంలో బ్రహ్మాండమైన ప్రగతి సాధించామన్నారు. అన్ని రాష్ట్రాలకు తెలంగాణ రాష్ట్రం ఆదర్శంగా నిలుస్తుందని చెప్పారు. ప్రతిపక్షా పార్టీ నాయకులు సోషల్ మీడియాలో బిఆర్ఎస్ పార్టీపై దుర్మార్గమైన దుష్ప్రచారాలను గులాబీ సైనికులు తిప్పికొట్టాలని సూచించారు. రాష్ట్రంలో సకల వర్గాలను సీఎం కేసీఆర్ కడుపులో పెట్టుకుని కాపాడుతున్నారని ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు. రామగుండం నియోజకవర్గం ప్రజల సేవ కే తమ జీవింతం అకింతం చెసి ప్రజలకు జవాబుదారీగా పని చేస్తున్నానని అన్నారు. ఈ కార్యక్రమాల్లో మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్, అంతర్గాం జడ్పిటిసి ఆముల నారాయణ, బిఆర్ఎస్ నాయకులు కెంగర్ల మల్లయ్య, కౌశిక హరి, కార్పొరేటర్లు కౌశిక లత, బాలరాజ్‌కుమార్, కో ఆప్షన్ సభ్యులు రఫీ, నాయకులు మాదాసు రామ్మూర్తి, పాల్గొన్నారు.

## జీపీ కార్మికులు సమ్మెకు సిద్ధం కావాలి

### జీపీ కార్మికుల యూనియన్ గౌరవ అధ్యక్షులు ఎరవెల్లి ముత్యంరావు


సమావేశంలో మాట్లాడుతున్న ముత్యంరావు

**నవతెలంగాణ - పెద్దపల్లి టౌన్ :** గ్రామ పంచాయతీ కార్మికులు మళ్లీ సమ్మెకు సిద్ధం కావాలని, జీపీ కార్మికుల సంఘం గౌరవ అధ్యక్షుడు ఎరవెల్లి ముత్యంరావు పిలుపు నిచ్చారు. శుక్రవారం గ్రామపంచాయతీ యూనియన్ జిల్లా కమిటీ సమావేశం స్థానిక వ్యవసాయ మార్కెట్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పంచాయతీరాజ్‌శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, జీపీ కార్మికుల సమ్మె సందర్భంగా ఇచ్చిన హామీలను విస్మరించడంతో తిరిగి అక్టోబర్ 2 నుండి నిరవధిక సమ్మె చేయాలని రాష్ట్ర జేఏసీ నిర్ణయించిందని అన్నారు. అందులో భాగంగా దశలవారీగా ఆందోళన, పోరాటాలు నిర్వహించాలని అన్నారు. సెప్టెంబర్ 20, 21 తేదీలలో మండల కేంద్రంలో ధర్నాలు, 21వ తేదీన సమ్మె నోటిస్ ఇవ్వడం, 22 నుంచి 24వ తేదీలలో కలెక్టర్, డీపీవోలకు సమ్మె నోటీస్ ఇవ్వడం, 25 నుంచి 27వ తేదీ వరకు జిల్లా కేంద్రంలో ధర్నాలు, అక్టోబర్ ఒకటో తేదీన చలో హైదరాబాద్, అక్టోబర్ 2న నిరవధిక సమ్మె చేయాలని రాష్ట్ర జేఏసీ నిర్ణయించిందని అన్నారు.ఈ ఆందోళన కార్యక్రమాల్లో జిల్లాలోని గ్రామపంచాయతీ కార్మికులందరూ పాల్గొని విజయ వంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి కాజా, వివిధ మండలాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు శ్రీనివాస్, దేవేందర్, నరేష్, స్వామి, సాంబయ్య, శంకర్, రాజయ్య మల్లేష్, మండల బాధ్యులు, జిల్లా కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పెద్దపల్లిలో మనోహర్‌రెడ్డి కుటుంబ పాలన

### బీఎస్పీ పెద్దపెల్లి నియోజకవర్గ ఇంచార్జి దాసరి ఉష



**నవతెలంగాణ - పెద్దపల్లి టౌన్ :** తెలంగాణలో కేసీఆర్ కుటుంబ పాలన, పెద్దపల్లిలో దాసరి మనోహర్ రెడ్డి కుటుంబ పాలన నడుస్తోందని బీఎస్పీ పెద్దపల్లి నియోజకవర్గ ఇన్‌చార్జి దాసరి ఉష అన్నారు. శుక్రవారం పట్టణంలోని 8వ వార్డు విద్యానగర్‌లో 39వ రోజు మన ఊరు - మన ఉష కార్యక్రమం నిర్వహించారు. ఉష హాజరై బీఆర్ఎస్, కాంగ్రెస్, బిజెపి ప్రభుత్వాల దోపిడిని ఎండగడుతూ, ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. బీఎస్పి పార్టీ గెలిస్తే అందించే సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో బిఎస్పీ జిల్లా ఉపాధ్యక్షులు తోట వెంకటేష్ పటేల్, అసెంబ్లీ ఉపాధ్యక్షులు నార్లగోపాల్ యాదవ్, అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి సాతురి అనిల్, అసెంబ్లీ కోశాధికారి ఎండి రియాజ్, నియోజకవర్గ మహిళా, పెద్దపల్లి పట్టణ అధ్యక్షుడు రమిల్ల శారద, పట్టణ ఉపాధ్యక్షులు మాచర్ల బబ్లు, పట్టణ ప్రధాన కార్యదర్శి ఎండి అజీమ్ పాల్గొన్నారు. పెద్దపల్లి నియోజకవర్గంలో బీఎస్పీ గెలుపే లక్ష్యంగా ముందుకు సాగాలని బీఎస్పీ పెద్దపల్లి నియోజకవర్గ ఇన్‌చార్జి దాసరి ఉష పిలుపునిచ్చారు. శుక్రవారం దాసరి ఉష సమక్షంలో ఓదెల, సుల్తానాబాద్, జుల్లపల్లి మండలాల నుంచి కాంగ్రెస్, బీఆర్ఎస్, కుల పెద్ద మనుషులతో పాటు మహిళలు సుమారు 300 మందికి బిఎస్పి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

## స్ఫూర్తి మానసిక వికలాంగుల కేంద్రంలో అన్నదానం

**నవతెలంగాణ - పెద్దపల్లి టౌన్ :** పట్టణంలోని స్ఫూర్తి మానసిక వికలాంగుల కేంద్రంలో చిట్టిపెల్లి రాయమల్లు జ్ఞాపకార్థం వారి మనుమడు గుడాలా హరీష్ మాజీ కౌన్సిలర్ మానుపాటి శ్రీనివాస్ ఆధ్వర్యంలో శుక్రవారం అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లక్కం దినేష్, చిట్టావేనా రాంచరన్ , దొంతి మహేష్, రాజాం కార్తీక్, పుల్లూరి ప్రశాంత్,కె. శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
కరీంనగర్
శనివారం | సెప్టెంబర్ 16, 2023 | www.navatelangana.com

## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

### పిల్లల వైద్య నిపుణుడు డాక్టర్ కట్కూరి దేవేందర్‌రెడ్డి



డాక్టర్‌కు సన్మానిస్తున్న కరస్పాండెంట్

**నవతెలంగాణ - జమ్మికుంట**

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ప్రముఖ పిల్లల వైద్య నిపుణుడు డాక్టర్ కట్కూరి దేవేందర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం జమ్మికుంట పట్టణంలోని న్యూ మిలీనియం ప్లే స్కూల్లో పిల్లలకు ఆరోగ్యం, పరిశుభ్రతపై అవగాహన కార్యక్రమాన్ని పాఠశాల కరస్పాండెంట్ ముసిపట్ల తిరుపరెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. డాక్టర్ దేవేందర్‌రెడ్డి మాట్లాడుతూ పిల్లలు ఎక్కువగా చల్లని నీళ్ల తాగకూడదని, ప్రతి గంటకోకసారి చేతులు శుభ్రం చేసుకోవాలని తెలిపారు. ఏమైనా ఆరోగ్య సమస్యలు ఏర్పడితే భయాందోళనకు గురి కావాల్సిన అవసరం లేదని, వెంటనే వైద్యులను సంప్రదించి వారి సూచనలను పాటించాలని చెప్పారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ వరుణ్‌రెడ్డి, ఉపాధ్యాయులు లావణ్య, శారద, పావని, కిరణ్, శివకుమార్, రేణుక, మినాహజ్, మమత, తదితరులు పాల్గొన్నారు.

## జీపీ భవన స్లాబ్ పనులు ప్రారంభించిన ఎంపీపీ



**నవతెలంగాణ - చొప్పదండి :** చొప్పదండి మండలంలోని నూతనంగా ఏర్పడిన సాంబయ్యపల్లె గ్రామపంచాయతీ భవన నిర్మాణ స్లాబ్ పనులను ఎంపీపీ చిలుక రవీందర్ శుక్రవారం ప్రారంభించారు. ఎంపీపీ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం పాలనా సౌలభ్యం కోసం నూతన గ్రామ పంచాయతీలను ఏర్పాటు చేసిందన్నారు. నూతనంగా ఏర్పాటుచేసిన గ్రామపంచాయతీ భవనాలకు నిధులు మంజూరు చేయించిన ఎమ్మెల్యే సుంకె రవిశంకర్, మంత్రి గంగుల కమలాకర్, ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్ కుమార్‌కు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీటీసీ కట్టెకోల తారలక్ష్మణ్, ఏఈ విజయసారథి, వార్డు సభ్యులు దేవేందర్, మల్లేశ్వరరావు, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు రవీందర్ రావు, వేణు, సతీష్, కరుణాకర్, కళ్యాణ్ పాల్గొన్నారు.

## వివేకానందలో ఫ్రెషర్స్ డే హంగామా



**నవతెలంగాణ - కరీంనగర్ :** జిల్లా కేంద్రంలోని వివేకానంద డిగ్రీ, పీజీ కళాశాలలో డిగ్రీ ప్రథమ సంవత్సరం విద్యార్థులకు ఫ్రెషర్స్ డే వేడుకలను నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. మొదటి సంవత్సరంలో చేరిన విద్యార్థులు సరైన ప్రణాళికతో వారి లక్ష్యాలను రూపొందించుకుంటే జీవితంలో ఉన్నతంగా ఎదగవచ్చన్నారు. శాతవాహన విశ్వవిద్యాలయ పరీక్షల నియంత్రణ అధికారి శ్రీరంగ ప్రసాద్ మాట్లాడుతూ.. మారుతున్న కాలానికి అనుగుణంగా మనకు మనం నూతనంగా ఆవిష్కరించుకుంటేనే నేటి పోటీ ప్రపంచంలో ముందు వరుసలో ఉంటామని, అందుకు తగిన విధంగా సంసిద్ధంగా ఉండాలన్నారు. కళాశాల పూర్వ విద్యార్థి, సీఐ దేవేందర్ మాట్లాడుతూ.. మనం ఎంచుకునే లక్ష్యాలే మనల్ని ప్రపంచానికి విజేతగా ప్రకటిస్తాయని, ఆ లక్ష్యసాధనకు నిరంతర ప్రయత్నం చేయాలన్నారు. అనంతరం విద్యార్థులు చేసిన సాంస్కృతి కార్యక్రమాలు అలరించాయి. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సీహెచ్.శ్రీనివాస్, ఏసీఓ బి.సంపత్ కుమార్, వివిధ విభాగాధిపతులు ఏవో బి.శ్రవణ్ కుమార్, బి.రామేశ్వరరావు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ గోపీకృష్ణ, అధ్యాపకులు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, ఎన్సీసీ కేడెట్లు పాల్గొన్నారు.

## ఘనంగా ఇంజినీర్స్ డే వేడుకలు




**నవతెలంగాణ - జమ్మికుంట :** మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతి సందర్భంగా శుక్రవారం స్థానిక చాణిక్య డిగ్రీ, పీజీ కళాశాలలో ఇంజినీర్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కళాశాల ప్రిన్సిపాల్ వంశీకృష్ణ, డైరెక్టర్ శివ, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ఎస్.సాయిక్రిష్ణ పాల్గొన్నారు.

## కాంగ్రెస్ విజయభేరి సభను విజయవంతం చేయండి



**నవతెలంగాణ - ఇల్లందకుంట :** కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఈ నెల 17న హైదరాబాద్‌లో నిర్వహించే విజయభేరి సభను నాయకులు, కార్యకర్తలు విజయవంతం చేయాలని ఆ పార్టీ ఇల్లందకుంట మండల అధ్యక్షుడు ఇంగిలే రామారావు అన్నారు. మండల కేంద్రంలో శుక్రవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో పీసీసీ సభ్యుడు కర్ర భగవాన్‌రెడ్డి, ఫిషర్మెన్ కాంగ్రెస్ చైర్మన్ మల్లేష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు మొలుగురి సదయ్యతో కలిసి ఆయన మాట్లాడారు. ప్రతి బూత్ నుండి పదిమంది కార్యకర్తలు తరలివచ్చి విజయభేరిని సభను విజయవంతం చేయాలని అన్నారు. అనంతరం మండల అధ్యక్షుడిగా ఎన్నికైన రామారావును కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా సన్మానించి స్వీట్స్ పంపిణీ చేశారు.

## ఆదిత్య హాస్పిటల్‌లో అరుదైన శస్త్రచికిత్స



**నవతెలంగాణ - జమ్మికుంట**

జమ్మికుంట పట్టణంలోని ఆదిత్య హాస్పిటల్‌లో శుక్రవారం అరుదైన శస్త్రచికిత్స చేశారు. మహిళ కడుపునొప్పితో రాగా ఆపరేషన్ చేసి కడుపులో ఉన్న రెండు కిలోల కణితిని డాక్టర్లు తీసివేశారు. ఈ సందర్భంగా డాక్టర్ కార్తీక్‌రెడ్డి మాట్లాడారు. తీవ్ర కడుపు నొప్పితో బాధపడుతున్న స్థానిక మహిళ వివిధ హాస్పిటల్స్‌లో చూయించుకుంది. కడుపులో పెద్ద కణితి ఉందని నిర్ధారించుకొని ఆపరేషన్ చేయించుకునే ఆర్థిక స్థోమత లేని పరిస్థితులలో ఆదిత్య మల్టిస్పెషాలిటి హాస్పిటల్ వచ్చి తనను కలిసిందన్నారు. వెంటనే డాక్టర్ ఆమనిరెడ్డి తో కలిసి అతి తక్కువ ఖర్చుతో ఆపరేషన్ నిర్వహించి విజయవంతంగా దాదాపు రెండు కిలోల బరువు గల కణితిని తీసివేసినట్టు చెప్పారు. ఈ సందర్భంగా ఆ మహిళా కుటుంబ సభ్యులు డాక్టర్ కార్తికిరెడ్డి, డాక్టర్ ఆమనిరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

## బీఎస్పీ ఓబీసీ రాష్ట్ర చైర్మెన్‌గా జక్కని సంజయ్ కుమార్



**నవతెలంగాణ - కరీంనగర్ :** బహుజన్ సమాజ్ పార్టీ ఓబీసీ విభాగం రాష్ట్ర చైర్మెన్‌గా, కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్‌చార్జిగా బీఎస్పీ రాష్ట్ర అధికార ప్రతినిధిగా పని చేస్తున్న కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలం మొలంగూర్ గ్రామానికి చెందిన జక్కని సంజయ్ కుమార్‌ను నియమిస్తూ బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ప్రకటించారు. సందర్భంగా జక్కని సంజయ్ కుమార్ మాట్లాడుతూ.. రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, రాష్ట్ర, జిల్లా, అసెంబ్లీ, వివిధ మండలాల పార్టీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

## కాంగ్రెస్ విజయభేరి సభ పోస్టర్ ఆవిష్కరణ

**నవతెలంగాణ - కరీంనగర్ :** ఈ నెల 17న సోనియా గాంధీ ముఖ్య అతిథిగా కాంగ్రెస్ తలపెట్టిన విజయభేరి సభను విజయవంతం చేయాలని కోరుతూ కాంగ్రెస్ సీనియర్ నాయకురాలు రమ్యారావు రేగులపాటి రూపొందించిన వాల్‌పోస్టర్‌ను శుక్రవారం పార్టీ సేవాదళ్ జిల్లా చైర్మెన్, ఉత్తర తెలంగాణ ఇన్‌చార్జి ముస్తాక్ అహ్మద్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గుర్రం వాసు, రాష్ట్ర నాయకులు పొన్నం మధు, నాయకులు నాగరాజు, వెంకట రమణ, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# కమిషనర్ కార్యాలయం ముట్టడిస్తాం..

### ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి టేకుమల సమ్మయ్య



మానవహారంగా ఏర్పడి నిరసన తెలుపుతున్న అంగన్వాడీలు

**నవతెలంగాణ - కరీంనగర్**

అంగన్వాడీల సమస్యలు పరిష్కరించకుంటే కమిషనర్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి టేకుమల సమ్మయ్య అన్నారు. అంగన్వాడీ టీచర్స్, ఆయాల సమస్యలు పరిష్కరించాలని ఐదు రోజుల నుంచి రాష్ట్ర వ్యాప్తంగా సమ్మె కొనసాగుతుంది. అందులో భాగంగా శుక్రవారం కరీంనగర్ జిల్లా కలెక్టరేట్ కార్యాలయం నుంచి గీతా భవన్ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించి, అనంతరం కండ్లకు గంతలు కట్టుకొని మానవారాన్ని నిర్వహించి నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా సమ్మయ్య మాట్లాడుతూ.. అంగన్వాడీ సమస్యలను పరిష్కరించాలని ఐదు రోజుల నుంచి రాష్ట్ర వ్యాప్తంగా సమ్మె చేస్తుంటే ప్రభుత్వం దున్నపోతు మీద వాన పడ్డట్టు వ్యవహరిస్తూ అంగన్వాడీ సమస్యలను పరిష్కరించడంలో పూర్తిగా విఫలమవుతుందని విమర్శించారు. వెంటనే అంగన్వాడీ జేఏసీ యాక్షన్ కమిటీని పిలిచి చర్చ జరపాలని లేకపోతే చలో కమిషనరేట్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. సమ్మెకు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు కవ్వంపల్లి సత్యనారాయణ మద్దతు తెలిపారు. అలాగే సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎడ్ల రమేష్ అంగన్వాడీలకు సంఘీభావం తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు కర్ర సత్యప్రసన్నారెడ్డి, మహిళా నాయకురాలు భాగ్య, కాంగ్రెస్ నాయకులు, తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఏ.రజిత, డి.రజిత, జిల్లా నాయకురాలు అనురాధ, అరుణ, విజయ, శైలజ, పద్మ, శారద, భారతి, రాజా దేవి, సంధ్య, ఫరీదా, కరుణ, ధన, జయలక్ష్మి, అంజలి తదితరులు పాల్గొన్నారు.

# విజయభేరి సభకు తరలిరండి..

### నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్‌రెడ్డి


విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న కోమటిరెడ్డి నరేందర్‌రెడ్డి

**నవతెలంగాణ - కరీంనగర్**

ఆదివారం సాయంత్రం తుక్కుగూడలో జరిగే విజయభేరి సభకు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్‌రెడ్డి కోరారు. నగర కాంగ్రెస్ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఒకే వేదికపై సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, మల్లికార్జునఖర్గేతో పాటు కాంగ్రెస్ అగ్ర నాయకత్వమంతా పాల్గొనే విజయభేరి సభకు కరీంనగర్ నియోజకవర్గం నుంచి అధిక సంఖ్యలో పాల్గొనడానికి ఏర్పాట్లు చేస్తున్నామని అన్నారు. అదే సభలో ప్రకటించే అయిదు గ్యారంటీ హామీలను సీడబ్లూసీ ప్రతినిధి సమక్షంలో సోమవారం అన్ని నియోజకవర్గాల్లో కార్డు పంపిణీ చేస్తారని, అందులో భాగంగా కరీంనగర్‌లో పంపిణీ చేస్తామని తెలిపారు. కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్‌కు నాలుగున్నరేళ్ల తర్వాత కరీంనగర్ ప్రజలు గుర్తుకు వచ్చారన్నారు. గంగులతో లోపాయికారి ఒప్పందం ఉంది కాబట్టే స్మార్ట్ సిటీ పనులు అస్తవ్యస్తంగా జరిగినా, కేబుల్ బ్రిడ్జి అప్రోచ్ రోడ్డు కుంగినా, కూడళ్ల సుందరీకరణలో అవినీతి జరిగినా అన్ని అభివృద్ధి పనులలో అవినీతి రాజ్యమేలినా ఏ ఒక్క రోజు మాట్లాడలేదని ఆరోపించారు. విలేకరుల సమావేశంలో సయ్యద్ అఖిల్, గుండాటి శ్రీనివాస్‌రెడ్డి, దన్న సింగ్, లయాక్, షబానా మహమ్మద్, నెల్లి నరేష్, ముల్కల కవిత, ఊరడి లత, తదితరులు పాల్గొన్నారు.

# పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లు పెట్టాలి

### ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు బెజ్జంకి అనిల్ మాదిగ


మాట్లాడుతున్న బెజ్జంకి అనిల్ మాదిగ

**నవతెలంగాణ - కరీంనగర్**

ఎస్సీ వర్గీకరణ బిల్లు ఈ ప్రత్యేక పార్లమెంట్ సమావేశాల్లో పెట్టాలని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు బెజ్జంకి అనిల్ మాదిగ అన్నారు. ఎస్సీ వర్గీకరణ బిల్లు ఈనెల 18 నుంచి 22వ తేదీ వరకు జరుగుతున్న ప్రత్యేక పార్లమెంట్ సమావేశాల్లో ఆమోదించాలని డిమాండ్ చేస్తూ కరీంనగర్ కలెక్టర్ కార్యాలయం ఎదుట ఎమ్మెస్పీ కరీంనగర్ నియోజకవర్గ కన్వీనర్ దండు అంజయ్యా మాదిగ ఆధ్వర్యంలో 4వ రోజు నిరాహార దీక్ష కొనసాగుతుంది. ఈ సందర్భంగా బెజ్జంకి అనిల్ మాదిగ మాట్లాడారు. దీక్ష కార్యక్రమంలో చిలుముల రాజయ్య, దండు అంజయ్యా, గొర్రె రాజయ్య, తాండ్ర నర్సన్న, చంటి అంజయ్యా, కొత్తూరి రాజన్న, గుంటుకు జితేందర్, అంతడుపుల సంపత్, కొమ్ముల రాజమల్లు, నక్క లక్ష్మణ్, బూత్కురి మల్లయ్య పాల్గొన్నారు.

# వివేకానంద ఇంజనీరింగ్ కళాశాలలో ఇంజినీర్స్ డే




**నవతెలంగాణ - కరీంనగర్**

స్థానిక వివేకానంద ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ కళాశాలలో మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతి ఘనంగా నిర్వహించారు. సూపరింటెండెంట్ ఇంజినీర్ వడ్లకొండ గంగాధర్ మాట్లాడారు. మోక్షగుండం విశ్వేశ్వరయ్య జీవితం ప్రతి ఒక్కరికి ఆదర్శమని, విద్యార్థులు ఆయన నిర్దేశించిన మార్గంలో నడవడం ద్వారా ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని అన్నారు. డీఈ జే.రాజం మాట్లాడుతూ.. విశ్వేశ్వరయ్య సాధించిన ఘనతలను తెలిపారు. కళాశాల అడిషనల్ డైరెక్టర్ బి.గోవిందరావు మాట్లాడుతూ.. మహనీయుల జయాపజయాలను చదివి వారి అడుగు జాడల్లో నడవాలన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి.మురళి మాట్లాడుతూ.. మైసూరు అంతగా అభివృద్ధి పథంలో ఉండడానికి కారణం విశ్వేశ్వరయ్య అని తెలిపారు. కళాశాల ఏఓ సాగి సుధాకర్‌రావు, ఏడీఈ నరేందర్, కే.లక్ష్మణ్, వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## అంగన్వాడీలకు ఉద్యోగ భద్రత కల్పించాలి




**నవతెలంగాణ - గన్నేరువరం :** అంగన్వాడీ టీచర్ల న్యాయమైన డిమాండ్లు నెరవేర్చి ఉద్యోగ భద్రత కల్పించాలని జిల్లా కలెక్టరేట్ ముందు సమ్మెకు దిగారు. ఈ సమ్మెలో మండలంలోని అంగన్వాడీ టీచర్లు ప్లకార్డులతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా పులి శారద, అటికం రజిత మాట్లాడుతూ గౌరవ వేతనం రూ.26వేలు, ఉద్యోగ భద్రత, ప్రభుత్వ ఉద్యోగ మహిళలకు ఇచ్చే విధంగా ప్రసూతి సెలవులు, రిటైర్మెంట్ పెన్షన్ విధానం అమలు చేయాలన్నారు. కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు సుమ, కుదరవతి, పద్మ, శ్యామల, రేవతి, ప్రేమలత, పుష్పలత, మచ్చమ్మ పాల్గొన్నారు.

## అఖిల భారత మహిళా కాంగ్రెస్ వ్యవస్థాపక దినోత్సవం



**నవతెలంగాణ - కరీంనగర్**

అఖిల భారత మహిళా కాంగ్రెస్ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా స్థానిక జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో జిల్లా మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కర్ర సత్య ప్రసన్నారెడ్డి హాజరై పార్టీ పతాకాన్ని ఎగురవేశారు. ఈ సందర్భంగా కర్ర సత్య ప్రసన్న రెడ్డి మాట్లాడుతూ.. మహిళలకు కాంగ్రెస్ అండగా ఉంటూ పెద్దపీట వేస్తుందన్నారు. కార్యక్రమంలో నాయకురాళ్లు భారతమ్మ, సంధ్య, సత్యా, లావణ్య, కవిత, పుష్ప, పద్మ, దేవేంద్ర, సుజాత, కవిత, సునీత, అనుష, రజిత, మాలోతు మహాలక్ష్మి పాల్గొన్నారు.

## 'పొన్నం పోరాట ఫలితమే కరీంనగర్‌లో మెడికల్ కళాశాల'

**నవతెలంగాణ - తిమ్మాపూర్ :** మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ ఆమరణ నిరహార దీక్ష నిర్వహించిన ఫలితమే నేడు కరీంనగర్‌లో మెడికల్ కళాశాల ప్రారంభించారని యువజన కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి తొర్తి అరవింద్ అన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ కేసీఆర్ నిర్లక్ష్యం వల్లనే కరీంనగర్‌లో మెడికల్ కళాశాల ఏర్పాటుకు దాదాపు 9 సంవత్సరాలు పట్టిందన్నారు. కరీంనగర్‌కు సీఎం కేసీఆర్ ప్రకటించిన మెడికల్ కళాశాల ఇతర జిల్లాలకు 5 ఆగస్ట్ 2017లో తరలి వెళ్లడంతో కరీంనగర్ జిల్లాకు అన్యాయం జరుగుతుందని అనాడు పొన్నం దీక్ష చేపట్టారని గుర్తుచేశారు.

## బీజేపీ బైక్ ర్యాలీ

**నవతెలంగాణ - తిమ్మాపూర్ :** సెప్టెంబర్ 17 తెలంగాణ విమోచన దినోత్సవంపై రాష్ట్ర ప్రభుత్వం అధికారిక ప్రకటన చేయాలని డిమాండ్ చేస్తూ బీజేపీ అసెంబ్లీ ఆధ్వర్యంలో శుక్రవారం మండలంలోని మహాత్మానగర్ నుండి అల్గునూర్ చౌరస్తా వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఇనుకొండ నాగేశ్వర్‌రెడ్డి జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. మానకొండూర్ అసెంబ్లీ కన్వీనర్ ముత్యాల జగన్‌రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దరువు ఎల్లన్న, గడ్డం నాగరాజు, సొల్లు అజయ్ వర్మ, నాయకులు సాయిని మల్లేషం, మాడ వెంకట్‌రెడ్డి, అలివేలి సమ్మిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి పరామర్శ



**నవతెలంగాణ - సైదాపూర్ :** మండలంలోని బొమ్మకల్ గ్రామంలో ఇటీవల రుద్రారపు రాజయ్య మృతిచెందాడు. ఆయన కుటుంబాన్ని మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్‌గౌడ్ శుక్రవారం పరామర్శించారు. ఆయనవెంట నాయకులు తీగల పద్మనాభం, ఒడ్నాల శ్రీనివాస్, పంజాలా శంకర్, ఏరుకొండ రవి, ఓజ్జా కొమురయ్య, నడిగడ్డ సారయ్య, కనుకయ్య, ఎరుకొండ రాజేష్, న్యాదండ్ల రాజకుమార్, తదితరులు ఉన్నారు.

## అక్టోబర్ 5, 6, 7 తేదీల్లో కోల్ ఇండియా, సింగరేణిలో సమ్మె

### ఏఐటీయూసీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సీతారామయ్య, రాజ్‌కుమార్


.మాట్లాడుతున్న ఏఐటీయుసి అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు

**నవతెలంగాణ-గోదావరిఖని :** బొగ్గు గని కార్మికుల 11వ వేజ్ బోర్డు ఒప్పందం వల్ల అధికారుల వేతనాలు తగ్గాయని, కార్మికుల వేతనాలు పెరిగాయని అధికారుల సంఘం వేతన ఒప్పందం రద్దు చేయాలని కోరుతూ కోర్టులో కేసు వేసిందని, అధికారుల సంఘం తీరును వ్యతిరేకిస్తూ అక్టోబర్ 5, 6, 7 తేదీల్లో కోల్ ఇండియా, సింగరేణిలో జాతీయ కార్మిక సంఘాలు సమ్మె చేయాలని పిలుపునిచ్చాయని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య, ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్ తెలిపారు. శుక్రవారం గోదావరిఖని ప్రెస్ క్లబ్‌లో జరిగిన ప్రెస్‌మీట్‌లో వారు పాల్గొని మాట్లాడుతూ.. కార్మికులకు తమకంటే జీతాలు ఎక్కువ పెరిగాయని అధికారుల సంఘం కోర్టు కు వెళ్ళడం దుర్మార్గమైన చర్య అని వారు విమర్శించారు. అధికారులు జీతాలు పెంచుకోవడానికి కార్మికులు అడ్డుపడ్డారా అని వారు ప్రశ్నించారు. అధికారులు తమ జీతాల పెంపు కోసం యాజమాన్యంపై ఒత్తిడి తేకుండా కోర్టుకు పోవడం బొగ్గు గనుల చరిత్రలో మొదటి సారి అని పేర్కొన్నారు. ఇది సరైన విధానం కాదని వారు తెలిపారు. కోర్టులో కేసు విరమణ కోసం యాజమాన్యం తగు చర్యలు తీసుకోవాలని, లేకుంటే అక్టోబర్ 5, 6, 7 తేదీల్లో సమ్మె చేస్తామని వారు హెచ్చరించారు. ఈ సమావేశంలో ఏఐటియుసి నాయకులు ఎల్ ప్రకాశ్, కే.స్వామి, ముస్కె సమ్మయ్య, అక్బర్ అలీ, కందుకూరి రాజారత్నం,రంగు శ్రీనివాస్, ఎస్ వెంకట్ రెడ్డి, గండి ప్రసాద్, మద్దెల దినెష్, బుర్ర తిరుపతి, అఫ్రోజ్ ఖాన్, జి.ప్రభుదాస్, తాని రాజబాబు, ఆకునూరి శంకరయ్య, వొన్నాల లక్ష్మి నారాయణ, సదా మల్లేశ్, బండారి కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

## గృహలక్ష్మి పథకంపై గ్రామస్తుల ఆందోళన


సర్పంచ్‌ను నిలదీస్తున్న నాయకులు, గ్రామస్తులు

**నవతెలంగాణ-ముత్తారం :** ముత్తారం మండలం సీతంపేట గ్రామంలో అనర్హులను గృహలక్ష్మి పథకంకు ఎంపిక చేశారని కాంగ్రెస్ నాయకులు, గ్రామస్తులు ఆరోపించారు. ఈ మేరకు శుక్రవారం వారు సర్పంచ్ పులిపాక నగేష్‌ను నిలదీశారు. బిఆర్ఎస్ నాయకుల కుటుంబ సభ్యులకు, ప్రభుత్వ ఉద్యోగులకు ఈ పథకం ఎలా ఇచ్చారని అక్కడి ప్రజలతో కలిసి కాంగ్రెస్ నాయకులు సర్పంచ్‌ను ప్రశ్నించారు. దీంతో సర్పంచ్ తనకు సంబంధం లేదని, ఆ ఎంపికను ఎంపీపీ జక్కుల ముత్తయ్య చేశారని తెలిపి, చేతులు దులుపుకున్నారన్నారు. దీంతో సంబంధం లేకపోతే సర్పంచ్ పదవీకి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. అయితే అక్కడే ఉన్న ఎంపీపీ 'నా ఇష్టం అయినవారిని ఎంపిక చేస్తామని, బీఆర్ఎస్ పార్టీలో చేరి కండువా వేసుకుంటేనే అర్హులుగా గుర్తిస్తామని అన్నారని' కాంగ్రెస్ నాయకులు ఆరోపించారు.

## రచనలు ప్రజల్లోకి వెళ్లినప్పుడే వాటికి సార్థకత


మాట్లాడుతున్న ప్రముఖ కవి

**నవతెలంగాణ-గోదావరిఖని టౌన్ :** సాహితీ వేత్తలు రాసిన రచనలు ప్రజల్లోకి వెళ్లినప్పుడే వాటికి సార్థకత చేకూరుతుందని ప్రముఖ కవి నిధి అన్నారు. గోదావరి ఖని స్నేహ సాహితీ గ్రంథాలయంలో అభ్యుదయ రచయితల సంఘం ఉమ్మడి కరీంనగర్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో ప్రముఖ కవి రాకుమార అమరవాణి పుస్తక ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన నిధి ( బ్రహ్మ చారి) మాట్లాడుతూ రాకుమార అద్భుతమైన రచనలు చేశారని ఈ అమరవాణి లాంటి పుస్తకాలు ప్రజలు చదువుకునేందుకు అందుబాటులోకి రాసిన అవసరం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో అరసం జాతీయ కార్యదర్శి వేల్పుల నారాయణ, ఎడిటర్ చంద్రప్రకాశ్ గుప్త, దాదా సలాం, బాలసాని రాజయ్య, మ్యాజిక్ రాజా, లెనిన్, పోచయ్య, వెంకటేష్, దాస్యం లక్ష్మయ్య, గాయకుడు, పాటలు, రచయిత కె.స్వామి, నటుడు చంద్రప్రకాష్ తదితరులున్నారు. ఈ సందర్భంగా కవి రాకుమారను నిర్వాహకులు ఘనంగా సన్మానించారు.

## చర్చలు చేసి సమ్మె విరమింప చేయాలి

**నవతెలంగాణ-గోదావరిఖని :** రాష్ట్ర వ్యాప్తంగా అంగన్‌వాడీ సిబ్బంది చేస్తున్న న్యాయపరమైన సమ్మెను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా కోశాధికారి ఎం.రామాచారి, మండల కన్వీనర్ తూడూరి శ్రీనివాస్ గౌడ్, సిఐటియు సీనియర్ నాయకులు అడారి నర్సింగ రావు, మాలెం సురేష్, తమ్మనవేని శంకర్, కె.కరుణాకర్, బి.మహేష్‌లు ఒక సంయుక్త ప్రకటనలో పేర్కొన్నారు. సమ్మె పట్ల అధికారుల బెదిరింపులు ఆపాలని పేర్కొన్నారు. అంగనవాడి ఉద్యోగులకు కనీస వేతనం 26,000 చెల్లించాలని పర్మినెంట్ చేయాలని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాడ్యుటి పిఎఫ్ సౌకర్యం కల్పించాలని, వెంటనే రాష్ట్ర ప్రభుత్వం కార్మిక సంఘాలతో చర్చలు జరిపి సమ్మె విరమింప చేయాలని డిమాండ్ చేశారు.

## గంగపుత్ర బెస్త కులస్తులకు బీఎస్పీ నుండి 6 సీట్లు కేటాయించాలి



**నవతెలంగాణ-గోదావరిఖని టౌన్ :** గంగపుత్ర బెస్త కులస్తులకు బీఎస్పీ నుండి 6 సీట్లు కేటాయించాలని బీఎస్పీ కేంద్ర కార్యాలయంలో ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్.ఎస్.ప్రవీణ్ కుమార్‌కు తెలంగాణ రాష్ట్ర గంగపుత్ర చైతన్య సమితి రాష్ట్ర అధ్యక్షుడు మంగిళిపల్లి శంకర్ వినతి పత్రం అందజేశారు. గంగపుత్ర బెస్త కులస్తులు దశాబ్దాలుగా అన్యాయానికి గురవుతున్నారని, వచ్చే ఎన్నికలలో గంగపుత్ర బెస్త కులస్తులకు 6 సీట్లు కేటాయిస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. కార్యక్రమంలో బీఎస్పీ నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు పల్లికొండ నర్సయ్య, రామగుండం నియోజకవర్గ ఇంచార్జ్ గోలివాడ ప్రసన్న కుమార్, గంగపుత్ర చైతన్య సమితి నాయకులు కైరంకొండ నర్సింగ్, ప్రవీణ్, నాయకులు కుందూరు సంపత్, గడ్డం చంద్రకుమార్, ఆసుకూరి శ్యామ్ తదితరులున్నారు.

## పాతగూడూరులో బీజేపీ జెండా ఆవిష్కరణ

**నవతెలంగాణ -ఎండపల్లి :** మండలంలోని పాతగూడూర్ గ్రామంలో జాతీయ కార్యవర్గ సభ్యులు మాజీ ఎంపీ గడ్డం వివేక్ వెంకటస్వామి జెండా ఆవిష్కరణ చేశారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు గాజుల మల్లేశం, అధికార ప్రతినిధి మర్రిపెల్లి సత్యం, స్వచ్ఛభరత్ స్టేట్ కన్వీనర్ మంచే రాజేశం, కొమ్ము రాంబాబు, ధర్మపురి నియోజకవర్గ కన్వీనర్ కస్తూరి సత్యం, నాయకులు కందికట్ల రాజేశం, ఎనగందుల తిరుపతి, జాడి రాజేశం, బుద్దె బాపన్న, పోచన్న, బుసరపు వెంకటేష్, కార్యకర్తలు ఆకుల మధుసూదన్, మెట్టుపెల్లి సాగర్, మేడిపెల్లి రామాంజనేయులు, బొల్లం శ్రీకాంత్,జక్కుల సాగర్, తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీలో భారీగా చేరికలు

**నవతెలంగాణ-ముత్తారం:** ముత్తారం మండలం ఓడేడు గ్రామానికి చెందిన మొగిలి నరేష్‌తోపాటు వారి అనుచరులు సుమారు 150 మంది బిజెపిలో చేరారు. బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చంద్రుపట్ల సునీల్ సమక్షంలో శుక్రవారం వారు పార్టీలో చేరగా, వారికి ఆయన బిజెపి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. జిల్లా అధికార ప్రతినిధి పోతరవేణి క్రాంతికుమార్, మండల ఇంచార్జ్ బిరుదు గట్టయ్య, సీనియర్ నాయకులు పెయ్యల కుమార్, కెక్కెర్ల మహేష్, నవీన్ శర్మ, ప్రశాంత్, కోరబోయిన మల్లిక్ తదితరులున్నారు.

# కార్మికులకు కనీస వేతనం రూ.12000 ఇవ్వాలి

మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి, సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్

- ఇందిరాపార్క్ వద్ద తెలంగాణ రాష్ట్ర యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయీస్ యూనియన్ మహాధర్నా


ఇందిరాపార్క్ ధర్నాచౌక్ వద్ద జరిగిన మహా ధర్నాలో మాట్లాడుతున్న జూలకంటి రంగారెడ్డి, పాలడుగు భాస్కర్

**నవతెలంగాణ- ముషీరాబాద్**

విద్యుత్ సంస్థల్లో పనిచేస్తున్న 23 వేల మంది ఆర్టిజన్లు, కన్వర్షన్లను పర్మినెంట్ చేయాలని మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి, సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జీవో నెంబర్ 11 ప్రకారం కార్మికులకు కనీస వేతనం రూ.12000 ఇవ్వాలన్నారు. తెలంగాణ రాష్ట్ర యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయీస్ యూనియన్ ఆధ్వర్యంలో శుక్రవారం హైదరాబాద్ ఇందిరాపార్క్ ధర్నాచౌక్ వద్ద మహా ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా జూలకంటి రంగారెడ్డి, పాలడుగు భాస్కర్ మాట్లాడుతూ.. తెలంగాణ ట్రాన్స్‌కో జెన్‌కో శాశ్వత ఉద్యోగులకు ఈపీఎఫ్, జీపీఎస్ సమస్య చాలా తీవ్రంగా ఉందని తెలిపారు. తెలంగాణ ట్రాన్స్‌కో -జెన్‌కో ఎన్‌పీడీపీఎల్ హైదరాబాద్, వరంగల్ విద్యుత్ సంస్థల్లో పనిచేస్తున్న 23 వేల మంది ఆర్టిజన్స్, కన్వర్షన్స్ కార్మికులను వెంటనే పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. వరంగల్ బేస్‌గా ఉన్న ఎంపీడీపీఎల్ కంపెనీలో 1,536, ఎస్పీడీసీఎల్‌లో గల 53 మంది అన్‌మెన్స్ కార్మి కులను ఆర్టిజన్లుగా గుర్తించాలన్నారు. పీస్‌రేట్ కార్మికులైన బిల్ కలెక్టర్లు, స్పాట్ బిల్డర్స్, ఎస్పీఎం, పీఏఏలుగా పనిచేస్తున్న కార్మికులకు జీవో నెంబర్ 11 ప్రకారం కనీస వేతనం రూ.12000 ఇవ్వాలని డిమాండ్ చేశారు. విద్యుత్ శాఖ శాశ్వత ఉద్యోగులకు ఈపీఎఫ్ టు జీపీఎఫ్ సమస్య చాలా తీవ్రంగా ఉందన్నారు. విద్యుత్ సంస్థల్లో ప్రమోషన్స్ ఇవ్వడం లేదని, సీనియారిటీ ప్రకారం ప్రమోషన్స్ వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఎన్‌పీడీసీఎల్ పరిధిలో 2011లో రిక్రూట్‌మెంట్ చేసిన జేఎల్‌ఎంలకు రావాల్సిన వేల రూపాయల ఏరియన్స్ ఇవ్వ కుండా యాజమాన్యం కాలయాపన చేస్తోందని, వెంటనే ఇవ్వాలని కోరారు. విద్యు త్ వినియోగదారుల సంఖ్య పెరుగుతున్న కారణంగా ఉద్యో గుల సంఖ్య తక్కు వగా ఉండటంతో మెరుగైన సేవలు అందడం లేదన్నారు. మరో 18 నుంచి 20 వేల మంది ఉద్యోగులను రిక్రూట్ చేయాల్సి ఉందని, వెంటనే ఖాళీ పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ మహా ధర్నాలో యూనియన్ రాష్ట్ర గౌరవ అధ్య క్షులు ఈశ్వరరావు, ప్రధాన కార్యదర్శి గోవర్ధన్, డిప్యూటీ జనరల్ సెక్రెటరీ వెంకటరాజు, ప్రసాద్ రాజు, ఆర్గనై జింగ్ సెక్రటరీలు సుధాకర్, రవీంద్ర ప్రసాద్, శశికళ బసవ రాజు, ఎస్పీడీసీఎల్ అధ్యక్ష కార్యదర్శులు చంద్రారెడ్డి, సత్యం, ఎన్పీడీసీఎల్ అధ్యక్ష కార్యదర్శులు ప్రసాద్ పాల్గొన్నారు.

## ఆ రెండూ కాకుండా నేను రాజకీయ నాయకుడినయ్యా!

- అమ్మకు డాక్టర్ కావాలని.. నాన్నకు ఐఏఎస్ కావాలని కోరిక..
- రాజన్నసిరిసిల్ల జిల్లా మెడికల్ కాలేజీ ప్రారంభోత్సవంలో మంత్రి కేటీఆర్

**నవతెలంగాణ- సిరిసిల్ల రూరల్ / కరీంనగర్ / కొత్తపల్లి**

'1993లో నేను బయాలజీ స్టూడెంట్‌గా ఉన్నప్పుడు ఎంసెట్ రాస్తే 1600 ర్యాంకు వచ్చింది.. అయినా మెడిసిన్ సీట్ రాలేదు. మా అమ్మకు నేను డాక్టర్ కావాలని, నాన్నకు ఐఏఎస్ కావాలనే కోరిక ఉండేది. ఆ రెండూ కాకుండా నేను రాజకీయ నాయకుడిని అయ్యాను' అని ఐటీ, పరిశ్రమలశాఖ మంత్రి కేటీఆర్ వ్యాఖ్యానించారు. రాజన్నసిరిసిల్ల జిల్లా కేంద్రంలో శుక్రవారం మెడికల్ కాలేజీని రాజధాని నుంచే సీఎం కేసీఆర్ వర్చువల్ పద్ధతిలో ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కేంద్రంలో నిర్వహించిన ప్రారంభోత్సవ వేదికలో మంత్రి కేటీఆర్ మాట్లాడారు. రాష్ట్రంలో ప్రభుత్వ ప్రయివేటు మెడికల్ కళాశాలల్లో ప్రతి సంవత్సరమూ 10వేల మంది విద్యార్థులు వైద్య విద్యను పూర్తి చేసి డాక్టర్లుగా బయటకు వస్తున్నారని చెప్పారు. దేవుని రూపంలో అత్యవసర పరిస్థితుల్లో ప్రాణం కాపాడే వైద్యున్ని ప్రజలు గౌరవిస్తారని, అంతటి ప్రాధాన్యతన ఉన్నదే వైద్య వృత్తి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వైద్య రంగంపై ప్రత్యేక దృష్టిసారించి ప్రతి జిల్లాలో మెడికల్ కాలేజీని ప్రారంభించి పేదలకు మెరుగైన వైద్యసేవలను అందుబాటులోకి తీసుకొస్తుందన్నారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ రాఘవ రెడ్డి, సెస్ చైర్మెన్ చిక్కాల రామారావు, రాష్ట్ర పవర్ లూం, టెక్స్‌టైల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మెన్ గూడూరి ప్రవీణ్, టెస్కాబ్ చైర్మెన్ కొండూరి రవీందర్, రైతుబంధు సమితి అధ్యక్షులు గడ్డం నర్సయ్య, మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళా చక్రపాణి, జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి, ఎస్పీ అఖిల్ మహాజన్, అదనపు కలెక్టర్‌లు, మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్, విద్యార్థులు పాల్గొన్నారు.

### దేశానికి వైద్యం అందించే స్థాయికి తెలంగాణ

బీసీ సంక్షేమ శాఖ మంత్రి గంగుల కమలాకర్

'దేశానికి వైద్యం అందించే స్థాయికి తెలంగాణ ఎదిగింది. ప్రతి జిల్లాకు ఒక మెడికల్ కాలేజీని ప్రారంభించిన ముఖ్యమంత్రి కేసీఆర్ దార్శనికత వైద్య రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకువస్తుంది' అని బీసీ సంక్షేమ శాఖ మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. కరీంనగర్ జిల్లా కేంద్ర శివారులోని కొత్తపల్లిలో ఏర్పాటు చేసిన మెడికల్ కాలేజీ తాత్కాలిక భవనాల ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంత్రి గంగుల మాట్లాడారు. గతంలో వైద్య విద్య కోసం చైనా, ఉక్రెయిన్, ఫిలిప్పిన్స్ తదితర దేశాలకు వెళ్లి చదివేవారని గుర్తు చేశారు. గతంలో 5 వైద్య కళాశాలలు ఉంటే, తెలంగాణ వచ్చిన తర్వాత ప్రతి జిల్లాకు ఒక వైద్య కళాశాల ఏర్పాటు చేసుకున్నామని అన్నారు. అంతకుముందు రేకుర్తి బ్రిడ్జి వద్ద మంత్రి జెండా ఊపి విద్యార్థుల ర్యాలీని ప్రారంభించారు. అనంతరం వైద్య కళాశాలలో విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు అలరించాయి. కార్యక్రమంలో రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు బోయినపల్లి వినోద్ కుమార్, కలెక్టర్ బి.గోపి, జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ కనుమల్ల విజయ, ఎమ్మెల్సీ ప్రభుత్వ విప్ పాడి కౌశిక్ రెడ్డి, ఎమ్మెల్యేలు రసమయి బాలకిషన్ సుంకే రవిశంకర్ పాల్గొన్నారు.



## అంగన్వాడీ ఆయా ఆత్మహత్య

- కుటుంబాన్ని ఆదుకోవాలి : తెలంగాణ అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు సునిత

**నవతెలంగాణ- ఉట్నూర్/ ఆదిలాబాద్‌టౌన్**

సమస్యలను పరిష్కరించాలని ఐదు రోజులుగా సమ్మె చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో మనస్తాపానికి గురైన అంగన్‌వాడీ కేంద్రం ఆయా ఆత్మహత్య చేసుకుంది. ఆదిలాబాద్ జిల్లా ఉట్నూర్ మండలం ఉమ్రి-కొలాంగూడకు చెందిన ఆత్రం రంభ(30) శుక్రవారం పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకుంది. వివరాలిలా ఉన్నాయి.. ఏఎస్ఐ దిలీప్ తెలిపిన వివరాల ప్రకారం.. సమస్యలు పరిష్కరించాలని అంగన్‌వాడీలు సమ్మె చేస్తున్నారు. ప్రభుత్వం నుంచి స్పందన లేకపోవడంతో రంభ మనస్తాపానికి గురైంది. దాంతో శుక్రవారం పురుగులమందు తాగి ఆత్మహత్యాయత్నం చేసుకుంది. గమనించిన కుటుంబ సభ్యులు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించలోపే మృతిచెందింది. మృతురాలి భర్త సోనేరావ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్టు ఏఎస్ఐ దిలీప్ తెలిపారు. అంగన్వాడీ ఉట్నూర్ డివిజన్ నాయకులు రత్నమాల, ముక్త తదితరులు ఆస్పత్రికి చేరుకొని మృతదేహాన్ని పరిశీలించి నివాళి అర్పించారు. ప్రభుత్వం సమస్యలను పట్టించుకోకపోవడంతోనే రంభ ఆత్మహత్య చేసుకుందని ఆవేదన వ్యక్తం చేశారు.

**హెల్పర్ కుటుంబాన్ని ఆదుకోవాలి : సునిత**

మానసిక ఒత్తిడికి గురై ఆత్మహత్య చేసుకున్న ఆయా రంభ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని అంగన్వాడీ టీచర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు సునీత డిమాండ్ చేశారు. తోటి అంగన్వాడీ టీచర్‌కు ఫోన్ చేసి సమ్మెలో పాల్గొంటానికి వస్తున్నానని చెప్పి.. అంతలోనే ఆత్మహత్య చేసుకోవడం బాధాకరమన్నారు. అంగన్వాడీ కేంద్రం తాళం విషయంలో అధికారులు బెదిరింపులకు పాల్పడ్డారని తెలిపారు. అధికారుల వేధింపుల వల్లే ఆయా ఆత్మహత్య చేసు కుందని, ఆమె కుటుంబానికి ప్రభుత్వం రూ.10 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని డిమాండ్ చేశారు.

## విద్యార్థులకు 'దసరా కానుక'

(మొదటిపేజీ తరువాయి)

రాష్ట్ర ప్రభుత్వం దసరా నుంచి అమలు చేయనున్నది. తమిళనాడులో విజయవంతంగా అమలు తమిళనాడులో విజయవంతంగా అల్పాహారం పథకం అమలవుతున్నది. ఆ పథకం విధానాన్ని పరిశీలించి రావాలంటూ ఐఏఎస్ అధికారుల బృందాన్ని సీఎం కేసీఆర్ ఇటీవలే అక్కడకు పంపించారు. కాగా అక్కడ విజయవంతంగా అమలవుతున్న 'విద్యార్థులకు అల్పాహారం పథకం'ను అధ్యయనం చేసిన అధికారుల బృందం ప్రభుత్వానికి నివేదిక అందించింది. తమిళనాడులో కేవలం ప్రాథమిక పాఠశాలల వరకే అమలు చేస్తున్నారనే విషయాన్ని సీఎం కేసీఆర్ దృష్టికి తెచ్చింది. కాగా విద్యార్థుల విషయంలో మానవీయ కోణంలో ఆలోచించే కేసీఆర్ ఖర్చుకు వెనకాడకుండా ఉన్నత పాఠశాలల విద్యార్థులకూ అల్పాహారం అందజేయాలని నిర్ణయించారు. ఇందుకు గాను రాష్ట్ర ప్రభుత్వ ఖజానాపై ప్రతి ఏటా దాదాపు రూ. 400 కోట్ల వరకు అదనపు భారం పడనున్నదని ప్రభుత్వం ప్రకటించింది. అయితే రాష్ట్రంలోని 28,807 ప్రభుత్వ పాఠశాలల్లో చదివే 23,05,801 మంది విద్యార్థులకు 'ముఖ్యమంత్రి అల్పాహార పథకం' వర్తించనుంది. ఇందుకు సంబంధించి విద్యాశాఖ కార్యదర్శి వాకాటి కరుణ శుక్రవారం ఉత్తర్వులు విడుదల చేశారు.

**సీఎం కేసీఆర్‌కు మంత్రి సబిత కృతజ్ఞతలు**

దసరా కానుకగా వచ్చేనెల 24 నుంచి ప్రభుత్వ ప్రాథమిక, ఉన్నత పాఠశాలల్లోని ఒకటి నుంచి పదో తరగతి విద్యార్థులకు ముఖ్యమంత్రి అల్పాహార పథకం అందించాలని నిర్ణయం తీసుకోవడం పట్ల సీఎం కేసీఆర్‌కు విద్యాశాఖ మంత్రి పి సబితా ఇంద్రారెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో కృతజ్ఞతలు తెలిపారు.

**స్వాగతించిన టీఎస్‌యూటీఎఫ్**

ముఖ్యమంత్రి అల్పాహార పథకాన్ని టీఎస్‌యూటీఎఫ్ సంపూర్ణంగా స్వాగతించింది. వచ్చేనెల 24 నుంచి ప్రభుత్వ, మండల పరిషత్, జిల్లా పరిషత్ పాఠశాలల్లో ముఖ్యమంత్రి అల్పాహార పథకాన్ని ప్రారంభించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించి ఉత్తర్వులు విడుదల చేయడం హర్షణీయమని టీఎస్‌యూటీఎఫ్ అధ్యక్షులు కె జంగయ్య, ప్రధాన కార్యదర్శి చావ రవి తెలిపారు. ఉదయం ఖాళీ కడుపుతో బడికి వచ్చే పలువురు పేద విద్యార్థుల ఆకలి తీర్చే ఈ పథకాన్ని పకడ్బందీగా శాశ్వతంగా అమలు చేసేందుకు చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని వారు కోరారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు అల్పాహార పథకం ఒక వరమని సీపీఎస్ ఉపాధ్యాయ ఉద్యోగ సంఘం అధ్యక్షులు దాముక కమలాకర్, ప్రధాన కార్యదర్శి చీటీ భూపతిరావు పేర్కొన్నారు. ఈ పథకాన్ని ప్రకటించిన సీఎం కేసీఆర్‌కు వారు కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థులకు అల్పాహార పథకం అందించాలని సీఎం కేసీఆర్ నిర్ణయం తీసుకోవడం పట్ల బాలల హక్కుల సంక్షేమ సంఘం అధ్యక్షులు గుండు కిష్టయ్య, ప్రధాన కార్యదర్శి రఘునందన్ హర్షం ప్రకటించారు.





## శరవేగంగా పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పనులు

(మొదటిపేజీ తరువాయి)

ఉమ్మడి మహబూబ్‌నగర్, రంగారెడ్డి, నల్లగొండ జిల్లాల్లోని 12.30 లక్షల ఎకరాలకు సాగునీరందించడమే లక్ష్యంగా పనులు సాగుతున్నాయి. దాదాపు 19 నియోజకవర్గాల్లోని ఆయకట్టును వరప్రదాయిని కానుంది. 2015లో ప్రారంభమైన నిర్మాణాన్ని రెండు ఫేజులుగా చేపడుతున్నారు. పేజీ-1లో ప్రాజెక్టు ప్రధాన పనులు, ఫేజ్-2లో కాలువలు, ఇతర నిర్మాణాలు జరుగుతున్నాయి. తొలుత శంకుస్థాపన నాటికి ప్రాజెక్టుకు రూ. 35,200 కోట్లకు పరిపాలనా అనుమతులు మంజూరుచేశారు. ఇప్పటివరకు సాగునీటి శాఖ అధికారిక సమాచారం ప్రకారం రూ.26,262 కోట్లు ఖర్చు చేశారు. కాగా ఈ ప్రాజెక్టు వ్యయం మూడు రెట్లు పెరుగుతుందనే వ్యాఖ్యానాలు ఇటు అధికారులు, అటు సాగునీటిరంగ నిపుణుల నుంచి వస్తున్నాయి. ఈనెల 16న ముఖ్యమంత్రి కే.చంద్రశేఖర్‌రావు పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి సంబంధించి వెట్‌రన్‌కు స్విచ్ఛాన్ చేయనున్నారు. ఇప్పటికే డ్రైరన్ పూర్తిచేసిన సంగతి తెలిసిందే. కాగా ప్రాజెక్టు పనులే పూర్తికాలేదనీ, పూర్తికాని ప్రాజెక్టుకు ప్రారంభోత్సవాలేంటనీ, పనులు నాణ్యంగా జరగడం లేదంటూ ప్రతిపక్షాల నుంచి ఆరోపణలు, విమర్శలు వస్తున్న తరుణంలో రాష్ట్ర సమాచార, పౌరసంబంధాల శాఖ 'ప్రెస్‌టూర్' నిర్వహించింది. హైదరాబాద్ నుంచి మూడు బస్సుల్లో ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాను తీసుకెళ్లింది. ప్రాజెక్టును భౌతికంగా చూపించి వాస్తవాలను ప్రజలకు తెలియజేసే ఉద్దేశంతో ప్రాజెక్టు పరిధిలోని నార్లపూర్ పంపుహౌజ్, హెడ్‌రెగ్యులేటర్, యేదుల పంపుహౌజ్, సర్జ్‌పూల్‌ను మీడియాకు చూపించింది. ప్రాజెక్టుకు సంబంధించి సమాచారాన్ని మీడియాకు అందించింది. సాంకేతిక అంశాలను తెలియజేసింది. స్థానికంగా ఉన్న సాగునీటి చీఫ్ ఇంజినీర్ స్థాయి అధికారితో పాటు జిల్లా, డివిజనల్ అధికారులు మీడియాకు అందుబాటులో ఉన్నారు. అలాగే ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా మంత్రులు వి. శ్రీనివాస్‌గౌడ్, సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి సైతం చెప్పారు. ప్రపంచంలోనే అతిపెద్ద సాగునీటి ఎత్తిపోతల పథకంగా అభివర్ణించారు . కాళేశ్వరం కంటే పాలమూరు ప్రాజెక్టుకు భారీ బాహుబలి మోటర్లను బిగిస్తున్నట్టు చెప్పారు.

## సైద్ధాంతికవేత్త కామ్రేడ్ కన్నయ్య బెనర్జీ కన్నుమూత

(మొదటిపేజీ తరువాయి)

కేంద్ర ఆఫీసు బేరర్‌గా పనిచేసిన ఆయన కార్మిక ఉద్యమం అభివృద్ధికి కీలకమైన సేవలందించారంటూ ఆయన మృతికి పార్టీ పొలిట్‌బ్యూరో సంతాపం వ్యక్తం చేసింది. తత్వశాస్త్రం, సంస్కృతి గురించి చాలా ఆసక్తి కలిగిన ఆయన వాటిలో ప్రావీణ్యతను సంపాదించారు. కన్నయ్య చాలా నిరాడంబరమైన జీవితాన్ని గడిపారని పొలిట్‌బ్యూరో పేర్కొంది. ఆయన కుటుంబ సభ్యులందరికీ సానుభూతిని తెలియచేసింది. పార్టీ కార్యకర్తల పట్ల చాలా ప్రేమగా వుండే ఆయన రాజకీయ సైద్ధాంతిక పోరులో అస్సలు రాజీ పడేవారు కాదు, సైద్ధాంతిక పోరు సాగుతున్న ఈ క్లిష్ట సమయంలో ఆయన మృతి పార్టీకి తీరని నష్టమని పొలిట్‌బ్యూరో పేర్కొంది. బాగా పుస్తకాలు చదివే ఆయన సృజనాత్మక రచనలు కూడా చేశారు. మార్క్సిజం-లెనినిజం పై విశ్లేషణాత్మక సామర్థ్యాన్ని కలిగివుండేవారని పొలిట్‌బ్యూరో గుర్తు చేసుకుంది. 2008 వరకు సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యుడిగా వున్నారు.

**సీఐటీయూ సంతాపం**

స్వాతంత్ర్య ఉద్యమ నేత, ప్రముఖ కార్మిక సంఘ నాయకుడు, సైద్ధాంతికవేత్త, సిఐటియు మాజీ జాతీయ కార్యదర్శి కామ్రేడ్ కన్నయ్య బెనర్జీ మృతికి సిఐటియు తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేసింది. 1940 తొలినాళ్లలో బీడి కార్మికులు, టైలర్లు, చాకలివాళ్ళ సంక్షేమం కోసం ఉద్యమాలు నిర్మించిన ఆయన తర్వాత సహకార సంస్థలను నడిపారు. కలకత్తాకు వచ్చిన తర్వాత విద్యార్థి ఉద్యమంలో, కార్మిక సంఘ ఉద్యమంలో చాలా చురుకుగా వుండేవారు. 1974లో చారిత్రక రైల్వే సమ్మెలో కీలక పాత్ర పోషించిన ఆయన 1984లో రైల్వే నుండి ముందుగానే రిటైర్‌మెంట్ తీసుకుని కామ్రేడ్ బిటిఆర్ చొరవ మేరకు ఢిల్లీలో సీఐటీయూ సెంటర్‌లో చేరారని గుర్తు చేసుకుంది.

## గ్రామాధ్యక్షురాలిగా గెలిచి రెండేండ్లు

(మొదటిపేజీ తరువాయి)

చేశారు. ఎస్సీ మహిళలకు పంచాయతీని రిజర్వ్ చేయాలనే ఎన్నికల కమిషన్ నిర్ణయాన్ని రద్దు చేయాలని కోరుతూ వన్నియార్ కులానికి చెందిన పంచాయతీ మాజీ అధ్యక్షుడు మద్రాసు హైకోర్టును ఆశ్రయించారు. కేసు కొట్టివేయబడినప్పటికీ, కేసు అప్పీల్ ఫలితం దళిత మహిళ ప్రమాణస్వీకారంపై పడింది. పంచాయతీలో తక్కువ ఎస్సీ జనాభా ఉన్నందున పెత్తందారీ కులాల సభ్యులు కోర్టును ఆశ్రయించాలని నిర్ణయించుకున్నారు.

కాగా, ఈ అంశంపై సీపీఐ(ఎం), తమిళనాడు అంటరానితనం నిర్మూలన ఫ్రంట్(టీఎన్‌యూఈఎఫ్), విడుతలై చిరుతైగల్ కట్చి(వీసీకే)లు జోక్యం చేసుకున్నాయి. సెప్టెంబర్ 13న జిల్లా కలెక్టర్‌తో చర్చలు జరిపారు. అనంతరం, ఈనెల 23లోగా ప్రమాణస్వీకారం పూర్తయ్యేలా చేస్తామన్న హామీ కలెక్టర్ నుంచి వచ్చిందని జరిగిన చర్చల అనంతరం సీపీఐ(ఎం), టీఎన్‌యూఈఎఫ్, వీసీకే నాయకులు వెల్లడించారు.

## అభిప్రాయాలు చెప్పడమే నేరమా?

(మొదటిపేజీ తరువాయి)

తర్వాత ఫిర్యాదుదారులు పదే పదే జర్నలిస్టులు మణిపూర్‌లో చేసిన నష్టం గురించి ప్రస్తావిస్తూ వుండడంతో కీలకమైన వ్యాఖ్యలు చేసింది."మీరు ఈ విషయాన్ని లేవదీశారు కాబట్టి ఒక విషయం ముందు మాకు చెప్పండి, అసలు ఈ నేరాలు ఎలా జరిగాయో చెప్పండి, అఫిడవిట్ దాఖలు చేయండి, అన్నీ రికార్డు చేయండి, అసలు ఈ ఫిర్యాదులను, ఎఫ్ఐఆర్‌లను ఎందుకు కొట్టివేయరాదో కూడా చెప్పాలి" అంటూ ప్రధాన న్యాయమూర్తి చంద్రచూడ్ కోరారు. మణిపూర్‌లో పక్షపాతంతో కూడిన మీడియా కవరేజీ జరిగిందని పేర్కొంటూ ఆర్మీ ఎడిటర్స్ గిల్డ్‌కు లేఖ రాసింది. వెంటనే గిల్డ్ తన సీనియర్ జర్నలిస్టుల బృందాన్ని పంపి, క్షేత్రస్థాయిలో ఏం జరిగిందో కనుగొనాల్సిందిగా కోరింది. వారు ఒక నివేదికను సమర్పించారు.



## మెరుపు మీసొంతం


**ముఖం మెరుపులీనాలని అందరికీ ఉంటుంది. ఇందుకు ఏవేవో క్రీములని, ఫౌండేషన్స్ అని చాలా ఖర్చు చేస్తుంటారు. అలా కాకుండా, సింపుల్‌గా, నాచురల్‌గా ముఖం కాంతులీనాలంటే కొన్ని చిన్న చిట్కాలు పాటిస్తే సరి..**

• బియ్యం పిండి, మిల్క్ క్రీమ్ రెండూ ముఖం మెరిసిపోవడానికి అద్భుతంగా పనిచేస్తాయి. ఇవి మంచి ఫేస్ స్క్రబ్‌లా కూడా ఉపయోగపడతాయి. ఒక టీస్పూన్ బియ్యం పిండిని తీసుకుని కాస్తంత మిల్క్ క్రీమ్‌ను కలపండి. ఆ తర్వాత ముఖంపై, మెడపై ఈ మిశ్రమంతో సర్క్యులర్ మోషన్‌లో మసాజ్ చేయండి. తర్వాత ముఖాన్ని శుభ్రం చేసుకోండి.


• చిటికెడు పసుపును, శనగపిండిని కలిపి చిక్కగా పేస్ట్‌లా చేసుకుని, ముఖంపై మసాజ్ చేసుకోవాలి. ముఖ్యంగా మొటిమలు ఎక్కువగా వచ్చే అవకాశం ఉన్న ప్రాంతంలో కచ్చితంగా మసాజ్ చేయాలి. ఇది ముఖంపై నుంచి అదనపు నూనెను గ్రహిస్తుంది. చర్మాన్ని హైడ్రేటెడ్‌గా, క్లీన్‌గా ఉంచుతుంది.

• మిల్క్ క్రీమ్‌ను కాస్తంత తేనెతో కలపండి. ముఖంపై అప్లై చేసుకోండి. కొద్ది సేపు ఆరనివ్వండి. కొన్ని నిమిషాల తరువాత నీటితో కడిగేయండి. బ్యూటీపార్లర్‌కు వెళ్ళినంత మెరుపు మీ ముఖంపై గమనిస్తారు.

### ఇట్లు చేద్దాం



ఇడ్లీలు మృదువుగా, రావాలంటే ఐదు కప్పుల బియ్యానికి ఒక కప్పు అటుకులు నానబెట్టుకోవాలి. రుబ్బుకునేప్పుడు వీటిని కలిపితే ఇడ్లీలు మృదువుగా వస్తాయి.




ఐద్వా అదాలత్
సెల్: 9490098024

# మానసికంగా కుంగదీశారు

**సునీతకు 35 ఏండ్లు ఉంటాయి. తన తల్లిని తీసుకుని ఐద్వా అదాలత్‌కు వచ్చింది. వారికి సునీత ఒక్కతే కూతురు. తల్లి బట్టల మిల్లులో ఉద్యోగం చేస్తుంది. తండ్రి తన చిన్నతనంలోనే కుటుంబాన్ని వదిలేసి ఎటో వెళ్ళిపోయాడు. ఇంట్లో తల్లి, కూతురు మాత్రమే ఉంటారు. సునీతకు 17 ఏండ్లకే పెండ్లి చేసింది తల్లి. పెండ్లి తర్వాత ఒక ఏడాది వరకూ బాగున్నారు. వాళ్ళది పల్లెటూరు. భర్తకు వచ్చే జీతంతో ఇల్లు గడవడం కష్టంగా ఉండేది. అందుకే ఆమె కూడా ఏదో ఒక పని చేయాలనుకుంది. కొన్ని రోజులు వ్యవసాయం పనులకు వెళ్ళింది. తర్వాత చిన్న కిరాణ షాపు పెట్టుకుంది. దుకాణం బాగానే నడుస్తుంది. కానీ ఇక్కడి నుండే సమస్య మొదలైంది.**

ఊరు కాబట్టి కిరాణా షాపులో మద్యం అమ్మితే ఎక్కువ డబ్బులు వస్తాయంటూ తోటి కోడలు సునీతకు చెప్పింది. కానీ దానికి ఆమె ఒప్పుకోలేదు. దాంతో సునీతను పక్కన బెట్టి అత్త, తోడి కోడలు షాపులో కూర్చునేవారు. సునీత ఎండు మిర్చి పౌడర్ చేసే మిషన్ తెచ్చుకుంది. పసుపు, మిర్చి పౌడర్ చేసేది. వచ్చిన డబ్బులు కొంత ఇంటికి ఖర్చు పెట్టి మిగిలిన వాటితో బంగారం కొనుక్కుంది. సునీతకు బాబు పుట్టాడు. దాంతో పుట్టింటికి వచ్చింది. డెలివరీ తర్వాత మూడు నెలల అక్కడే ఉంది. తర్వాత అత్తగారింటికి వెళ్ళింది. తను వెళ్ళే సరికి పరిస్థితి మొత్తం మారిపోయింది. కిరాణా షాపుపై పూర్తి ఆధిపత్యం వాళ్ళ తోడికోడలు తీసుకుంది. మిర్చి మిషన్ అమ్మేశారు. వచ్చిన డబ్బులతో భర్త కార్పెంటర్ మిషన్ తీసుకున్నాడు.

'నాకు చెప్పకుండా ఇలా చేశారేంటి' అని అడిగితే 'నీకెందుకు చెప్పాలి? నేను నీ మిషన్ అమ్మేసి వర్క్ చేసుకుంటాను. అన్నయ్యకు కూడా పని లేదు. వదినా, పిల్లలు ఎలా బతుకుతారు. అందుకే షాపు వాళ్ళకు ఇచ్చేశాను. షాపులో మందు అమ్మమంటే అమ్మడం లేదు. కానీ వదిన అలా కాదు. సరుకులతో పాటు మందు కూడా అమ్ముతుంది. ఎక్కువ డబ్బులు వస్తున్నాయి' అన్నాడు. దానికి ఆమె 'మరి ఇప్పుడు నేనేం చేయాలి. మనకూ ఇప్పుడు బాబు ఉన్నాడు. వాడి భవిష్యత్ గురించి ఆలోచించరా' అంటే 'నీకు పొలం పనులు కూడా వస్తాయిగా, నువ్వు ఆ పనులకు వెళ్ళు' అన్నాడు.

బాబు చిన్నగా ఉన్నాడని ఇక సునీత ఏం మాట్లాడలేదు. ఏడాది తర్వాత కుట్టు పనులు నేర్చుకుని మిషన్ తెచ్చుకుంది. బట్టలు కుట్టడం మొదలుపెట్టింది. కానీ ఆమె ఇంట్లో ఉండటం, భర్తకు, తోడి కోడలికి ఏ మాత్రం ఇష్టం లేదు. ఎప్పుడు ఏదో ఒక విషయానికి గొడవ పెట్టుకుంటారు. భర్త అయితే కొట్టడం ప్రారంభించాడు. అనవసరంగా తిట్టడం, మీ అమ్మ దగ్గరకు వెళ్ళి డబ్బులు తీసుకురా, బంగారం తీసుకురా అంటూ గొడవలు చేసేవారు. చివరకు కొట్టి పుట్టింటికి పంపించేశారు. సునీత తల్లి వేరే వాళ్ళ దగ్గర అప్పు చేసి లక్ష రూపాయలు తీసుకువచ్చి ఇచ్చింది. ఇలా 4, 5 సార్లు జరిగింది. చివరకు పెద్ద మనుషుల్లో పంచాయితీ కూడా పెట్టించింది.

వాళ్ళ ముందు 'ఇక పై అలా చెయ్యను' అనేవాడు. ఇంటికి వచ్చిన తర్వాత మళ్ళీ అలాగే చేసేవాడు. వాళ్ళు కూడా అతని ప్రవర్తనతో విసిగిపోయారు. పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయమన్నారు. కానీ సునీత ఆ పని చేయలేకపోయింది. అసలు భర్త ఎందుకు ఇలా ప్రవర్తిస్తున్నాడో ఆమెకు చాలా రోజులు అర్థం కాలేదు. తన భర్తా, తోడి కోడలు ఎప్పుడూ సరదాగా మాట్లాడుకునే వారు. సునీత పెద్దగా పట్టించుకోలేదు. వాళ్ళిద్దరూ మొదటి నుంచి ఒక్కటే స్కూల్, ఒక్కటే కాలేజీ, ఒకే క్లాస్. అందుకే అంత చనువుగా ఉంటారు అనుకునేది. కానీ ఒక రోజు 'నువ్వు ఇంట్లో బట్టలు కుట్టడానికి వీలు లేదు. మిషన్ సౌండ్‌కి, ఇంటికి వచ్చే వారితో చాలా ఇబ్బందిగా ఉంది అని' గొడవ చేశారు.

'మిషన్ కోసం కరెంటు ఉపయోగిస్తాను. కాబట్టి సౌండ్ రాదు. బట్టలు తీసుకోవడానికి వచ్చే వాళ్ళు కూడా మధ్యాహ్నం వస్తారు. వాళ్ళతో ఈయనకు ఇబ్బంది ఏంటో తెలీదు. ఒక రోజు లైనింగ్ కోసం నేను బయటకు వెళ్ళాను. వచ్చే సరికి ఇంట్లో మా ఆయన్ని, వాళ్ళ వదినను చూడకూడని స్థితిలో చూశాను. ఎందుకిలా చేశారని అడిగితే విపరీతంగా కొట్టారు. 'నువ్వు నాకు అవసరం లేదు పో' అన్నాడు. వాళ్ళ ఇద్దరి మధ్య వున్న సంబంధం ఇంట్లో అందరికీ తెలుసు. నాకూ ఎలాగో తెలిసిపోయింది కదా అని 'మా వదినతో నేను ఇలాగే ఉంటాను. నీకు ఇష్టమైతే ఇక్కడ ఉండు, లేదంటే పో' అన్నాడు.



**సునీత పరిస్థితి మరింతగా క్షీణించింది. డాక్టర్లు మానసిక వైద్యులకు చూపించాలన్నారు. అదే విషయం భర్తకు చెబితే 'ఆమె పిచ్చిది అందుకే అలా చెప్పారు. మీరు చూయించుకుంటే చూపించుకోండి. నేను మాత్రం రాను' అన్నాడు.తల్లే సునీతకు చికిత్స చేయిస్తూ ఓ చిన్న పిల్లలా చూసుకుంటుంది. ఒంటిపైన బట్టలు ఉన్నాయో, లేదో కూడా తెలిసేది కాదు. తల్లి పనికి వెళుతూ సునీతను ఇంట్లో పెట్టి తాళం వేసి వెళ్ళేది. ఆమె పరిస్థితి తెలిసిన మిల్లు యజమానులు, తోటి ఉద్యోగులు సాయంగా ఉన్నారు.**

దాంతో సునీత పెద్దల సమక్షంలో పంచాయితీ పెట్టింది. వదినకు, మరిదికి సంబంధం పెట్టి తప్పుగా మాట్లాడుతుందని అక్కడ నమ్మించారు. ఆమెకు పిచ్చి పట్టిందని, ఆస్పత్రికి తీసుకువెళ్ళి చికిత్స చేయించాలని నిర్ణయించారు. భర్త, కుటుంబ సభ్యులు కొట్టడం, తిట్టడంతో ఆమె మానసికంగా కుంగిపోయింది. పరిస్థితి విషమంగా మారడంతో ఆమెను పుట్టింట్లో వదిలేశారు. డాక్టరు పరీక్షలు చేసి 'ఈమె మానసిక పరిస్థితి బాగాలేదు. దేని గురించో బాగా ఆలోచిస్తుంది. కోలుకోవడానికి కొంచెం సమయం పడుతుంది' అన్నాడు. ఇదే మంచి అవకాశం అని భర్త ఆమెను వదిలేసి ఊరికి వెళ్ళిపోయాడు. అంతే తిరిగి రాలేదు.

సునీత పరిస్థితి మరింతగా క్షీణించింది. డాక్టర్లు మానసిక వైద్యులకు చూపించాలన్నారు. అదే విషయం భర్తకు చెబితే 'ఆమె పిచ్చిది అందుకే అలా చెప్పారు. మీరు చూయించుకుంటే చూపించుకోండి. నేను మాత్రం రాను' అన్నాడు. తల్లే సునీతకు చికిత్స చేయిస్తూ ఓ చిన్న పిల్లలా చూసుకుంటుంది. ఒంటిపైన బట్టలు ఉన్నాయో, లేదో కూడా తెలిసేది కాదు. తల్లి పనికి వెళుతూ సునీతను ఇంట్లో పెట్టి తాళం వేసి వెళ్ళేది. ఆమె పరిస్థితి తెలిసిన మిల్లు యజమానులు, తోటి ఉద్యోగులు సాయంగా ఉన్నారు. అందులో ఒకరి ద్వారా ఐద్వా గురించి చెప్పడంతో సునీతను తీసుకుని తల్లి మా దగ్గరకు వచ్చింది.

సునీత మాత్రం 'నాకు నా భర్త కావాలి, బాబు కావాలి ఇంక ఏమీ వద్దు' అంటుంది. 'డాక్టర్లతో కూడా పదే పదే ఇదే చెబుతుంది. వాళ్ళు ముందులు వాడితే మళ్ళీ మామూలు పనికి అవుతుందని చెప్పారు' అని తల్లి చెప్పింది.

మేము సునీతతో నీవు ప్రతి రోజు మందులు వేసుకుంటే నీ భర్తను, నీ బాబును నీ దగ్గరకు తీసుకువస్తామని చెప్పాం. మధ్య మధ్యలో సునీత వాళ్ళ అమ్మకు ఫోన్ చేసి మాట్లాడాం. ఆమె ఆరోగ్య పరిస్థితి కొంత మెరుగు పడిన తర్వాత సునీతను ఆఫీసుకు పిలిచాం. అప్పుడు జరిగింది మొత్తం తనే చెప్పింది.

మేము సునీత భర్తను పిలిస్తే రాలేదు. 'ఆమె పిచ్చిది, ఆమె చెప్పిన మాటలు మీరు ఎలా నమ్ముతారు. నేను రాను మేడం' అంటూ ఎన్ని సార్లు పిలిచినా రాలేదు. ఇక లాభం లేదని ఆ ఊరి సర్పంచ్‌కి ఫోన్ చేశాం. 'వాడు మేం చెప్పినా వినడం లేదు. మీరు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసుకోండి' అని చెప్పారు. మేము వెంటనే పోలీస్ స్టేషన్‌కి ఫోన్ చేసి విషయం చెప్పాము. సునీతతో 'నీ గురించి పట్టించుకోని వాడి గురించి నువ్వెందుకు ఆలోచిస్తావు. అతను నిన్ను వదిలేసి దాదాపుగా ఆరేండ్లు అవుతుంది. నీ బాబు కూడా నిన్ను మర్చిపోయాడు. బాబుతో మాట్లాడి నీతో పంపించే ప్రయత్నం చేస్తాం' అని చెప్పాం. దానికి సునీత కూడా అంగీకరించింది.

స్థానిక ఐద్వా వాళ్ళ సహాయంతో పోలీసులతో మాట్లాడి బాబును సునీతతో పంపించాం. కానీ బాబు వాళ్ళ అమ్మను పూర్తిగా మరిచిపోయాడు. ఆమెతో ఉండటానికి ఇష్టపడటం లేదు. దాంతో పదిహేను రోజుల తర్వాత బాబును తండ్రితో పంపించాం. ఇక సునీత భర్తతో మాట్లాడి పెండ్లిలో పెట్టిన బంగారం, కట్నంతో పాటుగా 5 లక్షల రూపాయలు ఇప్పించాం. అతని నుండి విడాకులు తీసుకుంది. ఇప్పుడు ఆమె తిరిగి చదువుకోవడం మొదలుపెట్టింది.

**- వై. వరలక్ష్మి, 9948794051**

---

## వీరతెలంగాణ సాయుధ పోరాటం అజరామరం

(మొదటిపేజీ తరువాయి)

వచ్చిన సంగతిని గుర్తు చేశారు. ఈడీ నోటీసులు మళ్లీ రావడం వెనుక ఆంతర్యం ఏమిటో బీజేపీ, బీఆర్ఎస్ చెప్పాలన్నారు. తెలంగాణ వచ్చినంక దళితులకు మూడెకరాల భూమి, డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు, ఉద్యోగాలు ఇస్తామని హామీలిచ్చిన రాష్ట్ర ప్రభుత్వం, వాటిని నెరవేర్చడంలో విఫలమైందన్నారు.

దళిత బంధు ఇస్తానని అక్కడక్కడ శాంపిల్ చూయించి దళితులను ఆగం చేస్తున్నారని, జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇస్తానని ఇప్పటివరకు ఇవ్వలేదని ఆరోపించారు. భవిష్యత్తు ఎన్నికల్లో సీపీఐతో కలిసి పోరాడుతామని, ఇతరపక్షాలతో అవసరమైన విధంగా పొత్తులు పెట్టుకుంటామన్నారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు చుక్కరాములు, పార్టీ జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు గోపాలస్వామి, జిల్లా నాయకులు శశిధర్, కళావతి, రవికుమార్, భాస్కర్, ఎల్లయ్య, యాదవ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మణిపూర్ హింసాకాండలో 175 మంది మృతి పోలీసుల నివేదిక

(మొదటిపేజీ తరువాయి)

మందిలో ఇప్పటికీ గుర్తించని 96 మృతదేహాలు మార్చురీలో ఉన్నట్టు చెప్పారు. మణిపూర్‌లో గత కొన్ని నెలలుగా హింసాత్మక పరిస్థితులు నెలకొన్న సంగతి తెలిసిందే. నివేదిక ప్రకారం.. ఈ హింసలో కనీసం 5,172 అగ్ని ప్రమాద ఘటనలు జరిగాయి.

వాటిలో 4,786 నివాసాలు, 386 మతపరమైన ప్రదేశాలు (254 చర్చిలు, 132 దేవాలయాలు) అల్లరి మూకలు నిప్పు పెట్టాయి. హింస ప్రారంభమైనప్పటి నుంచి రాష్ట్ర ఆయుధగారం నుంచి 5,668 ఆయుధాలు లూటీకి గురయ్యాయనీ, వాటిలో 1,329 ఆయుధాలను భద్రతా బలగాలు తిరిగి స్వాధీనం చేసుకున్నాయని అన్నారు.అలాగే 15,050 మందుగుండు సామగ్రి, 400 బాంబులు భద్రతా బలగాలు స్వాధీనం చేసుకున్నాయి. రాష్ట్రంలో కనీసం 360 అక్రమ బంకర్లను భద్రతా బలగాలు ధ్వంసం చేశారు.బిష్ణుపూర్ జిల్లాలోని ఫౌగక్‌చావో ఇఖారు నుంచి చురచంద్‌పూర్ జిల్లాలోని కాంగ్‌వై వరకు బారికేడ్‌లను తొలగించామనీ, జాతీయ రహదారులపై భద్రతను ఏర్పాటు చేశామని చెప్పారు.

## పేపర్-1 సులభం..పేపర్-2 కఠినం

- **పేపర్-1కు 84.12 శాతం, పేపర్-2కు 91.11 శాతం హాజరు**
- **27న ఫలితాలు విడుదల**

**నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్**

శుక్రవారం రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్) ప్రశాంతంగా ముగిసింది. పేపర్-1 సులభంగా, పేపర్-2 ప్రశ్నాపత్రం గతంకంటే కొంచం కఠినంగా వచ్చినట్టు నిపుణులు చెప్తున్నారు. పేపర్-2 ప్రశ్నాపత్రం గణితం, సైన్స్ గత టెట్ కంటే కఠినంగా వచ్చినట్టు తెలుస్తున్నది. సోషల్ స్టడీస్ ప్రశ్నాపత్రం కూడా కఠినంగానే వచ్చింది. అయితే ఈనెల 27న టెట్ ఫలితాలను విడుదల చేయాలని నోటిఫికేషన్‌లోనే అధికారులు ప్రకటించారు. ఈ మేరకు ఎస్‌సీఈఆర్టీ డైరెక్టర్, టెట్ కన్వీనర్ ఎం రాధారెడ్డి శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. టెట్ పేపర్-1కు 2,69,557 మంది దరఖాస్తు చేస్తే వారిలో 2,26,744 (84.12 శాతం) మంది హాజరయ్యారని తెలిపారు. అత్యధికంగా రంగారెడ్డి జిల్లాలో 15,490 మంది దరఖాస్తు చేయగా, 14,771 (95.36 శాతం) మంది అభ్యర్థులు పరీక్ష రాశారని వివరించారు. అత్యల్పంగా నల్లగొండ జిల్లాలో 12,423 మంది దరఖాస్తు చేస్తే, 9,614 (77.39 శాతం) మంది హాజరయ్యారని పేర్కొన్నారు. పేపర్-2కు 2,08,498 మంది దరఖాస్తు చేయగా, వారిలో 1,89,963 (91.11 శాతం) మంది అభ్యర్థులు పరీక్ష రాశారని తెలిపారు. అత్యధికంగా వికారాబాద్‌లో 3,846 మంది దరఖాస్తు చేస్తే, 3,689 (95.92 శాతం) మంది హాజరయ్యారని పేర్కొన్నారు. అత్యల్పంగా రంగారెడ్డి జిల్లాలో 13,386 మంది దరఖాస్తు చేయగా, 11,071 (82.71 శాతం) మంది పరీక్ష రాశారని వివరించారు.

**ఇక అందరిదృష్టి డీఎస్సీపైనే...**

ఉపాధ్యాయ అభ్యర్థులందరి దృష్టి ఇక నుంచి డీఎస్సీపైనే ఉండనుంది. రాష్ట్రంలో 6,612 ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయనున్నట్టు ప్రభుత్వం ప్రకటించిన విషయం తెలిసిందే. ఇందులో 5,089 ఉపాధ్యాయ పోస్టులు, 1,523 ప్రత్యేక (డిజెబుల్డ్) టీచర్లకు సంబంధించిన ఖాళీలున్నాయి. వాటికి భర్తీకి సంబంధించి ఆర్థిక శాఖ అనుమతి ఇచ్చింది. అయితే తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీఎస్‌పీఎస్సీ) ఆధ్వర్యంలో ఉపాధ్యాయ నియామక పరీక్ష (టీఆర్టీ) కాకుండా పాఠశాల విద్యాశాఖ ఆధ్వర్యంలోనే జిల్లా నియామక కమిటీ (డీఎస్సీ) ద్వారా నియామకాల ప్రక్రియను చేపట్టనున్న విషయం తెలిసిందే. అయితే 5,089 ఉపాధ్యాయ పోస్టుల భర్తీకే డీఎస్సీ నోటిఫికేషన్ ఈనెల ఏడో తేదీన విడుదలైంది. ఇందులో 1,739 స్కూల్ అసిస్టెంట్, 2,575 ఎస్జీటీ, 611 భాషా పండితులు, 164 పీఈటీ పోస్టులున్నాయి. మొదటిసారిగా డీఎస్సీ రాతపరీక్షలను నవంబర్ 20 నుంచి 30 వరకు ఆన్‌లైన్‌లో కంప్యూటర్ ఆధారిత రాతపరీక్ష (సీబీఆర్టీ) విధానంలో నిర్వహిస్తున్నారు. అర్హులైన అభ్యర్థులు ఈనెల 20 నుంచి వచ్చేనెల 21 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది.

## సిరిసిల్లలో 'టెట్' గందరగోళం

- **మారిన పరీక్ష బుక్‌లెట్**
- **ఆందోళనకు దిగిన అభ్యర్థులు**

**నవతెలంగాణ - సిరిసిల్ల క్రైం**

సిరిసిల్లలో శుక్రవారం టెట్ పరీక్ష నిర్వహణ గందరగోళంగా మారింది. ఉదయం పేపర్-1 పరీక్షను సజావుగా నిర్వహించిన అధికారులు మధ్యాహ్నం పేపర్-2 పరీక్ష నిర్వహణలో నిర్లక్ష్యం వహించారు. అభ్యర్థులకు ఒక బుక్‌లెట్ బదులు మరో బుక్‌లెట్ అందింది. అభ్యర్థులంతా కేంద్రంలో ఓఎమ్మార్ షీట్స్ తీసుకుని అందులో హాల్ టికెట్, పేపర్ బుక్‌లెట్‌లోని దాదాపు 40 ప్రశ్నలకు జవాబులను బబ్లింగ్ చేశారు. ఇంతలోనే జిల్లా కేంద్రంలోని 14 పరీక్ష కేంద్రాల పర్యవేక్షణ అధికారులకు ఓ సమాచారం అందింది. అధికారికంగా అందాల్సిన ప్రశ్నపత్రం బుక్‌లెట్-2 కాగా.. దానికి బదులుగా బుక్లెట్-1 ఇచ్చారని తెలుసుకున్నారు. వెంటనే వాటిని మార్చుతామని, సంబంధిత ప్రశ్నపత్రాలు సరఫరా చేస్తున్నట్టు జిల్లా అధికారులు ప్రకటించారు. అప్పటికే కొన్ని పరీక్ష కేంద్రాల్లో అభ్యర్థులు ఓఎమ్మార్ షీట్స్‌లో హాల్ టికెట్



నంబర్, క్వశ్చన్ పేపర్ బుక్‌లెట్ నంబర్, కొన్ని ప్రశ్నలకు సమాధానాలను బబ్లింగ్ చేశారు. వీటన్నింటినీ సరిచేయడానికి ఉన్నతాధికారుల నుంచి అనుమతి తీసుకుంటామని చెప్పి పరీక్ష కేంద్రాల్లోని అభ్యర్థులను ఇన్విజిలేటర్ సముదాయించారు. ప్రశ్నపత్రం మార్పు చేయడానికి, నిర్ణీత సమయానికి జరిగిన ఆలస్యానికి సమానంగా అభ్యర్థులకు సమయం ఎక్కువ ఇస్తామని తెలపడంతో సమస్య తాత్కాలికంగా సర్దుమణిగింది. మధ్యాహ్నం 2.30 గంటల నుంచి 5 గంటల వరకు నిర్వహించాల్సిన పరీక్షను సిరిసిల్లలో ఒక్కో కేంద్రానికి ఒక్కో విధంగా ముగించారు.

సిరిసిల్ల పత్తిపాక వీధిలోని సిద్ధార్థ పాఠశాల పరీక్ష కేంద్రంలో అభ్యర్థుల ఓఎమ్మార్ షీట్‌ను వైట్‌నర్ వేసి సర్దుబాటు చేయడంతో వాటిని పరిగణలోకి తీసుకోరన్న వాదనతో అభ్యర్థులు ఆందోళనకు దిగారు. ఈ క్రమంలో పోలీసులకు, వివిధ పార్టీల నాయకులకు వాగ్వావాదం జరిగింది. సిరిసిల్ల పట్టణ మధ్యలో మంత్రి కేటీఆర్ మెడికల్ కాలేజీ ప్రారంభ సభ వేదిక పెట్టడం వల్ల.. తారుమారైన ప్రశ్నపత్రాలను కేంద్రాలకు సకాలంలో చేరవేయడానికి అధికారులకు కుదరలేదని పొంతనలేని సమాధానాలు చెప్పారు. ట్రాఫిక్ జామ్, అధికారుల నిర్లక్ష్యం కారణంగా తమ భవిష్యత్ అగమ్యగోచరంగా మారిందని పలువురు అభ్యర్థులు నిరసనకు దిగారు. భేషరతుగా టెట్ పరీక్షను రద్దు చేయాలని విద్యార్థి సంఘాల నాయకులు, అభ్యర్థులు డిమాండ్ చేశారు. నిరసనకు దిగిన ప్రతిపక్ష పార్టీ నాయకులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

## పరీక్ష కోసం వచ్చి..ప్రాణాలు విడిచి

- **ఆయాసం, బీపీ ఎక్కువై.. కుప్పకూలిన 8 నెలల నిండు గర్భిణి**
- **ఆస్పత్రికి తరలిస్తుండగా మృతి**
- **ఇస్నాపూర్ సాంఘిక సంక్షేమ గురుకులంలో ఘటన**

**నవతెలంగాణ-పటాన్‌చెరు**

టెట్ పరీక్ష రాసేందుకు వచ్చిన ఓ ఎనిమిది నెలల నిండు గర్భిణి.. పరీక్షా హాల్‌లోకి వెళ్లే తొందరపాటులో మెట్లు ఎక్కుతూ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. హైదరాబాద్ గచ్చిబౌలిలోని ఇందిరానగర్‌కు చెందిన బంటు రాధిక(32) టెట్ పరీక్ష రాయడం కోసం భర్త అరుణ్‌తో కలిసి పటాన్‌చెరు మండలంలోని ఇస్నాపూర్ సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాలకు వచ్చింది. ఉదయం 9 గంటలకు సెంటర్‌కు చేరుకున్న ఆమె.. రెండో అంతస్తులోని పరీక్ష హాల్‌కు మెట్ల వైపుగా వెళ్లింది. ప్రస్తుతం ఆమె ఎనిమిది నెలల గర్భిణి కాగా.. మొదటి అంతస్తుకు చేరుకునేసరికి కొంత ఆయాసంతో బీపీ ఎక్కువై, చెమటతో ఒక్కసారిగా కుప్పకూలిపోయింది.

వెంటనే అక్కడున్న వైద్య సిబ్బంది పరీక్షలు నిర్వహించారు. ఆమె భర్త అరుణ్ హుటాహుటిన కారులో ముత్తంగిలోని ప్రణం ఆస్పత్రికి.. అక్కడి నుంచి పటాన్‌చెరు పట్టణంలోని ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. పరీక్షలు చేసిన వైద్యులు అప్పటికే ఆమె మృతి చెందినట్టు ధృవీకరించారు. మృతురాలికి రెండేండ్లు, నాలుగేండ్లు ఉన్న ఇద్దరు ఆడపిల్లలున్నారు. భార్య మృతితో భర్త అరుణ్ కన్నీటి పర్యంతమయ్యాడు. ఈ ఘటనతో పరీక్షాకేంద్రంలో విషాద ఛాయలు నెలకొన్నాయి.

## వైద్యరంగంలో దేశానికే ఆదర్శం

(మొదటిపేజీ తరువాయి)

ఆ సమాజం ఎక్కువ నష్టపోతుందన్నారు. తెలంగాణలో 34 వైద్య కళాశాలలు అంటే 34 పెద్ద దవాఖానాలు వస్తాయని తెలిపారు. 2014లో 17 వేలున్న పడకలు 34 వేలకు చేరాయనీ, మరో ఆరు ఆస్పత్రులు, వరంగల్‌లో సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నిర్మించుకుంటున్నామని తెలిపారు. నిమ్స్ పడకలను 4 వేలకు పెంచడంతో పాటు నాలుగు టిమ్స్ ఆస్పత్రులు రాబోతున్నాయన్నారు. 50 వేల ఆక్సిజన్ బెడ్లు అందుబాటులో ఉంచడంతో పాటు 10 వేల సూపర్ స్పెషాలిటీ బెడ్లు అందుబాటులో ఉంచేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. నిటి అయోగ్ నివేదిక ప్రకారం 2014లో వైద్యారోగ్య రంగంలో 11వ స్థానంలో ఉన్న తెలంగాణ ప్రస్తుతం మూడో స్థానానికి చేరుకుందని తెలిపారు. ప్రయివేటు దోపిడీ నుంచి ప్రజలను బయటపడేయాలనే ఆలోచనతోనే కేసీఆర్ కిట్ తెచ్చినట్టు సీఎం కేసీఆర్ గుర్తుచేశారు. కేసీఆర్ కిట్ మానవీయ కోణంలో తీసుకొచ్చామని తెలిపారు. అమ్మఒడి వాహనాలతో మారుమూల ప్రాంతాలకు చెందిన గర్భవతులు, బాలింతలకు రవాణా సౌకర్యం కల్పించబడిందని తెలిపారు. కేసీఆర్ న్యూట్రిషన్ కిట్ పుట్టబోయే బిడ్డలు ఆరోగ్యంగా ఉండేందుకు ఉపయోగపడుతుందని తెలిపారు. మాతా, శిశు మరణాలను మరింతగా తగ్గిస్తుందన్నారు. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో మంచి పేరు తీసుకురావాలని వైద్య విద్యార్థులకు సూచించారు. ఏవైనా కొరతలుంటే ఎంత ఖర్చు చేయడానికైనా వెనుకాడేది లేదని సీఎం హామీ ఇచ్చారు. రాబోయే ఆర్థిక సంవత్సరం 2024-25లో మరో ఎనిమిది మెడికల్ కాలేజీలు జోగులాంబ గద్వాల, ములుగు, మెదక్, నారాయణపేట, వరంగల్(నర్సంపేట), యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాల్లో ప్రారంభమవుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యారోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీశ్ రావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, సీఎం కార్యదర్శి రాజశేఖర్ రెడ్డి, వైద్యారోగ్యశాఖ కార్యదర్శి ఎస్ఏఎం రిజ్వీ తదితరులు పాల్గొన్నారు. ఆయా జిల్లాల్లో మంత్రులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## మా సమస్యలు పరిష్కరించండి

(మొదటిపేజీ తరువాయి)

ఎల్లయ్య, ఆదిలాబాద్‌లో ఎమ్‌బీ రావు, కరీంనగర్‌లో శ్రీనివాస్, నల్గొండలో సుధాకర్, నర్సింహా, మహబూబ్‌నగర్‌లో ప్రభాకర్, వీరాంజనేయులు, గ్రేటర్ హైదరాబాద్ జోన్‌లో జీఆర్ రెడ్డి, కష్ణ, ప్రకాష్ తదితరులు నాయకత్వం వహించారు.

## పార్లమెంటులో మహిళా, బీసీ బిల్లులు పెట్టాలి

(మొదటిపేజీ తరువాయి)

తీర్మానం చేశారు. ఈ సందర్భంగా లోక్‌సభ, రాజ్యసభల్లో బీఆర్ఎస్ సభ్యులు అనుసరించాల్సిన వ్యూహంపై ఆయన దిశానిర్దేశం చేస్తూ మాట్లాడారు. మహిళా సంక్షేమం, బీసీల అభ్యున్నతి కోసం బీఆర్ఎస్ పార్టీ కట్టుబడి వున్నదనీ, దేశవ్యాప్తంగా వారి హక్కులను కాపాడేందుకు కేంద్రానికి

ఎప్పటికప్పుడు తమ గళాన్ని వినిపిస్తూనే ఉంటామని చెప్పారు. ఈ అంశాలను పార్లమెంటు ప్రత్యేక సమావేశాల్లో లేవనెత్తాలని ఎంపీలకు చెప్పారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తొలి అసెంబ్లీ సమావేశాల్లోనే బీసీ రిజర్వేషన్ బిల్లుపై చర్చించి ఏకగ్రీవ తీర్మానం చేసి కేంద్రానికి పంపామని గుర్తుచేశారు.

ఈ తీర్మానం చేసి తొమ్మిదేండ్లు గడుస్తున్నా కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం మౌనం వహించడాన్ని ఆయన తప్పుపట్టారు. ఈనెల 18 నుంచి ప్రారంభమయ్యే పార్లమెంటరీ ప్రత్యేక సమావేశాల్లో 33 శాతం మహిళా రిజర్వేషన్ బిల్లును ప్రవేశపెట్టాలనీ, దీనిపై కూడా తెలంగాణ రాష్ట్ర తొలి అసెంబ్లీ సమావేశాల్లోనే ఏకగ్రీవ తీర్మానం చేసి పంపిన విషయాన్ని ఆయన ప్రస్తావించారు.

## నేడు సీడబ్ల్యూసీ సమావేశం

(మొదటిపేజీ తరువాయి)

ఉండనున్న నేపథ్యంలో ఈ సమావేశం రాష్ట్ర ప్రజలతోపాటు జాతీయ స్థాయిలో కూడా ప్రాధాన్యత సంతరించుకుంది. కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా గాంధీ, అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే, మాజీ అధ్యక్షులు రాహుల్ గాంధీ, ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ, కాంగ్రెస్ పాలిత ముఖ్యమంత్రులు, తదితరులు శుక్రవారం మధ్యాహ్నం ప్రత్యేక విమానంలో హైదరాబాద్‌కు రానున్నారు. కాంగ్రెస్ పార్టీలోని ఆయా కమిటీల నేతలు, ఇతర ముఖ్య నాయకులు నగరానికి ఇప్పటికే చేరుకున్నారు.

సీడబ్ల్యూసీ సమావేశం సందర్భంగా తాజ్ కృష్ణతోపాటు సభ్యులు బస చేసే హైదరాబాద్‌లోని ప్రముఖ హోటల్స్ వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈనెల 17న తుక్కుగూడలో నిర్వహి ంచే విజయభేరి సభకు ఏర్పాట్లు చురుకుగా సాగుతున్నాయి.

ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్, మరో కీలక నేత జైరాం రమేష్...ఢిల్లీ నుంచి నేరుగా శంషాబాద్ విమానశ్రయం నుంచి తుక్కుగూడ సభాస్థలిని రేవంత్‌రెడ్డితోపాటు ఇతర నేతలతో కలిసి పరిశీలించారు.

విజయభేరి సభలో సోనియాగాంధీ ఆరు హామీలను విడుదల చేయనున్నారు. అందులో కర్నాటక తరహాలో గృహలక్ష్మి, మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, అసైన్డ్ భూములకు యాజమాన్యపు హక్కులు కల్పించడం, యువత, రైతులకు ప్రత్యేకంగా భరోసా కల్పించనున్నారు.

ఇవి కాకుండా ఎస్సీ, ఎస్టీ, మహిళా, మైనార్టీ, బీసీ సామాజిక తరగతులకు డిక్లరేషన్లు సిద్ధం చేసింది. కొన్నింటిని ప్రకటించింది. వీటన్నింటి సమ్మేళనంతో ప్రజలను ఆకర్షించే మ్యానిఫెస్టోను అక్టోబర్ మాసంలో విడుదల చేయనున్నట్టు పార్టీ వర్గాలు వెల్లడించాయి.

# హైకోర్టు, జిల్లా కోర్టుల జోక్యం తగదు!



- జస్టిస్ ఎల్.నాగేశ్వర రావు కమిటీ అంశంలో సుప్రీం
- కమిటీ విధులకు ఆటంకం కలిగించే ఆదేశాలు చెల్లవు
- హైదరాబాద్ క్రికెట్ సంఘం ఎన్నికలకు లైన్ క్లియర్

నవతెలంగాణ-న్యూఢిల్లీ




హైదరాబాద్ క్రికెట్ సంఘం (హెచ్‌సీఏ) ఎన్నికలు, సంస్కరణలకు సంబంధించి సర్వోన్నత న్యాయస్థానం శుక్రవారం కీలక ఆదేశాలు జారీ చేసింది. ఏండ్లుగా హైదరాబాద్ క్రికెట్ సంఘంలో గ్రూపు రాజకీయాలు ఆట అభివృద్ధికి గొడ్డలిపెట్టుగా నిలుస్తుందని, హెచ్‌సీఏ సమూల సంస్కరణలు, భవిష్యత్‌లో వివాద రహిత అపెక్స్ కౌన్సిల్ ఎన్నికకు అవసరమైన చర్యలు తీసుకోవాల్సిందిగా ఈ ఏడాది ఫిబ్రవరి 14న జస్టిస్ లావు నాగేశ్వర రావుతో కూడిన ఏక సభ్య కమిటీని సుప్రీంకోర్టు నియమించిన సంగతి తెలిసిందే. హైదరాబాద్ క్రికెట్ సంఘం సమస్యలను సమూలంగా అధ్యయనం చేసిన ఏకసభ్య కమిటీ.. అపెక్స్ కౌన్సిల్ ఎన్నికను ప్రభావితం చేస్తున్న బహుళ క్లబ్‌ల యజమానులను ఎన్నికల ప్రక్రియకు దూరం చేస్తూ సంచలన నిర్ణయం తీసుకున్నారు. ఏకసభ్య కమిటీ నిర్ణయంపై పలు క్లబ్‌లు జిల్లా, హైకోర్టును ఆశ్రయించాయి. దీంతో షెడ్యూల్ ప్రకారం సెప్టెంబర్ 15న నిర్వహించాల్సిన ఎన్నికలు పట్టాలెక్కలేదు. దిగువ న్యాయస్థానాల్లో పెండింగ్‌లో ఉన్న కేసులపై జస్టిస్ లావు నాగేశ్వర రావు సుప్రీంకోర్టులో పిటిషను దాఖలు చేయగా.. జస్టిస్ సంజయ్ కిషన్ కౌల్, జస్టిస్ సిదాన్షు ధులియలతో కూడిన ద్వి సభ్య ధర్మాసనం కీలక ఆదేశాలు జారీ చేసింది. సుప్రీంకోర్టు న్యాయ పరిధి మేరకు ఆర్టికల్ 142 ప్రకారం ప్రత్యేకంగా ఈ ఆదేశాలు జారీ చేస్తున్నాం. సంపూర్ణ న్యాయం అందించే ప్రక్రియలో భాగంగా ఆర్టికల్ 142ను వినియోగిస్తారు.




### ఆ ఆదేశాలు చెల్లవు!

జస్టిస్ లావు నాగేశ్వర రావు కమిటీ హెచ్‌సీఏ ఎన్నికల్లో పాల్గొనకుండా బహుళ యాజమాన్యంలోని 57 క్లబ్‌లపై మూడేండ్ల పాటు నిషేధం విధిస్తూ సంచలన నిర్ణయం తీసుకున్నారు. దీనిపై పలు క్లబ్‌లు న్యాయస్థానాలను ఆశ్రయించాయి. ఎలక్టోరల్ కాలేజ్ ఏర్పాటు తుది ప్రక్రియ ఖరారు చేసిన జస్టిస్ లావు నాగేశ్వర రావు.. ఎన్నికల అధికారిగా మాజీ ప్రధాన ఎన్నికల కమిషనర్ వి.ఎస్ సంపత్‌ను నియమించారు. కానీ ఓటు హక్కు, ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం లేకుండా చేయటంపై కొన్ని క్లబ్‌లు దాఖలు చేసిన పిటిషన్లపై హైకోర్టు సహా జిల్లా కోర్టులు పలు ఆదేశాలు జారీ చేశాయి. దీంతో హెచ్‌సీఏ ఎన్నికల ప్రక్రియకు బ్రేక్ పడింది. ఈ పరిస్థితిపై జస్టిస్ లావు నాగేశ్వరరావు సుప్రీంకోర్టులో పిటిషను దాఖలు చేయగా.. ద్వి సభ్య ధర్మాసనం దిగువ కోర్టుల ఆదేశాలు చెల్లవని పేర్కొంది. 'ఎలక్టోరల్ కాలేజ్ జాబితా మార్పులు, చేర్పులపై దిగువ కోర్టులు ఆదేశాలు చెల్లవు. ఏక సభ్య కమిటీ విధులకు విఘాతం కలిగించే ఆదేశాలు అమల్లోకి రాలేవు. హెచ్‌సీఏ ఎన్నికలు, సంస్కరణల అంశంలో ఏక సభ్య కమిటీకి సుప్రీంకోర్టు పూర్తి అధికారాలు ఇచ్చింది. సుప్రీంకోర్టు ఎదుట పెండింగ్‌లో ఉన్న పిటిషను సైతం ఎన్నికల నిర్వహణకు ఆటంకం కాబోదు. జస్టిస్ నాగేశ్వర రావు కమిటీ తన విధులను యథావిధిగా నిర్వర్తించాలి' అని జస్టిస్ సంజయ్ కిషన్ కౌల్ అన్నారు.



### రిటైర్డ్ జడ్జితో విచారణ కమిటీ!

విశ్రాంత జస్టిస్ లావు నాగేశ్వర రావు పిటిషను విచారణ సందర్భంగా ధర్మాసనం కీలక వ్యాఖ్యలు చేసింది. హైదరాబాద్ క్రికెట్ సంఘం సహా ఇతర క్రీడా సంఘాల్లోనూ ఇదే తీరు కనిపిస్తుంది. కొందరు వ్యక్తులు శాశ్వతంగా పదవుల్లో కొనసాగేందుకు ఎన్నికల ప్రక్రియకు అడ్డుగా నిలుస్తున్నారు. గ్రూపు రాజకీయాలకు కేంద్రంగా మారిన హైదరాబాద్ క్రికెట్ సంఘంలోనూ ఇదే తీరు. గతంలో అంబుడ్స్‌మన్ ఎంపిక విషయంలో హెచ్‌సీఏ అపెక్స్ కౌన్సిల్ సరైన రీతిలో వ్యవహరించలేదు. అంబుడ్స్‌మన్, ఎథిక్స్ ఆఫీసర్ ఎంపిక వివాదం సహా హెచ్‌సీఏ వ్యవహారాలపై సమగ్ర విచారణకు సుప్రీంకోర్టు లేదా హైకోర్టు మాజీ న్యాయమూర్తితో కమిటీ ఏర్పాటుకు ఆదేశిస్తామని ఈ సందర్భంగా జస్టిస్ సంజయ్ కిషన్ కౌల్ వ్యాఖ్యానించారు. ఈ కేసులో విచారణను అక్టోబర్ 31కి వాయిదా వేశారు.



# స్పోర్ట్స్ హబ్‌గా తెలంగాణ

- శాట్స్ చైర్మెన్ డాక్టర్ ఆంజనేయ గౌడ్
- థాయ్ బాక్సింగ్ పోటీల పోస్టర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-హైదరాబాద్

రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహంతో తెలంగాణ స్పోర్ట్స్ హబ్‌గా తయారైందని రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ (శాట్స్) చైర్మెన్ డాక్టర్ ఆంజనేయ గౌడ్ అన్నారు. ఎల్బీ స్టేడియం వేదికగా జాతీయ థాయ్ బాక్సింగ్ పోటీలు నేటి నుంచి ఆరంభం కానుండగా.. టోర్నీకి సంబంధించిన పోస్టర్‌ను శుక్రవారం తన కార్యాలయంలో ఆవిష్కరించారు. 'క్రీడా రంగానికి తెలంగాణ ప్రభుత్వం పెద్ద పీట వేస్తుంది. స్టేడియాల నిర్మాణం, మౌళిక వసతుల కల్పన సహా గ్రామీణ క్రీడలకు ప్రోత్సాహం అందించేందుకు క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు చేశాం. ప్రతి గ్రామానికి సమగ్ర క్రీడా సామాగ్రితో కూడిన కెసిఆర్ స్పోర్ట్స్ కిట్‌ను అందజేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేశాం. జాతీయ థాయ్ బాక్సింగ్ పోటీలకు హైదరాబాద్‌ను ఎంచుకోవటం సంతోషం. క్రీడా పోటీలకు రాష్ట్ర ప్రభుత్వం, శాట్స్ నుంచి పూర్తి సహాయ సహకారాలు ఉంటాయని' ఆంజనేయ గౌడ్ అన్నారు. జాతీయ థాయ్ బాక్సింగ్ టోర్నీలో 16 రాష్ట్రాల నుంచి 390 మంది బాక్సర్లు పోటీపడుతున్నారు. సబ్ జూనియర్, జూనియర్, సీనియర్ విభాగాల్లో మెన్, ఉమెన్ చాంపియన్‌షిప్స్ జరుగుతాయి. శనివారం పోటీలు ఆరంభం కానుండగా, ఆదివారం అన్ని విభాగాల్లో ఫైనల్స్ జరుగుతాయని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో మహారాష్ట్ర ఎమ్మెల్యే గౌతమ్ చుబుకేశ్వర్, తెలంగాణ ఒలింపిక్ సంఘం కార్యదర్శి జగదీశ్వర్ యాదవ్, థాయ్‌బాక్సింగ్ ఆఫ్ ఇండియా ఫెడరేషన్ అధ్యక్షుడు సంతోష్ ఖైర్నార్ తదితరులు పాల్గొన్నారు.

# వరల్డ్ నం.2 భారత్

### ఐసీసీ వన్డే ర్యాంకింగ్స్



**దుబాయ్:** ఐసీసీ ప్రపంచకప్ ముంగిట టీమ్ ఇండియా ర్యాంకింగ్స్‌లో ఎగబాకుతుంది. ఆసియా కప్ ఫైనల్లోకి ప్రవేశించిన రోహిత్‌సేన.. తాజా ఐసీసీ వన్డే టీమ్ ర్యాంకింగ్స్‌లో రెండో స్థానానికి చేరుకుంది. భారత్ 116 పాయింట్లతో వరల్డ్ నం.2గా నిలువగా.. 118 పాయింట్లతో ఆస్ట్రేలియా అగ్రస్థానం సొంతం చేసుకుంది. వరల్డ్ నం.1గా ఆసియా కప్‌కు వచ్చిన పాకిస్థాన్.. సూపర్4 నుంచి నిష్క్రమించి మూడో స్థానానికి పడిపోయింది. సెప్టెంబర్ 22 నుంచి ఆస్ట్రేలియా, భారత్ వన్డే సిరీస్ ఉండటంతో.. ఐసీసీ వరల్డ్‌కప్ వేట ముంగిట అగ్రజట్లు సమర సన్నద్ధతతో పాటు అగ్రస్థానం కోసం పోటీపడనున్నాయి.




# కొత్తగా మరో 22 మంది అథ్లెట్లు

### ఆసియా క్రీడలకు భారత బృందం

**న్యూఢిల్లీ:** 2023 హాంగ్జౌ ఆసియా క్రీడల్లో పాల్గొనే భారత అథ్లెట్ల బృందంలో కేంద్ర క్రీడా మంత్రిత్వ శాఖ పలు మార్పులు చేసింది. ఆసియా క్రీడల్లో పోటీపడేందుకు కొత్తగా 22 మంది అథ్లెట్లకు అవకాశం కల్పించిన క్రీడాశాఖ.. కోచ్‌లు, సహాయక సిబ్బందిలోనూ పలు మార్పులు చేసింది. తొలుత వెల్లడించిన జాబితాలో 25 మంది సిబ్బందిని మార్చివేసింది. ఈ మేరకు సవరించిన ఆసియా క్రీడల భారత బృందం జాబితాను శుక్రవారం వెల్లడించారు. సెప్టెంబర్ 23 నుంచి ఆసియా క్రీడలు ఆరంభం కానున్నాయి.

# శుభ్‌మన్ శతకం

- ఛేదనలో భారత్ ఎదురీత
- బంగ్లాదేశ్ 265/8



**కొలంబో:** శుభ్‌మన్ గిల్ సెంచరీతో ఛేదనలో టీమ్ ఇండియా పోరాడుతుంది. బ్యాటింగ్ లైనప్ పెవిలియన్‌కు చేరగా ఓపెనర్ శుభమన్‌మన్ గిల్ ఒంటరి పోరాటం చేస్తున్నాడు. 266 పరుగుల ఛేదనలో భారత్ 40 ఓవర్లలో 188/6తో ఎదురీదుతోంది. 60 బంతుల్లో భారత్ 78 పరుగులు చేయాల్సి ఉంది. ఇక ఆసియా కప్ సూపర్4 దశలో భారత్‌తో మ్యాచ్‌లో బంగ్లాదేశ్ మంచి స్కోరు సాధించింది. నామమాత్రపు మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన బంగ్లాదేశ్ 50 ఓవర్లలో 8 వికెట్లకు 265 పరుగులు చేసింది. బంగ్లాదేశ్ కెప్టెన్ షకిబ్ అల్ హసన్ (80, 85 బంతుల్లో 6 ఫోర్లు, 3 సిక్సులు), తౌహిద్ (54, 81 బంతుల్లో 5 ఫోర్లు, 2 సిక్సులు) అర్ధ సెంచరీలతో రాణించారు.

టాస్ నెగ్గిన భారత్ తొలుత ఫీల్డింగ్ ఎంచుకుంది. విరాట్ కోహ్లి, శ్రేయస్ అయ్యర్, హార్దిక్ పాండ్య, జశ్‌ప్రీత్ బుమ్రా, మహ్మద్ సిరాజ్, కుల్దీప్ యాదవ్‌లకు విశ్రాంతి లభించగా.. తెలుగు తేజం తిలక్ వర్మ వన్డే అరంగ్రేటం చేశాడు. కొత్త బంతితో భారత పేసర్లు చెలరేగారు. షమి, శార్దుల్ వికెట్ల వేటలో దూకుడు చూపించారు. దీంతో 59 పరుగులకే బంగ్లాదేశ్ 4 వికెట్లు కోల్పోయింది. దీంతో బంగ్లాదేశ్ 150 పరుగులు చేయటం చేసినా గొప్పే అనిపించింది. కానీ కెప్టెన్ షకిబ్ అల్ హసన్ (80), తౌహిద్ (54), నసుం అహ్మద్ (44), మెహిది హసన్ (29)లు భారత బౌలర్లను ఎదురొడ్డి పరుగుల వేట సాగించారు. దీంతో బంగ్లాదేశ్ 265 పరుగుల మంచి స్కోరు నమోదు చేసింది. హసన్ (13), లిటన్ దాస్ (0), అనాముల్ (4), మెహిది మిరాజ్ (13), షమిమ్ (1)లు విఫలమయ్యారు. శార్దుల్ ఠాకూర్ (3/65), మహ్మద్ షమి (2/32) మెరువగా.. ప్రసిద్ కృష్ణ, అక్షర్, జడేజా తలా ఓ వికెట్ ఖాతాలో వేసుకున్నారు.

# పది నగరాల్లో జూనియర్ బ్యాడ్మింటన్ చాంపియన్‌షిప్

### మెంటార్లుగా స్టార్ షట్లర్లు సాత్విక్, చిరాగ్



**హైదరాబాద్:** జూనియర్ బ్యాడ్మింటన్ చాంపియన్‌షిప్ (జెబిసి) 2023 ఈ నెల 15 నుంచి ఆరంభం కానుంది. విజయవంతంగా ఏడో సీజన్‌కు సిద్ధమైన జూనియర్ బ్యాడ్మింటన్ చాంపియన్‌షిప్ ఈ ఏడాది దేశవ్యాప్తంగా పది నగరాల్లో జరుగనుంది. ఈ మేరకు నిర్వాహకులు పిఎన్‌బి మెట్‌లైఫ్ ఎండీ, సీఈవో ఆశీష్ కుమార్ శ్రీవాత్సవ వెల్లడించారు. ఇందుకు సంబంధించిన టోర్నీ ట్రోఫీ ఆవిష్కరణ కార్యక్రమం శుక్రవారం హైదరాబాద్‌లో జరిగింది. భారత అగ్రశ్రేణి షట్లర్లు సాత్విక్‌సాయిరాజ్, చిరాగ్ శెట్టిలు జెబిసి మెంటార్లుగా వ్యవహరించనున్నారు. గువహటిలో సెప్టెంబర్ 15 నుంచి ఆరంభం కానున్న ఈ టోర్నీ.. నవంబర్ 10న ఢిల్లీలో ముగియనుంది. కోచి, ముంబయి, బెంగళూర్, రాంచీ, అహ్మదాబాద్, లక్నో, జలంధర్‌లో సైతం టోర్నీ నిర్వహించనున్నారు. హైదరాబాద్‌లో అక్టోబర్ 19 నుంచి 23 వరకు జెబిసి పోటీలు నిర్వహించనున్నారు.

# నవచిత్రం



భావోద్వేగ భరిత క్షణాలు..

## 100 కుటుంబాలకు రూ. కోటి సాయం

"ఖుషి' సినిమాకు ఘన విజయాన్ని అందించిన అభిమానులతో తన సంతోషాన్ని పంచుకున్నారు హీరో విజయ్ దేవరకొండ. 'ఖుషి' హ్యాపీనెస్‌ని షేర్ చేసేందుకు ఎంపిక చేసిన 100 లక్కీ ఫ్యామిలీస్‌కు లక్ష రూపాయల చొప్పున ఆయన చెక్స్ అందించారు. ఈ చెక్స్ అందుకున్న కుటుంబాలు ఉద్వేగానికి లోనై విజయ్‌ను హగ్ చేసుకున్నారు.

హైదరాబాద్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో హీరో విజయ్ దేవరకొండ, దర్శకుడు శివ నిర్వాణ, మైత్రీ మూవీ మేకర్స్ నిర్మాతలు నవీన్ యెర్నేని, వై రవిశంకర్ పాల్గొన్నారు.

ఈ సందర్భంగా హీరో విజయ్ దేవరకొండ మాట్లాడుతూ,'నాకు ఇంత ప్రేమ పంచుతున్న మీ కోసం ఎన్నో మంచి కార్యక్రమాలు చేయాలని ఉంటుంది. ఎందుకంటే నేను కూడా ఒకప్పుడు ఇలా ఎవరైనా మనకు హెల్ప్ చేస్తే బాగుండు అని అనుకున్న వాడినే. ఈ లక్ష రూపాయలు అందిన తర్వాత కొంచెం సంతోషం కలిగి ఒత్తిడి తగ్గి, బలాన్నిచ్చి మీకు ఆనందంగా అనిపిస్తే నాకు అదే సంతృప్తినిస్తుంది. ఈ చిన్న సాయం మీకు ఉపయోగపడితే నాకు హ్యాపీ. లాస్ట్ టైమ్ కొంతమంది పిల్లల్ని టూర్‌కు పంపించా. ఈ ప్రోగ్రాం అనౌన్స్ చేసినప్పటి నుంచి 50 వేలకు పైగా అప్లికేషన్స్ వచ్చాయి. అయితే 100 మందికి మాత్రమే చేయగలుగుతున్నాం. ప్రతి ఇయర్ ఇంకొందరికి హెల్ప్ చేస్తా. ఇలా నేను స్ట్రాంగ్‌గా ఉన్నంతవరకు, నేను సినిమాలు చేస్తున్నంతకాలం మీకు సపోర్ట్ చేస్తూనే ఉంటాను' అని తెలిపారు. 'ఖుషి' సినిమా సక్సెస్ మా అందరికీ ఎంత ఖుషిని పంచిందో మీకు తెలుసు. మీ అందరి ఆదరణ వల్లే సినిమా ఇంత సక్సెస్ అయ్యింది. మా సంతోషాన్ని మీతో కూడా పంచుకునేందుకు విజయ్ ఇలా చేయటం హ్యాపీగా ఉంది. ఆడియెన్స్, అభిమానులు ఇచ్చిన ప్రేమ వల్లే మా మైత్రి సంస్థ ఇంత మంచి పొజిషన్‌లో ఉంది. వారికి తిరిగి ఇవ్వడం అనే గుడ్ కాన్సెప్ట్‌ని విజయ్ తీసుకురావడం బాగుంది. ఇండస్ట్రీలోని మిగతా వారు కూడా ఇలాంటి అడుగు వేస్తారని ఆశిస్తున్నాం. భవిష్యత్‌లోనూ మా సంస్థ ఇలాంటి మరిన్ని మంచి కార్యక్రమాలను నిర్వహించేందుకు కృషి చేస్తుంది. మీ అందరి ఆదరణకు మనస్ఫూర్తిగా ధన్యవాదాలు' అని దర్శక, నిర్మాతలు శివ నిర్వాణ, వై రవిశంకర్, నవీన్ యెర్నేని అన్నారు.



బ్రహ్మానందం

## కీడా కోలా రిలీజ్ డేట్ ఫిక్స్

దర్శకుడు తరుణ్ భాస్కర్ దాస్యం దర్శకత్వంలో రూపొందుతున్న క్రైమ్ కామెడీ మూవీ 'కీడా కోలా'. హీరో రానా ఈ చిత్రాన్ని సమర్పిస్తున్నారు. ఇప్పటికే ఈ చిత్ర ఫస్ట్ లుక్, టీజర్‌తో క్యూరియాసిటీని పెంచింది. తాజాగా మేకర్స్ ఈ సినిమా రిలీజ్ డేట్‌ని అనౌన్స్ చేశారు. నవంబర్ 3న ప్రపంచవ్యాప్తంగా ఈ సినిమా విడుదల కానుంది. రిలీజ్ డేట్ పోస్టర్‌లో బ్రహ్మానందం, తరుణ్ భాస్కర్, చైతన్య రావు.. ప్రధాన తారాగణం అంతా సీరియస్ లుక్స్‌లో కనిపించడం ఆసక్తికరంగా ఉంది. ఇది విజి సైన్మా మొదటి ప్రొడక్షన్. కె.వివేక్ సుధాంషు, సాయికృష్ణ గద్వాల్, శ్రీనివాస్ కౌశిక్ నందూరి, శ్రీపాద్ నందిరాజ్, ఉపేంద్ర వర్మ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. బ్రహ్మానందం, రఘు రామ్, రవీంద్ర విజయ్, జీవన్ కుమార్, విష్ణు, తరుణ్ భాస్కర్, చైతన్య రావు మదాడి, రాగ్ మయూర్ తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి సంగీతం: వివేక్ సాగర్, సినిమాటోగ్రఫీ: ఏజే ఆరోన్, ఎడిటర్: ఉపేంద్ర వర్మ.

## భయం.. అత్యాశ.. కుట్ర



ఆనంద్ దేవరకొండ

హీరో ఆనంద్ దేవరకొండ నటిస్తున్న కొత్త సినిమా 'గం..గం.. గణేశ'. హై-లైఫ్ ఎంటర్‌టైన్‌మెంట్ పతాకంపై కేదార్ సెలగంశెట్టి, వంశీ కారుమంచి నిర్మిస్తున్న ఈ చిత్రంతో ఉదయ్ శెట్టి దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కుతున్న ఈ చిత్ర టీజర్‌ను శుక్రవారం హైదరాబాద్‌లో రిలీజ్ చేశారు. ఈ వేడుకలో దర్శకులు శివ నిర్వాణ, అనుదీప్ కేవీ, కార్తీక్ దండు, వినోద్ అతిథులుగా పాల్గొని చిత్ర విజయాన్ని ఆకాంక్షించారు.

ఈ సందర్భంగా ప్రొడ్యూసర్ వంశీ కారుమంచి మాట్లాడుతూ, 'టీజర్ ఎంత ఎనర్జిటిక్‌గా, కామెడీగా ఉందో మూవీ కూడా అంతే యాక్షన్ కామెడీతో ఉంటుంది. ఈ సినిమా ఈ ఇయర్ ఆనంద్‌కు సెకండ్ సూపర్ హిట్ అవుతుంది' అని చెప్పారు.

డైరెక్టర్ ఉదయ్ శెట్టి మాట్లాడుతూ, 'మన లైఫ్‌లో ఏదో ఒక సందర్భంలో క్రేజీ క్యారెక్టర్స్ చూస్తుంటాం. అలాంటి క్రేజీ క్యారెక్టర్స్ అన్నీ ఈ సినిమాలో ఉంటాయి. వినాయక చవితి చుట్టూ తిరిగే కథ ఇది' అని తెలిపారు. 'భయం, అత్యాశ, కుట్ర చుట్టూ ఈ సినిమా తిరుగుతుంటుంది. సినిమాలో అన్నీ గ్రే క్యారెక్టర్స్ ఉంటాయి. ఎవరి ప్లాన్స్‌తో వారు ఉంటారు. రేసీ, గ్రిప్పింగ్ స్క్రీన్ ప్లే చూస్తారు' అని హీరో ఆనంద్ దేవరకొండ అన్నారు.

## సప్త సముద్రాలు దాటి వస్తావా..

పీపుల్ మీడియా ఫ్యాక్టరీ తాజాగా ఓ కన్నడ చిత్రాన్ని తెలుగులో రిలీజ్ చేస్తోంది. రక్షిత్ శెట్టి హీరోగా నటిస్తూ నిర్మించిన చిత్రం 'సప్త సాగర దాచే ఎల్లో'. ఈ సినిమా కన్నడలో సూపర్ హిట్ అందుకుంది. హేమంత్ ఎం రావు దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రంలో రుక్మిణీ వసంత్ హీరోయిన్‌గా నటించింది. ఈ సినిమా ఈనెల1న కన్నడ ప్రేక్షకుల ముందుకి వచ్చి క్లాసిక్ లవ్ స్టోరీగా పేరు తెచ్చుకుంది. తాజాగా ఈ చిత్రానికి 'సప్త సాగరాలు దాటి' అనే టైటిల్‌ని అనౌన్స్ చేసిన పీపుల్ మీడియా ఫ్యాక్టరీ ఈనెల 22న ఈ మూవీని తెలుగులో రిలీజ్ చేస్తున్నట్లు ప్రకటించింది. 'అతడే శ్రీమన్నారాయణ, 777 చార్లీ'లతో రక్షిత్‌శెట్టి తెలుగు ప్రేక్షకులకు బాగా దగ్గరయ్యాడు. కన్నడలో మంచి విజయం సాధించిన ఈ చిత్రం తెలుగులోనూ సక్సెస్ అవుతుందనే నమ్మకం ఉందని నిర్మాత టీజీ విశ్వ ప్రసాద్ చెప్పారు. దీనికి వివేక్ కూచిభొట్ల సహ నిర్మాత.



రక్షిత్ శెట్టి, రుక్మిణీ వసంత్

## నలుగురు దర్శకులతో కొత్త ప్రయోగం



'కాలా' సిరీస్‌లో ఒక దృశ్యం

వైట్ మనీని బ్లాక్ మనీగా మార్చే కథాంశంతో రూపొందిన 'కాలా' వెబ్‌సిరీస్ డిస్నీ ప్లస్ హాట్‌స్టార్‌లో ప్రసారం అవుతోంది. ఈ ఇన్వెస్టిగేషన్ థ్రిల్లర్‌లో నివేత పేరురాజ్, రిత్విక్ ముఖర్జీతో పాటు నలుగురు దర్శకులు కూడా నటించడం విశేషం. ఇది కొత్త ప్రక్రియ అని, కొత్త కథలకు 'కాలా' స్ఫూర్తి అని హాట్‌స్టార్ ప్రతినిధులు అన్నారు.వీరి గురించి దర్శకుడు బెజోయ్ నంబియార్ మాట్లాడుతూ, 'డానిష్ అస్లాం, క్యూ అని పిలవబడే కౌషిక్ ముఖర్జీ, వినీల్ మాథ్యూ, శివ ఆనంద్ వీరంతా దర్శకులే. ఇది కావాలని తీసుకున్న నిర్ణయం కాదు. కాస్టింగ్ చేస్తున్నప్పుడు నా మనస్సులోకి వచ్చిన పేర్లు ఇవి. వీరిని ఉద్దేశ్యపూర్వకంగా తీసుకున్నారా! అని హాట్ స్టార్ బృందం అడిగింది. వారు మాత్రమే పాత్రలకు న్యాయం చేస్తారని భావించాను. సిరీస్‌కు కొత్తదనం వస్తుందని ఆలోచించానని అనగానే వారు అంగీకరించారు. సెట్‌లో నలుగురు దర్శకులుంటే స్క్రిప్ట్ మరింత మెరుగ్గా వస్తుందన్న పాయింట్ నచ్చి స్టార్ బృందం అభినందించారు. నేను క్రియేట్ చేసి రన్ చేస్తున్న షో ఇది. దాన్ని బేస్ చేసుకుని కొన్ని సిరీస్ కూడా రావచ్చు అనే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఈనెల 15నుంచి డిస్నీలో ప్రసారం అవుతున్న ఈ మిస్టరీ సిరీస్ ఆదరణ మరింత పెరిగింది' అని అన్నారు.

## అందాలు చదివే కళ్ళకైనా..

నవదీప్ చాలా గ్యాప్ తరువాత నటిస్తున్న చిత్రం 'లవ్ మౌళి'. అవనీంద్ర దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని నైరా క్రియేషన్స్ బ్యానర్ పై ప్రశాంత్ రెడ్డి తాటికొండ నిర్మిస్తున్నారు. ఇప్పటికే ఈ సినిమా నుంచి రిలీజైన నవదీప్ లుక్ ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంది. గుబురు గడ్డం.. ఒక బైక్.. ట్రావెలర్‌గా కనిపించి మెప్పించాడు. తాజాగా ఈ సినిమా నుండి 'థ ఆంథమ్ ఆఫ్ లవ్ మౌళి' సాంగ్ ను రిలీజ్ చేశారు. 'అందాలు చదివే కళ్ళకైనా.. కందాలు తిరిగే కాళ్ళకైనా.. వందేళ్ళ కదిలే గుండె కైనా.. ప్రేమన్న తీరం ఇదేనా..' అంటూ సాగే ఈ పాటలో నవదీప్ చాలా కొత్తగా కనిపిస్తున్నారు. ఇలాంటి వెట్ ప్లేస్ లో షూటింగ్ జరిగిన ఫస్ట్ ఇండియన్ ఫిల్మ్‌గా ఈ చిత్రం నిలవడం ఓ విశేష మైతే, థాయ్ కుడెం బ్రిడ్జి దగ్గర చిత్రీ కరణ చేయటం మరో విశేషం అని నిర్మాత తాటికొండ ప్రశాంత్ రెడ్డి చెప్పారు.



Printed And Published By Nandayala Narsimha Reddy On Behalf Of Navatelangana Printers Private Limited, Printed At Nava Telangana Printers Private Limited Near Manair Hanuman Temple, Godavarikhani Bypass Road, Housing Board Colony, Karimnagar-505001, Telangana State, Published At Navatelangana Printers Private Limited, Near Manair Hanuman Temple, Godavarikhani Bypass Road, Housing Board Colony, Karimnagar-505001, Telangana State. Editor : R.Sudha Bhaskar. TEL TEL/2015/60887.